HISTORY

(WORLD HISTORY)

T/M

UPSC CSE MAINS

VOLUME-IV

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజంయ సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

WORLD HISTORY

1. Normal Lowe***
2. Mukherjee
3. IGNOU
4. Brilliant Material
5. Gopal Reddy
6. Krishna Reddy
7. Ambedkar
8. Y.D. Mishra
9. News Papers for Globalization & evolution of USA as world power
10. Vikram Guides
11. Hazen Hazen
12. Hyes
13. Telugu Academy M.A. Books
14. Telugu Academy B.A. Books

INDEX పల్లవి . [illegible]

World War I : Causes and Consequences

మొదటి ప్రపంచయుద్ధం హఠాత్తుగా సంభవించినది కాదు. కొన్ని దశాబ్దాలు గా ఐరోపా లో ఏర్పడిన విరోధాలు పేరుకున్నాయి కి చివరి యుద్ధం ప్రజ్వరిల్లింది. ఇందుకు ముఖ్య కారణాలు

(1) రాజ్యాల దౌత్య సంబంధాలు - విరుద్ధ కూటములు

1870-71 యుద్ధంలో అల్సేస, లొరైన లను జర్మనీ కి ఓడిపోయిన ఫ్రాన్స్ ప్రతీకారం చేస్తుందేమోనని భయం లో బిస్మార్క్ దానిని ఏకాకి ని చేసే విధానం అవలంబించాడు. ఇందుకై 1879లో ఆస్ట్రియా తో "ద్విపక్ష మైత్రి." తర్వాత ఇటలీ కలియడం లో "త్రిరాజ్య సంధి" (Triple Alliance) ఏర్పడ్డాయి. ఫ్రాన్స, రష్యా దగ్గరి కి రాకుండా బిస్మార్క్ తాను చేయగలిగినదంతా చేశాడు. కానీ 1890 లో బిస్మార్క్ అధికారం నుంచి తొలగాక కైజర విలియం II [illegible] వల్ల రష్యా, ఫ్రాన్స లు 1894 లో మిత్రసంధి కుదుర్చుకున్నాయి. తాను ఏకాకి కారాదని జర్మనీ కి దగ్గరవడానికి యత్నించిన బ్రిటన్ కి ఆశాభంగమైంది. ఫలితంగా 1904 లో ఇంగ్లాండ్, ఫ్రాన్స సౌహార్దం ; 1907 లో ఆంగ్లో-రష్యన్ కన్వెన్షన్ చివరికి ఇంగ్లాండ్ ఫ్రాన్స, రష్యాల "త్రిదేశ సౌహార్దం" (Triple entente) ఏర్పడింది. త్రిరాజ్యసంధి, త్రిదేశ సౌహార్దం - ఈ రెండు కూటముల మధ్య పరస్పర ద్వేషం, శత్రుభావం మొదటి ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు.

(2) సైనిక వాదం :

1914 లో ఐరోపా రాజ్యాలు పరస్పరం అనుమానించుకొని స్వీయరక్షణ పేరుతో విపరీతంగా సైనిక సంపత్తి, నవీన ఆయుధాలు పెంచుకున్నాయి. ఇంగ్లాండ్, జర్మనీ ల మధ్య ఏర్పడ్డ నౌకాబలం పోటీ పేర్కొనదగింది. విపరీతంగా పెరిగిన సైన్యాలు చూసుకొని ప్రతి దేశం శత్రువుల్ని గెలవగలమను ఆత్మ విశ్వాసం తో యుద్ధానికి కాలుదువ్వారు.

(3) జాతీయోన్మాదం

నెపోలియన్ యుద్ధాల వల్ల ఐరోపాలో విపరీతంగా పెరిగిన జాతీయవాదం క్రమంగానే జాతీయోన్మాదం గా ఎదిగింది. మిగిలిన జాతుల కన్నా తామే మిన్న అని అనాగరికులైన ఇతర జాతుల్ని పాలించి నాగరికులుగా చేసేందుకే దేవుడు తమను సృష్టించాడని చాలా దేశాల వారు భావించారు. ఇది దురహంకారం జర్మనీ-ఫ్రాన్సు ఆస్ట్రియా-సెర్బియా, బాల్కన్ రాజ్యాల మధ్య ఉద్రిక్తతలు నెలకొల్పింది.

(4) వలసల పై పోటీ

నాటికే బ్రిటన, ఫ్రాన్స్ లకు చాలా వలసలున్నాయి. కాని 19 వ శతాబ్దం లో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన జర్మనీ, ఇటలీలు వలసల స్థాపన పై ప్రయత్నించడం తో వాటికి బ్రిటన్, ఫ్రాన్స్ లతో ఘర్షణ ఏర్పడింది. మెడిటరేనియన్ సముద్రం పై నియంత్రణ; ట్రెంటినో, ట్రిస్టే లను తిరిగి సంపాదించుకోవాలను ఇటలీ ఆస్ట్రియా పై ద్వేషంతో ఉంది.

(5) పత్రికలు, మేధావుల పాత్ర

నాటి ఐరోపా పత్రికలు జాతీయోన్మాదం

చే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినప్పుడు ఉపశమింప చేయడానికి బదులుగా రెచ్చగొట్టే విధానాన్ని అవలంబించాయి.

ఇక దాల్మన్, సైబెల్, ట్రెయిట్స్కే వంటి మేధావులు యుద్ధం సాధించిన ప్రగతిని ఆకాశానికెత్తారు. ఛాంబర్లైన్ బ్రిటిష్ అధికారిని రుడ్యార్డ్ కిప్లింగ్ బ్రిటిష్ వారి అధికారతనూ ప్రస్తుతించారు. ఇలా సామ్రాజ్యవాదం జాతి దురహంకారం లో నిండిపోయింది.

(6) రహస్య దౌత్యం

1914 నాటికి ఉన్న ఒప్పందాలు స్వతఃసిద్ధంగా దురాక్రమణ పూరితమైనవి కావు. కాని వాటి నిబంధనలు రహస్యంగా ఉంచటం లో ప్రత్యర్థులు వాటి గురించి తమ ఇష్టం వచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఆస్ట్రియా లో కలిసి పొత్తు ఫ్రాన్స్ ను నాశనం చేసేందుకేనని ఊహించారు. కాని యుద్ధానంతరం దాన్ని బయటపెడితే అది కేవలం ఆత్మరక్షణ ధోరణిలో ఉంది తప్ప దురాక్రమణ ధోరణి లో లేదన్న నిజం బయట పడింది.

(7) అంతర్జాతీయ సంస్థ లేకపోవడం

1899, 1907 లలో జరిగిన హేగ్ సమావేశాల్లో ఆయుధాల ఉత్పత్తుల పరిమితుల పై చర్చలు జరిగాయి. కాని ప్రతి రాజ్యం తనకు అనుకూలమైన రీతిలో హేగ్ తీర్మానాలను భాష్యం చెప్పింది. ఎక్కడైనా ఉద్రిక్తతలు ఏర్పడితే దాన్ని సంప్రదింపుల ద్వారా తొలగించుకోవడానికి అనువైన అంతర్జాతీయ సంస్థ లేకపోవడం. మొదటి ప్రపంచయుద్ధానికి ఒక కారణం.

(8) సైనిక యోధులు, ఆయుధ వ్యాపారుల పాత్ర

యుద్ధమప్పుడే గౌరవాలు, ప్రమోషన్లు లభిస్తాయని సైనికాధికారులు; ఆయుధాల డిమాండ్ పెరగాలని ఆయుధ వ్యాపారులు యుద్ధాన్ని రెచ్చగొట్టారు.

(9) కైజర్ విలియం II విదేశీ విధానం

ప్రపంచమంతటినీ జర్మనీ కిందకు తేవాలనుకోవటమే ఇతని ధ్యేయం. ఇందుకోసం జర్మనీని యుద్ధ శిబిరం గా యుద్ధాన్ని కాంక్షించే పక్షముగా మార్చాడు. ఇంగ్లాండు వ్యతిరేకంగా బోయర్లను సమర్థించడం, పోటీపడి నౌకాదళాన్ని నిర్మించడం చేశాడు- 1905 రష్యా-జపాన్ యుద్ధములో రష్యా పై సానుభూతి చూపి జపాన్ కు దూరమయ్యాడు. బాల్కన్ విషయం లో టర్కీ పై అభిమానం చూపాడు; బెర్లిన్ - బాగ్దాద్ రైలు మార్గము - వీటి వల్ల రష్యా కు దూరమయ్యాడు. చివరికి ఐరోపా జబ్బు మనిషి టర్కీ యే జర్మనీ కి మిత్రదేశం గా మిగిలింది. కైజర్ దురహంకారం, ముందుచూపు అవిజ్ఞత యుద్ధానికి దారి తీసింది.

(10) సమీప ప్రాచ్య సమస్య

టర్కీ దుష్పరిపాలన వల్ల [1] బాల్కన్లలో అసంతృప్తి; [2] మాసిడోనియా పై ఆధిపత్యం కోసం గ్రీసు, సెర్బియా, బల్గేరియా ల మధ్య వైషమ్యం; [3] అఖిల స్లావ్ ఉద్యమం గల శక్తులు సమీప ప్రాచ్యం లో పరిస్థితి క్లిష్టతరం చేశాయి. ఆస్ట్రియా - జర్మనీల "[4] తూర్పు వైపు కదలిక" సిద్ధాంతం దానికి బ్రిటన్, రష్యాల తీవ్ర అభ్యంతరం పరిస్థితి ని మరింత విషమింపజేసింది.

(11) 1904 - 14 ల మధ్య సంఘటనలు

1904 - 1911 మధ్య మొరాకో సంక్షోభం

ఫ్రాన్సు, జర్మనీ వైషమ్యాలు పెరిగింది. 1908 బోస్నియా సంక్షోభం ఆస్ట్రియా - సెర్బియా విరోధాన్ని రగిల్చింది. 1912, 1913 బాల్కన్ యుద్ధాల వల్ల సెర్బియా బలోపేతమై ఆస్ట్రియా-సెర్బియా విరోధం ముదిరింది.

(12) తక్షణ కారణాలు : ఆస్ట్రియా యువరాజు హత్య

ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్ దంపతులను బోస్నియా లో సెర్బియా విప్లవకారుడు హత్య చేశాడు. దీనికి శిక్షించాలని ఆస్ట్రియా సెర్బియాని కొన్ని డిమాండ్లు చేసింది. డిమాండ్లన్నింటిని తీర్చడం వీలుకాదని సెర్బియా చెప్పడం తో 1914 జూలై 28 న సెర్బియా పై ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది. ఆగస్టు 6 నాటికి ఆస్ట్రియా, జర్మనీ, టర్కీ లపై రష్యా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఇటలీలు వారు మొదలు పెట్టడం తో మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభమయ్యింది.

మొదటి ప్రపంచ యుద్ధం విస్తృత ప్రభావాలను చూపించింది.

ఆర్థిక ప్రభావాలు

(1) ప్రణాళికా బద్ధ ఆర్థిక వ్యవస్థ

యుద్ధం వల్ల 186 బిలియన్ డాలర్లు ఖర్చైందని అంచనా. భారీ మారణం జరిగి దేశాలు ఆర్థికంగా దివాళా తీసి అప్పుల పాలయ్యాయి. ద్రవ్యోల్బణం విపరీతమయ్యింది - జర్మన్ మార్క్ విలువ సున్నా గా అడుగంటింది. బ్రిటన్ వంటి దేశాలు ప్రజలపై పన్నుల భారం మోపాయి. రష్యా, ఇటలీలు కెల్లిలు ఆర్థికంగా చితికి పోయాయి. ఇక ఓడిన దేశాలు నష్టపరిహారం చెల్లించాల్సి రావడం తో వాటి స్థితి మరింత దయనీయం గా తయారైంది.

ఈ నేపథ్యం లో దేశాభివృద్ధి కై అనేక దేశాలు ఆర్థిక ప్రణాళికలు రూపొందించి అమలు చేశాయి. ఇలా మొదటిసారిగా "ప్లాన్డ్ ఎకానమీ" అమలు లోకి వచ్చింది.

(2) వార్ సోషలిజం

యుద్ధ కాలంలో దేశ దైనందిన ఆర్థిక జీవనం మిలిటరీకరణ చెందింది. ఇది వార్ సోషలిజం గా పేరొంది యుద్ధానంతరం ఆర్థిక ప్రణాళికా రచన లో ఒక మార్గదర్శకమైంది.

(3) అమెరికా ఆర్థిక ఔన్నత్యం

యుద్ధం వల్ల ఐరోపా వాణిజ్యాధిక ఔన్నత్యం బీటలు వారింది. అమెరికా ప్రపంచం లో అతిగొప్ప ఆర్థిక శక్తి గా అవతరించింది. పశ్చిమ ఐరోపా దేశాలు అమెరికా సహాయం మీద ఆధారపడడం తో డాలర్ అంతర్జాతీయ మారకద్రవ్యం గా చెలామణీ లోనికి వచ్చింది.

(4) నిరుద్యోగం

యుద్ధావసరాల కోసం నడుపబడిన అసంఖ్యాకమైన ఫ్యాక్టరీలు యుద్ధానంతరం మూసివేయడం ; అనేక సైనిక పటాలంగులను రద్దు చేయడం నిరుద్యోగితకు దారితీసింది.

(5) జాతీయపరమైన ఆర్థిక విధానం

స్వేచ్ఛా వాణిజ్యానికి బదులు యుద్ధానంతరం దిగుమతుల పై సుంకాల వంటి రక్షిత విధానాలు చేపట్టారు. విదేశీ వర్తకం, విదేశాల్లో పెట్టుబడులు - ఆస్తుల్ని నియంత్రించారు.

(6) యాంత్రీకరణ, (7) సాంకేతిక పురోభివృద్ధి

యుద్ధం వల్ల ఓ వైపు కార్మికుల కొరత మరో వైపు విపరీత డిమాండు/ఉత్పత్తి అవసరం కలిగింది. ఇది పరిశ్రమల యాంత్రీకరణకు దారి తీసింది. దిగుమతుల ప్రత్యామ్నాయాల కై చేసిన పరిశోధనలు రేయాన్ వంటి కృత్రిమ పదార్థాల్ని అందించాయి.

సాంఘిక ఫలితాలు

(1) జెనోసైడ్ (Genocide)

ఆధునిక కాలంలో మొదటిసారి ఒక జాతి సమూహాన్ని సామూహికంగా నిర్మూలించే ప్రయత్నం జరిగింది. టర్కీ దాదాపు 1.5 మిలియన్ల ఆర్మేనియన్లను హతమార్చింది.

(2) అపాట్రైడ్ (Apatride)

యుద్ధ ఫలితంగా భారీ సంఖ్యలో ప్రజలు తమకు దేశం అంటూ లేకుండా నివసించేందుకు వీలు లేని వారయ్యారు. దాదాపు 50 లక్షల శరణార్థుల కోసం నానాజాతిసమితి శరణార్థులసంస్థను ఏర్పాటు చేసింది.

(3) ప్రజల్లో అసంతృప్తి - నూతన వాదాల పుట్టుక

యుద్ధానంతరం మంచి రోజులు వస్తాయని తలచిన సామాన్య ప్రజలు కఠిన వాస్తవాల మధ్య రాజీ పడాల్సి రావడం లో తీవ్ర అసంతృప్తి కలిగింది. వివిధ మానసిక ధోరణులు శాంతియుతల ఉద్యమం, నాజిజం వంటి నిర్మూలనోద్యమాలు, పలాయనవాదం, విధి వాదం వంటి నూతన వాదాల కు దారి తీశాయి.

(4) కుటుంబ నిర్మాణం లో మార్పులు

మగవారు యుద్ధంలో అధికంగా మరణించడం లో మిగులు స్త్రీల సమస్య ఏర్పడింది. నైతిక విలువలు, కుటుంబ వ్యవస్థ దెబ్బతిన్నాయి. వయోవృద్ధుల సమస్యలూ తలెత్తాయి.

(5) స్త్రీ విమోచనం

మగవారు యుద్ధభూమికి వెళ్లడం లో ఫ్యాక్టరీలు, ఆఫీసులు మొ॥ చోట్ల స్త్రీలు ఎక్కువగా పనిచేయాల్సిన అవసరమేర్పడింది. ఇది క్రమంగా స్త్రీ విమోచనానికి తోడ్పడింది. 1918 లో స్త్రీలకు చాలా దేశాల్లో ఓటు హక్కు కూడా లభించింది.

(6) కార్మికులకు గుర్తింపు

యుద్ధానంతరం కార్మికుల సంక్షేమం కోసం ILO ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశారు. మహిళల

ఆదర్శం గా చెప్పించిన 8 గంటల పనిదినం ఇప్పుడు యథార్థమయ్యింది.

(7) మైనారిటీల సమస్య

'జాతీయ స్వయం నిర్ణయాధికారం' సూత్రాన్ని ఏకరీతి గా పాటించలేదు. ఫలితంగా మిలియన్ల కొలది జర్మన్లు, మగ్యార్లు లాంటివారు నివసిస్తున్న దేశం నుండి వేరు చేయబడ్డారు. ఈ మైనారిటీల సమస్య మరో కల్లోలాలకు కక్షలకు కారణం గా పరిణమించినది.

రాజకీయ ప్రభావాలు

(1) సామ్రాజ్యాలు, వంశాలు కూలిపోయాయి

శతాబ్దాల తరబడి ఐరోపా ను పాలించిన హాప్సుబర్గ్ (ఆస్ట్రియా) హోహెంజలరన్ (జర్మని) రోమనోవ (రష్యా) ఆటోమన్ (టర్కీ) వంశాల పాలన అంతమైంది. పాలించేవారు, పాలితులు అన్న భేదం పోయింది, సర్వమానవ సమానత్వాన్ని గుర్తించే ఆధునిక యుగానికి నాంది పలికింది.

(2) ఐరోపా లో 3 సిద్ధాంతాలు

సామ్రాజ్యాలు అంతరించి పలు దేశాల్లో ప్రజాస్వామ్యం ఆవిర్భవించింది. కాని యుద్ధానంతర సమస్యల్ని ఎదుర్కోవడం లో ఇట్టి దేశాల్లో ప్రజాస్వామ్యం విఫలమై ఫాసిజం, నాజిజం వంటి నియంతృత్వ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. రష్యాలో కమ్యూనిజం పాలిస్తుంది.

(3) నూతన శక్తులు

యుద్ధానికి ముందు ప్రాబల్యం వహించిన ఆస్ట్రియా జర్మనీలు యుద్ధానంతరం కొంతకాలం పాటు పూర్తి గా బలహీనమయ్యాయి. ప్రపంచ యుద్ధం వల్ల ఐరోపా ప్రాధాన్యత తగ్గి ప్రపంచ వేదిక పై అమెరికా కొత్తగా జపాన్ ప్రాధాన్యత పొందాయి.

(4) జర్మనీ ప్రతీకార వాంఛ

యుద్ధానంతరం వర్సైల్ సంధి జర్మనీ పట్ల పగ సాధింపు ధోరణి లో వ్యవహరించింది. ఇది జర్మను అవమానం గా తలచిరి. వారిలో ప్రతీకార జ్వాలలు రగిలి మరో ప్రపంచ యుద్ధానికి దారి తీసింది.

(5) నానాజాతిసమితి

యుద్ధం వల్ల కలిగిన అపార ప్రాణ, ధన నష్టం ; హృదయ విదారక బాధలు చూసి మరో ప్రపంచ యుద్ధం రాకుండా చూసేందుకు ఒక అంతర్జాతీయ సంస్థ అవసరమని ఉడ్రోవిల్సన్, రాబర్ట్ సెసిల్, జనరల్ స్మట్సు వంటి వారు తలచారు. పర్యవసానం గా 1920 లో నానాజాతిసమితి ఏర్పడింది.

మొదటి ప్రపంచ యుద్ధ ఫలితం గా అంతర్జాతీయ భావన, అవగాహన పెరిగింది. వియన్నా కాంగ్రెస్ వర్సైల్ సంధి లో "జాతీయ స్వయం నిర్ణయ" సూత్రానికి మంచి ప్రాధాన్యత నిచ్చారు. రష్యా నుంచి లాట్వియా, లిథువేనియా, ఎస్తోనియా, ఫిన్లాండ్ అనే నాలుగు జాతీయ దేశాలు (స్వతంత్ర) ఏర్పడ్డాయి. ఈ జాతుల స్వయం నిర్ణయ సూత్రం ఆసియా, ఆఫ్రికా ఖండాలకు వ్యాపించి అక్కడి దేశాల స్వాతంత్ర్యోద్యమాలకి ఊపు నిచ్చింది.

Gist

కారణాలు

1) రాజ్యాల దౌత్య సంబంధాలు - విరుద్ధ కూటములు
2) సైనిక వాదం
3) జాతీయోన్మాదం
4) వలసల కై పోటీ
5) పత్రికలు - మేధావుల పాత్ర
6) రహస్య దౌత్యం
7) అంతర్జాతీయ సంస్థ లేకపోవడం
8) సైనికాధికారులు, ఆయుధ వ్యాపారుల పాత్ర
9) కైజర్ విలియం II విదేశీ విధానం
10) సమీప ప్రాచ్య సమస్య
11) 1904 - 14 ల మధ్య సంఘటనలు
12) తక్షణ కారణం

ఫలితాలు

ఆర్థిక ఫలితాలు

1) ప్లాన్డ్ ఎకానమీ
2) వార్ సోషలిజం
3) ఆహారం కొరత
4) నిరుద్యోగం
5) జాతీయపరమైన ఆర్థిక విధానం
6) యాంత్రీకరణ
7) సాంకేతిక పరిజ్ఞాన వృద్ధి

సామాజిక ఫలితాలు

1) జెనోసైడ్
2) అపార్థైడ్
3) ప్రజల్లో అసంతృప్తి - నూతన వాదాలు
4) జనాభాలో మార్పులు
5) స్త్రీ విమోచనం
6) శ్రామికులకి గుర్తింపు - ILO
7) మైనారిటీల సమస్య

రాజకీయ ఫలితాలు

1) సామ్రాజ్యాలు - వంశాలు కూలిపోయాయి
2) విజేతల 3 సిద్ధాంతాలు
3) నూతన [illegible]
4) జర్మనీ ప్రతీకార వాంఛ
5) నానాజాతి సమితి
6) అంతర్జాతీయ భావన
7) జాతుల స్వయం నిర్ణయం
8) ప్రజాస్వామ్య విధానం కి కొత్త ఊపు

"Q" "The Spanish civil war was in effect a dress rehearsal for a greater drama soon to be played on an ampler stage." Comment.

Ans: స్పెయిన్ లో 1931 లో ఒక రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది. కాని ఈ రిపబ్లిక్ క్రమంగా కమ్యూనిజం వైపు మొగ్గుతుంది. దాంతో జనరల్ ఫ్రాంకో దేశాన్ని వాళ్ళ బారి నుంచి రక్షించేందుకు గాను ఒక జాతీయవాద తిరుగుబాటు కు నాయకత్వం వహించాడు. దాంతో కమ్యూనిజం వైపు ఒరిగిన రిపబ్లికన్ ప్రభుత్వానికి ఫాసిజం వైపు ఒరిగిన ఫ్రాంకో ప్రభుత్వానికి మధ్య భయంకరమైన అంతర్యుద్ధం మొదలైంది.

అన్ని దేశాలలోని సోషలిస్టులు, కమ్యూనిస్టులు రిపబ్లికన్స్ కు మద్దతు తెలిపారు. అయితే హిట్లర్, ముస్సోలినీలు ఫ్రాంకో పక్షాన చేరారు. నిజానికి ఈ పోరాటమన్నది ప్రజాస్వామ్యం, నియంతృత్వం అనే భిన్న భావజాలాల మధ్య జరుగుతున్న పోరాటానికి చాలా ఎక్కువ. ఈ పోరాటం లో ఫ్రాంకో విజయం పొందాడు.

ఈ వివాదం లో బ్రిటన్, ఫ్రాన్స్ లు జాగరూకత తో నిండిన నిర్లిప్తత ని అవలంబించారు. సంఘటనల క్రమాన్ని పరిశీలించేందుకే అవి పరిమితమయ్యాయి. పైగా ఇటలీ, జర్మనీ వాయు దళాలు స్పెయిన్ లో వినాశనాన్ని కల్గించాయి. స్పెయిన్ అంతర్యుద్ధమన్నది ఫలితంగా మరింత విస్తృత వేదిక పై ఆడబోయే మహా నాటకానికి డ్రెస్ రిహార్సల్ వంటిది, మాత్రమే.

ఎందుకంటే స్పెయిన్ హిట్లర్ కు

తన విధానాన్ని పరీక్షించుకునేందుకు ఒక రంగాన్ని అందించింది. గ్రేట్ పవర్స్ యొక్క కలత తెలుసుకునేందుకు వీలు కల్పించింది. నిరాయుధీకరణ నిబంధనలకు నీళ్ల వదిలి హిట్లర్ వర్సైల్స్ ఒప్పందాన్ని ఉల్లంఘించాడు. తర్వాత నానాజాతిసమితి ని వదిలి వేశాడు, డిమిలిటరైజ్డ్ రైనలాండ్ ను ఆక్రమించి బహిరంగంగా దాన్ని ధిక్కరించాడు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ లు ఈ ఒప్పందాల ఉల్లంఘనల్ని ఎలాంటి ప్రతిఘటనా లేకుండా నెమ్మదిగా గుర్తించాయి. దాంతో హిట్లర్ మరింత పెద్ద రిస్కులు తీసుకునేందుకు ప్రోత్సహించబడినట్లైంది. స్పానిష్ అంతర్యుద్ధం లో హిట్లర్ పాత్ర ని ఈ కోణం లోంచే అర్థం చేసుకోవాలి.

స్పానిష్ అంతర్యుద్ధం లో హిట్లర్ వర్సైల్స్ విజేతల బలహీనతల గురించి తాను తెలుసుకోగలిగిన అంశాల్ని తెలుసుకున్నాడు. స్పెయిన్ లో తన జోక్యం పశ్చిమ అగ్రరాజ్యాల నుంచి ఎలాంటి నిరోధాన్ని ఎదుర్కోలేదని హిట్లర్ తెలుసుకున్నాడు. దాంతో బహిరంగంగా ప్రత్యక్ష దురాక్రమణ (naked aggression) అనే తన విధానాన్ని అవలంబించేందుకు హిట్లర్ ఉత్తేజితుడయ్యాడు.

స్పానిష్ అంతర్యుద్ధం యూరోపియన్ రాజకీయాల్లో ప్రధాన పాత్ర వహించి, రెండవ ప్రపంచ యుద్ధ కారణాల్లో ఒకటయింది. ఈ అంతర్యుద్ధంవల్ల ఇటు అక్షరాజ్యాల సంఘీభావం దృఢమైతే, జర్మనీ, ఇటలీలను తృప్తిపరిచే విధానంవల్ల బ్రిటన్, ఫ్రాన్స్ పరిస్థితి బలహీనమైంది. తరువాతి కాలంలో ఉపయోగించిన ఆయుధాలను, స్పానిష్ అంతర్యుద్ధంలో ప్రయోగించి వాటి విలువలను అంచనా కట్టడానికి, తమ సైనిక ఎత్తుగడలను పరీక్షకు పెట్టడానికి జర్మన్లకు, ఇటాలియనులకు అవకాశం దొరికింది. అయితే, జర్మనీల వాయు దళాలు స్పెయిన్లో వినాశనాన్ని కలిగించాయి.

"Q." "To the Czechs the Munich Agreement was a tragedy. To Britain it brought time to rearm, and a shock to the national honour and dignity which meant the real end of the policy of appeasement." Comment.

Ans. ఆస్ట్రియా ను సులభంగా జయించటం హిట్లర్ దురాక్రమణ ఆకాంక్షని మరింత పెంచింది. వర్సై సంధి చే కృత్రిమంగా ఏర్పడబడ్డ చెకోస్లోవేకియా జర్మన్ జాతి వారిని స్వాధీనంగా కలిగి ఉంది. నాజీ ప్రచారం వల్ల ఈ జర్మన్లు లోపల "fifth column" గా ఏర్పడ్డారు. కేవలం ఆటోనమీ కోరడమే గాక జర్మనీ లో తాము విలీనం చెందుతామని కోరసాగిరి. హిట్లర్ మొదట నిందారోపణలు, దుష్ప్రచారాలతో నిండిన "war of nerves" చేశాడు. తర్వాత తాను సమావేశం జరిపినప్పటికీ జర్మనీలు అధికంగా గల సుడెటన్లాండ్ ను జర్మన్ సామ్రాజ్యానికి శాంతియుతంగా గా ఇచ్చి వేయకపోతే తాను బలప్రయోగం ద్వారా తీసుకుంటానని చెప్పాడు.

సుడెటన్లాండ్ ను ఇవ్వడానికి అంగీకరిస్తే ఇప్పుడు ఆస్ట్రియా జర్మనీ స్వాధీనంలో ఉంది కాబట్టి సుడెటన్లాండ్ లో కోటల గోడలు ఆస్ట్రియాలో దగ్గ ప్రాంతాలను కూడా చెకోస్లోవేకియా జర్మనీకి బదిలీ చెయ్యాల్సి ఉంటుంది. పోలెండ్, హంగేరీలు కూడా తమ ప్రాంతాల్ని డిమాండ్ చేయవచ్చు. ఫలితంగా ఆ దేశం అదృశ్యమవుతుంది. కనుక చెకోస్లోవేకియా అధ్యక్షుడు బెనెస్ దీనికి అంగీకరించలేదు.

చెకొస్లొవేకియా 1924 ఒప్పందం ద్వారా

తనను ప్రమాణం చేసిన సైనిక సహాయం అందించాలని ఫ్రాన్స్ ను కోరింది. యుద్ధం అనివార్యమవుతుంది. బ్రిటిష్ పునరాయుధీకరణ అప్పుడే మొదలవుతోంది, వెంటనే పెద్ద యుద్ధం చేసే స్థితిలో అది లేదు. ఫ్రాన్స్ అంతర్గత కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో నిండి యుద్ధం చేసే స్థితి లో లేదు. హిట్లర్ ఈ పరిస్థితిని గ్రహించి చాలా గట్టిగా ప్రవర్తించాడు. అందువల్ల 1938 మ్యూనిచ్ లో జరిగిన ఒప్పందం తప్పకుండా హిట్లర్ కు బ్రిటన్, ఫ్రాన్స్ ల లొంగుబాటు మాత్రమే! దీని ద్వారా హిట్లర్ జర్మనీ కి సుడెటెన్‌లాండ్ ను కలిపేయవచ్చు. మిగిలిన చెకొస్లొవేకియా రష్యా కు ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీలు గ్యారంటీ ఇచ్చాయి. అయితే మ్యూనిచ్ ఒప్పందం జరిగిన ఆరు నెలల లోపలే హిట్లర్ ప్రేగ్ ను మిగిలిన చెకొస్లొవేకియా ను ఆక్రమించాడు. అందువల్ల ఈ గ్యారంటీ విలువ లేనిదే అయ్యింది.

అందుకే "చెక్స్ కు మ్యూనిచ్ ఒప్పందం ఒక ట్రాజెడీ. బ్రిటన్ కు పునరాయుధీకరణకు కొన్ని నెలలు చాలా కాలం అందించింది, దాంతో పాటు జాతీయ గౌరవానికి ప్రతిష్టకు ఒక షాక్ ఇచ్చింది. అందుకే ఇది 'బుజ్జగింపు విధానానికి నీచమైన ముగింపు".

ఎందుకంటే ఈ విధానం హిట్లర్ ను బుజ్జగించ లేకపోగా అది అతని క్రూర ఆకలి ని పెంచింది. కొంతకాలం లోనే హిట్లర్ మెమెల్ ను ఇవ్వాలిందిగా లిథువేనియా ను వేధించాడు.

8.8.05

Germany 1918 – 45; the Weimar Republic and Hitler

Q: Why did the Weimar Republic collapse?

A: (a) వైమర్ రిపబ్లిక్ చాలా disadvantages తో తలెత్తింది. పై ఆదినుంచి దానిని

ఈ కింది సమస్యలు పీడించాయి.

వర్సైల్స్ సంధిని ఆమోదించటం:

1. జర్మనీ లేని సమస్యల భూభాగాలను కోల్పోయింది, సైనిక శక్తి నామమాత్రంగా తగ్గించుకోవలసి, విపరీతమైన యుద్ధ నష్టపరిహారాలు చెల్లించవలసి వచ్చింది. యుద్ధ బాధ్యత జర్మనీపై మోపబడింది. జర్మనీలు అవమానకరమైన వర్సైల్స్ సంధిని అంగీకరించినందుకు జర్మనులు వైమర్ రిపబ్లిక్‌ను ద్వేషించారు.

2. జర్మన్ ప్రజలకు సహజసిద్ధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలపై విశ్వాసము లేకపోవటం: చారిత్రకంగా జర్మన్ ప్రజలు నిరంకుశ ప్రభుత్వాల పాలనకు అలవాటుపడిరి. ప్రజాస్వామ్య వ్యవస్థలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధము. వారికి సైన్యము పట్ల గొప్ప ఆరాధనా భావము ఉండేది. ~~[illegible]~~ సైనికాధికారులే జర్మనీకి తగిన నాయకులని వారి విశ్వాసము. సైన్యము యుద్ధములో ఓడింపబడలేదని, డెమొక్రాట్లు సైన్యాన్ని మోసం చేసి 'వెన్నుపోటు' పొడిచారని, వారు (డెమొక్రాట్లు) అనవసరంగా వర్సైల్స్ సంధిని అంగీకరించారనే అభిప్రాయం 1919లో బాగా వ్యాపించింది. ~~[illegible]~~ జనరల్ లుడెండార్ఫ్ యుద్ధ వీరుడు (వైమర్ ప్రభుత్వాధికారి [illegible])

అండగా ఉంటాడన్న నిజం చాలమంది జర్మన్లు గ్రహించలేకపోయారు. రిపబ్లిక్ పట్ల నిర్లక్ష్యభావం కలవారికి ఈ వెన్నుపోటు కథను బహుళ ప్రచారం కల్పించారు.

3. వైమర్ రాజ్యాంగంలోని బలహీనతలు : నూతన వైమర్ రాజ్యాంగం ద్వారా ప్రవేశపెట్టబడిన పార్లమెంటరీ వ్యవస్థ చాలా బలహీనతలతో కూడుకున్నవి. వీటిలో అతి ముఖ్యమైనది నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి. అన్ని రాజకీయ పక్షాలకు తగిన ప్రాతినిధ్యము ఉండాలనే ఆలోచనలో ఈ నైష్పత్తిక ప్రాతినిధ్యమునకు చోటు కల్పించారు. అయితే దురదృష్టవశాత్తు, పెక్కు విభిన్న గ్రూపుల వలన ఏ ఒక్క రాజకీయ పార్టీకి మొత్తంమీద మెజారిటీ రావటం సాధ్యం కాలేదు. రాజకీయ గ్రూపులు లేదా స్వార్థ ప్రయోజనాలకోసం ఇష్టాను సారంగా ప్రభుత్వాలను ఏర్పరచటం, ఉపసంహరించటం వల్ల తరచుగానే సంకీర్ణ ప్రభుత్వాలు మారిపోవటం తప్పనిసరైంది. సోషల్ డెమొక్రాట్లు, వామపక్ష ఉదారవాదులు, కాథలిక్ సెంటర్ పార్టీ వారి సహకారంపై ఆధారపడవలసిరావటం ఈ పరిస్థితికి అద్దం పడుతుంది. ఏ పార్టీ కూడా తన కార్యక్రమాన్ని అమలుపరిచే స్థితిలో లేదు.

పైగా వైమర్ రాజ్యాంగం ప్రకారం, మంత్రులు రీచ్‌స్టాగ్ కు బాధ్యత వహించవలసి ఉన్నప్పటికి, ప్రెసిడెంట్, కాబినెట్ నాయకుడైన ఛాన్సలర్‌ను (ప్రధాన మంత్రిని) నియమించటం, తొలగించటం చేస్తాడు. ప్రెసిడెంట్ కొన్ని అత్యవసర పరిస్థితులలో

ఓట్లు పార్టీల మద్దతు ద్వారా పాలన సాగించే
అధికారం కలిగివుండటం వల్ల, ప్రెసిడెంట్
నియంతృత్వ అధికారము ను చెలాయించేందుకు
అపరిమిత రాజ్యాంగ అవకాశాన్ని కల్గించినట్లువుంది.

4. డెమోక్రటిక్ పార్లమెంటరీ వ్యవస్థలు ఏ విధంగా ~~మనలేవో~~
మనలేకపోయాలనే విషయాలు రాజకీయ పార్టీల అనుభవం
లేక పోవడం. 1919 నుండు ఛాన్సలర్ కు అధికారం.
రీచ్ స్టాగ్ ను అలనిపై నియంతృత్వము ఏమీ లేదు.
కానీ వైమర్ రిపబ్లిక్ లో రాజ్యాంగంలో ఛాన్సలర్
రీచ్ స్టాగ్ కు బాధ్యత వహించాలి. రీచ్ స్టాగ్ ది
అంతిమ నిర్ణయం. అయితే సాధారణంగా రీచ్ స్టాగ్
ఒక నిర్దుష్టమైన దిశానిర్దేశం చేయలేక పోయింది.
దీనికి ముఖ్యకారణం రాజకీయ పార్టీలు రాజీలేని
ధోరణిని అవలంబించడమే. ~~ప్రజాస్వామ్యం వల్ల~~
రిపబ్లిక్ పట్ల ఏమాత్రం నమ్మకం లేని కమ్యూనిస్టులు,
నేషనలిస్టులు నాజీల డెమొక్రాట్లకు మద్దతు
ఇవ్వడానికి నిరాకరించారు. అభిప్రాయభేదాలు ఎంత తీవ్రంగా
దాల్చాయంటే, ఒక్కొక్క పార్టీ తన ప్రైవేటు ఆర్మీని
సంపాదించుకుంది. ప్రారంభంలో ప్రతి ఆర్మీ రక్షణకేనని
చెప్పినప్పటికీ, రానురాను అంతర్యుద్ధానికి దారితీసే పరిస్థితులు
ఏర్పడ్డాయి. ఈ బలహీనతల కారణంగా హింస చెలరేగి,
రిపబ్లిక్ ను పడగొట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి.

వైమర్ రిపబ్లిక్ అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చిన
~~(20) కీలక (ఎదుర్కొన్న ఆపదల) సంఘటనలు : ప్రజాస్వామ్యం విఫలమైన~~
~~(అసాధారణ పరిణామాలు)~~ వైమర్ రిపబ్లిక్‌ను అంతర్గత కల్లోలాలు

1. యుద్ధానికి ముందున్న సామ్రాజ్యవాద వర్గాలు, చక్రవర్తి మద్దతు దారులు, యుద్ధంలో ఓడిపోయిన సైనికులు మొదలైనవారు వైమర్ రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దానిపై కత్తికట్టారు. ప్రత్యే-కాలం చెల్లినట్లు పైన పేర్కొన్న తరగతుల లాగానే వామ పక్షాలుకూడా వైమర్ రిపబ్లిక్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాయి. బిస్మార్క్ కాలంలో సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలను తీవ్రంగా అణచివేశారు. కానీ వైమర్ రాజ్యాంగంలో వాటికి స్వేచ్ఛ లభించడం వల్ల అవి బలం పుంజుకొని రిపబ్లిక్‌ను విమర్శిస్తూ వచ్చాయి.

~~2. విదేశాంగ సంబంధాలు (ఆపదలు : ప్రజాస్వామ్యం విఫల అసాధారణ పరిణామం~~:

~~2~~ యుద్ధం పరిసమాప్తమయిన తొలిరోజుల్లో రిపబ్లిక్ తన మనుగడ కోసమే ఎంతో కష్టపడవలసి వచ్చింది. ఎంతో అవమానకరమైన వర్సైల్స్ సంధిని అంగీకరించి తన కెరీర్‌ను ప్రారంభించవలసి - - రావటంతో పెద్దఎత్తున రిపబ్లిక్‌ను విమర్శించసాగారు. పెద్ద పారిశ్రామికవేత్తలు మొదలైన వర్గాలు ప్రజాస్వామ్యం పట్ల అనాసక్తంగా ఉండగా. జంకర్లు (junkers), సైనికులు భూ భాగాలు కోల్పోవడం, జర్మనీపై విధించిన నష్టపరిహారము

గర్హించారు.

2. హింసాయుత సంఘటనల ప్రభావం: వీటిని ప్రభుత్వం అణచివేస్తూ వచ్చింది.

i) స్పార్టకిస్ట్ తిరుగుబాటు: 1919లో, మార్క్సిస్టుల మద్దతుతో, జర్మనీలోని కమ్యూనిస్టులు రష్యా విప్లవం తరహాలో జర్మనీలో స్పార్టకిస్ట్ తిరుగుబాటును లేవనెత్తారు. జర్మనీలోని ప్రతి ముఖ్య నగరాన్ని వారు ఆక్రమించారు. అయితే ప్రైవేటు సైన్యాల (Freikorps) సహాయంతో ప్రభుత్వం ఈ తిరుగుబాటును అణచివేయ-గలిగింది. తన నియంత్రణలో లేని ప్రైవేటు సైన్యాలపై ఆధారపడటం ప్రభుత్వ బలహీనతను సూచిస్తుంది. ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు నాయకులైన రోసా లక్సెంబర్గ్, కార్ల్ లీబ్‌నెక్ట్‌లు పట్టుబడగానే హత్య చేయబడ్డారు.

(ii) కాప్ పుట్చ్ (Kapp putsch) (రైట్ కాప్ తిరుగుబాటు) (March 1920):

అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి రైట్ వింగ్ గ్రూపులు చేసిన తిరుగుబాటే కాప్ పుట్చ్. ప్రైవేటు సైన్యాలను (disband) రద్దు చేయాలని ప్రభుత్వం ప్రయత్నించగా ఇది తలెత్తింది. వాటిని disband అనుకూల నాయకుడు Dr. కాప్ ను ఛాన్సలర్‌గా ప్రకటించి, బెర్లిన్‌ను ఆక్రమించగా, క్యాబినెట్ డ్రెస్‌డెన్ (Dresden) కు పారిపోయింది. రైట్ వింగ్ పట్ల సానుభూతి (sympathy) ఉద్యోగులు ఈ తిరుగుబాటుపై

రీచ్‌స్వేర్

జర్మనీ సైన్యం (Reichswehr) పట్టి చర్య తీసుకోలేదు. చివరకి సోషల్ డెమోక్రాట్ ప్రభుత్వానికి, బెర్లిన్ ~~కార్మికులు~~ వర్కర్లు సాయం చేశారు. సమ్మెను పిలుపిచ్చి వారు బెర్లిన్‌ను స్తంభింప చేశారు. తిరిగి కాప్ రాజీనామా చేశాడు. ప్రభుత్వం తిరిగి తన పదవి సాధించింది. కాప్ జైలుకి పంపబడ్డాడు. ప్రైవేటు సైన్యాలు ఇంకా వెంటనే disband చేయబడ్డాయి.4

(iii) <u>పైకి రాజకీయ హత్యలు మొదలు పెట్టడం</u>: ఈ హత్యలను అన్నింటిని ~~ప్రైవేటు సైన్యాలు [illegible]~~ మాజీ ప్రైవేటు సైన్యాల సభ్యులు చేశారు. వాల్తర్ రథెనౌ (ఆయన యూదుడు కావడం వల్ల), గుస్తావ్ ఎర్జ్‌బర్గర్ (అర్మిస్టిస్ delegation నాయకుడు) మొదలైన వారిని హతమార్చారు. ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించగా, నేరస్థుల పట్ల sympathy గలిగిన రైట్ వింగ్ జడ్జిలు గట్టిగా ఈ ప్రయత్నాలను వ్యతిరేకించారు. కమ్యూనిస్టు నాయకులు అనేకులు వధించబడినప్పుడు రైట్ వింగ్ పార్టీలకు చెందిన నేరస్థులను, కోర్టులు తేలిక శిక్షలతో వదలిపెట్టేవి. ఇందువల్ల ప్రభుత్వం [illegible] విధానికి జర్మనీ అంతటా [illegible], ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు (సివిల్ సర్వెంట్స్), ప్రభుత్వ సైన్యం (రీచ్‌స్వేర్)

4. [illegible] సంవత్సరం [illegible] తిరుగుబాటు [illegible]

వైమర్ రిపబ్లిక్ పట్ల వ్యతిరేక భావంగల్గి ఉన్నారు. ఇది రిపబ్లిక్‌ను బాగా కుంటుపరచింది.

(iv) బీర్ హాల్ తిరుగుబాటు: ఫ్రెంచి సేనలు రూర్ ప్రాంతాన్ని ఆక్రమించటం, జర్మన్ మార్క్ విలువ దారుణంగా పడిపోయిన నేపథ్యంలో జర్మనీ ప్రజల ఆగ్రహావేశాలను అదనుగా తీసుకొని హిట్లర్ 1923 నవంబర్‌లో జనరల్ లుడెన్ డార్ఫ్ సాయంతో మ్యూనిక్‌లోని బవేరియా రాష్ట్ర ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకొనే ప్రయత్నం చేశాడు. తద్వారా బెర్లిన్‌లోని జాతీయ ప్రభుత్వాన్ని జాతీయ విప్లవం ద్వారా పడగొట్టాలని అతని ఆలోచన. మ్యూనిక్‌లోని బీర్ హాల్ నుండి ప్రారంభించిన హిట్లర్ march ని (ఊరేగింపు) బీర్ హాల్ పుచ్ (తిరుగుబాటు) (అంటారు) పోలీసులు చెదరగొట్టి అణచివేశారు. హిట్లర్ అరెస్టు చేయబడి 5 సం॥ జైలు శిక్ష విధించబడింది కానీ 9 నెలల తర్వాత విడుదల చేయబడ్డాడు (హిట్లర్ భావాల పట్ల బవేరియన్ అధికారులకు గల సానుభూతి కారణం).

(v) ప్రైవేటు సైన్యాల పెచ్చు మీరడం: రిపబ్లిక్ స్థిరత్వం సాధించిన తరువాత 1924-29 మధ్య కాలం ప్రశాంతంగా సాగినప్పటికీ, 1930 లోని మాంద్యంలో నిరుద్యోగం బాగా పెరిగిపోవటంతో ప్రైవేటు సైన్యాలు బాగా పెరిగాయి, నాజీలకు, కమ్యూనిస్టులకు మధ్య వీధి పోరాటాలు నిత్యకృత్యం అయ్యాయి. (ప్రజలు రోజూ చూస్తు, ...

ప్రత్యర్థి పార్టీల మీటింగులను ధ్వంసం చేస్తూ ప్రైవేటు సైన్యంలో భాగం చేయించేవి. వీరిని యిలాంటి వాటిని నిరోధించలేక పోయారు.

<u>ఆర్థిక సమస్యలు</u>: వైమర్ రిపబ్లిక్ నిరంతరం తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. అది ఈ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో విఫలమైంది.

1. యుద్ధం కారణ పరిహారంగా ఖర్చు చేయవలసి రావటంతో 1919లో జర్మనీ దాదాపు దివాళా తీసినట్లయింది. ఈ సమస్య పరిస్థితి ప్రజల అనుకున్నదానికంటే ఎక్కువ కాలం కొనసాగింది.
2. జర్మనీ తన ధనమునంతటినీ అప్పులకు బదులు బంగారాన్నిచ్చి చెల్లించింది. దీంతో దేశంలోని బంగారు నిల్వలు సత్వరంగా క్షీణించాయి. తన కార్మికులకు చెల్లించడానికి ప్రభుత్వం, బంగారు నిల్వలు లేకుండా కాగితపు ద్రవ్యాన్ని ముద్రించడం జరిగింది. దీంతో విపరీతమైన ద్రవ్యోల్బణం ఏర్పడి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయసాగింది.
3. 1921లో మిత్ర రాజ్యాలు యుద్ధ నష్టపరిహారం క్రింద దాదాపు 33 బిలియన్ల డాలర్లను చెల్లించవలసినదిగా కోరాయి. దీనికి అంగీకరించకపోతే దాడి చేస్తామని బెదిరించడంతో వైమర్ రిపబ్లిక్ గత్యంతరం లేక అంగీకరించవలసి వచ్చింది.
4. వాయిదాల పద్ధతిపై నష్టపరిహారం చెల్లింపుకు జర్మనీ చేసిన ప్రయత్నాలు పరిస్థితిని మరింత దిగజార్చినవి.

1921 లో 50 మిలియన్ పౌండ్ల వాయిదా చెల్లించారు, జర్మనీ తన ఆర్థిక పరిస్థితి చక్కబడే వరకు చెల్లింపులు వాయిదా వేయాలని కోరినా ఫ్రాన్స్ అంగీకరించలేదు. 1922 లో జర్మనీ సంవత్సర వాయిదా పూర్తిగా చెల్లించలేనని చెప్పింది.

5. 1923 లో జర్మనీకి పారిశ్రామికంగా ప్రధాన ముఖ్యమైన రూర్ ప్రాంతాన్ని ఫ్రెంచి సేనలు ఆక్రమించాయి. గనులు, ఫ్యాక్టరీల నుండి సరుకులు స్వాధీనం చేసుకోవాలనేది ఫ్రాన్స్ ఉద్దేశం. అయితే జర్మనీ ఆ ప్రాంతంలోని తన కార్మికులను సార్వత్రిక నిరోధ విధానాన్ని అనుసరించాలని ఆదేశించింది. దీంతో రూర్ ప్రాంతంలో ఫ్యాక్టరీలు స్తంభించిపోయాయి. రూర్ ఆక్రమణ వల్ల ఫ్రాన్స్ ఉద్దేశం నెరవేరక పోగా, జర్మనీ ఆర్థిక స్థితిపై అది దారుణ ప్రభావాన్ని చూపింది. మార్క్ విలువ ఘోరంగా దారుణంగా పడిపోయి ద్రవ్యోల్బణం ఏర్పడింది.

6. 1920 దశకం మధ్యకాలానికి నిరుద్యోగం పెరిగింది (దాదాపు 6 మిలియన్ల నిరుద్యోగులు ఉన్నారు). పెరుగుతున్న ధరలతో జీతాలు పెరగకపోవడంతో కార్మికుల పరిస్థితి కూడా దుర్భరమైంది. దిగజారిన ఆర్థిక స్థితి నుంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం వైమార్ రిపబ్లిక్ గట్టి ప్రయత్నాలు చేసింది.

7. 1924 లో రూపొందించిన డాస్ ప్రణాళిక (Dawes plan)

పెద్దమొత్తంలో USA ఋణం సాయం ప్రారంభించింది.
ప్రకారం జర్మనీకి నష్టపరిహారాన్ని వార్షిక వాయిదాల్లో
చెల్లిస్తానని జర్మనీ ఒప్పుకుంది. ఫ్రాన్స్ రూర్ ప్రాంతం నుంచి
తన బలగాలను ఉపసంహరించుకొంది.

1929లో యాంగ్ ప్రణాళిక ననుసరించి
జర్మనీ చెల్లించవలసిన యుద్ధ నష్టపరిహారం 2/3 వంతులకు పైగా
తగ్గించబడి, 59 సంవత్సరాల్లో చెల్లించేటట్లు
ఒప్పందం జరిగింది.

8. 1929లో వైమార్ రిపబ్లిక్‌ను రెండు అనుకోని
తప్పులు వెన్నాడినవి. ఒకటి రాజకీయ పునరావాస
పని పూర్తి చేయకుండానే స్ట్రెస్‌మాన్ చనిపోవడం.
రెండు 1929 అక్టోబరులో వాల్ స్ట్రీట్ పతనంతో
ప్రపంచ ఆర్థిక మాంద్యం మొదలుకావడం. దీంతో
జర్మనీకి విదేశీ ఋణం (ముఖ్యంగా USA ఋణసాయం)
అందక పోగా, స్వల్పకాలిక ఋణాలు తిరిగి ఇమ్మని USA
కోరింది. దానితో జర్మనీ ఆర్థిక సంక్షోభానికి గురైంది.
ఫ్యాక్టరీలు, బ్యాంకులు మూసివేయబడినవి. నిరుద్యోగం
పెరిగింది. ఉత్పత్తి ఆగిపోయింది ద్రవ్యోల్బణం
పెరిగింది. ప్రజలకు ఆహారకొరత ఏర్పడి అనేక
బాధలకు గురయ్యారు. స్ట్రెస్‌మాన్ మరణంతో రిపబ్లిక్
సమర్థుడగు నాయకుణ్ణి కోల్పోయింది. ప్రజల కష్టాలు
తారాస్థాయికి చేరినవి.

పరిస్థితులు నియంతలకు అనుకూలం

ఛాన్సలర్ బ్రూనింగ్ ప్రభుత్వము ఉన్నాగాని జీతములను, పెన్షన్ దారుల పింఛను తగ్గించాడు. సాంఘిక సేవలను తగ్గించాడు. నిరుద్యోగభృతిని తగ్గించటం వంటి చర్యల ద్వారా కొంత ప్రయత్నించాడు. కాని ఇవి ఏ సరియైన ఫలితాలనివ్వలేదు. నిరుద్యోగం బాగా పెరిగింది. 1932 నాటికి 6 మిలియన్ల నిరుద్యోగులున్నారు. సామాజికంగా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా పారిశ్రామికవేత్తలు, ఉన్నత వర్గ ప్రజలు నిర్మాణాత్మకమైన చర్యలు కోరుకున్నారు. ఉన్నతవర్గ ప్రజల మద్దతు ఈ ప్రభుత్వానికి లేకుండా పోయింది. కాబట్టి 1932 నాటికి వైమర్ రిపబ్లిక్ పతనావస్థకు చేరుకుంది. ప్రజాస్వామికం దానికి ఏ సరైన ప్రత్యామ్నాయం లేకుంటే అనర్థాలు గలవే.

హిట్లర్, నాజీల ప్రత్యామ్నాయము: రిపబ్లిక్ అత్యంత అసమర్థంగా ఉన్న స్థితిలో హిట్లర్, నాజీ పార్టీ ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించింది.

నాజీలు పాపులర్ అవటానికి కారణాలు:

1. జర్మనీ కష్టాలకు నిజమైన కారణాలుగా (నాజీ భావనలో) కమ్యూనిస్టులు, నవంబర్ క్రిమినల్స్ (యుద్ధ విరమణకు, వర్సైల్స్ సంధికి అంగీకరించిన వారు), జెసూట్స్, ఫ్రీమాసన్స్, ఉదారవాదులను విమర్శించింది. జాతీయ సమైక్యతను, సామ్రాజ్యాన్ని,

త్వరిత ఉపాధిని కల్పిస్తామని మాయమాటలు చెప్పారు.

2. జర్మనీలు ఎంతోగానో విమర్శించుకొన్న వర్సైల్స్ సంధిని లూసిరాజంటామని వాగ్దానం చేశారు. ఆస్ట్రియా, పోలాండ్, చెకొస్లోవేకియాలలో ఉన్న జర్మనీల సంతతిని ఏకం చేసి మూడవ సామ్రాజ్యంగా రూపొందించి జర్మనీని శక్తివంతమైన అగ్రరాజ్యంగా మారుస్తామని వాగ్దానం చేశారు.

3. ఉపాధిలేని యువకులు కొందరు జీతము, ఆహారం ఇవ్వగలిగే SA (Storm Troopers) అనే నాజీ ప్రైవేటు సైన్యము పట్ల ఆకర్షితులయ్యారు.

4. కమ్యూనిస్టు విప్లవం వస్తుందేమోనని భయపడిన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు నాజీలను ప్రోత్సహించారు. కమ్యూనిస్టుల పట్ల నాజీలకున్న hostility ని అంగీకరించారు.

5. హిట్లర్ రాజకీయనాయకుడిగా అసాధారణ ప్రజ్ఞ కలవాడు. అతడు గొప్పశక్తి (tremendous energy), విల్ పవర్ కలవాడు. అతడు ఆవేశపూరితంగా, ఆవేశంగా, ఎంతో ఉద్రేకంతో ఉత్సాహంతో అనర్గళంగా గంటల తరబడి ఉపన్యసించగల అద్భుతమైన వక్త. అతని ఉపన్యాసాలకి జర్మనీ ప్రజలను మంత్రముగ్ధులను చేసింది. అతడు తన గంభీరోపన్యాసాలలో జర్మనీకి జరిగిన అవమానం వివరిస్తుంటే ప్రజలు హృదయాలు కరిగి ఉద్రేకం చెందేవారు. అతడు జర్మనీకి జరిగిన పరాభవానికి ప్రతీకారం తీర్చుకొనవలెనని, తాను జర్మనీ సామ్రాజ్యం స్థాపించెదనని వాగ్దానాలు చేసేవాడు. ఎక్కువ మంది

జర్మనీలు అతని మెస్సయ్య (రక్షకుడుగా)గా భావించారు.

6. వైమర్ రిపబ్లిక్ ను, నాజీ పార్టీకి మద్దతిస్తున్నట్లు తనకు తోడ ప్రజలను ~~[illegible]~~ మెప్పించింది. రిపబ్లిక్ కారణంగా ఉన్న అశక్తతలను, గందరగోళాలను పరిష్కరించలేకపోయింది. నాజీ పార్టీ ~~[illegible]~~ బలోపేతమైన, నిర్ణయాత్మకమైన ప్రభుత్వాన్ని అందిస్తానని, జర్మనీ గౌరవాన్ని పునరుద్ధరిస్తానని వాగ్దానం చేసింది.

7. ఆ జర్మనీలో ~~ఆర్థిక~~ సంక్షోభం తీవ్రంగా హిట్లర్ అధికారంలోకి రావటం సులభసాధ్యమైంది. ప్రజల పేదరిక అవస్థలు, విలయతాండవం చేస్తున్న నిరుద్యోగం, వీధుల్లో [illegible], నిరసనల మధ్య నాజీలు ప్రజాస్వామ్య మద్దతు పొందటానికి కారణభూతమైనాయి. శ్రామిక వర్గాలలోనే కాక, దిగువ స్థాయి మధ్యతరగతి ప్రజావర్గాలు - ఆఫీసులలో పనిచేసేవారు, షాప్ కీపర్లు, గవర్నమెంట్ ఉద్యోగస్తులు, టీచర్లు, సన్నకారు రైతులు మొదలైనవారు కూడా తమ మద్దతు తెలిపారు.

1932 జూలైలో నాజీలు పెద్ద పార్టీగా (608 సీట్లున్న రీచ్‌స్టాగ్‌లో 230 సీట్లు నాజీ పార్టీకి దక్కాయి) అవతరించినా, [illegible] కారణంగాను, హిట్లర్ అంటే సరిపడని ~~[illegible]~~ వ్యక్తి కావటం, ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నదని భావించి, ప్రెసిడెంట్

హిండెన్‌బర్గ్ అతనికి ఛాన్సలర్ పదవి ఇవ్వటానికి నిరాకరించాడు.

ప్రెసిడెంట్ హిండెన్‌బర్గ్ బ్రూనింగ్‌ను ఛాన్సలర్ పదవి నుండి తొలగించి 1932లో వాన్ పాపెన్‌ను ఛాన్సలర్‌గా నియమించాడు. పాపెన్, భద్రతలను కాపాడటంలో విఫలుడై రాజీనామా చేశాడు. అప్పుడు జనరల్ ష్లీచర్ ఛాన్సలర్‌గా నియమించబడ్డాడు. 1933 ప్రారంభంలో పాపెన్, హిట్లర్‌తో ష్లీచర్‌ను పదగొట్టుటకు ఒక ఒప్పందానికి వచ్చి, హిండెన్‌బర్గ్‌ను హిట్లర్‌ను ఛాన్సలర్‌గా నియమించమని కోరాడు. పాపెన్ వైస్-ఛాన్సలర్ పదవిని స్వీకరించాడు. [1932 నవంబరులో నాజీ పార్టీ అంతకుముందు గెలిచిన సీట్లలో 32ని కోల్పోయిందని విషయం గమనార్హం]. 1933 జనవరి 30న హిండెన్‌బర్గ్ హిట్లర్‌ను ఛాన్సలర్‌గా నియమించాడు.

— o —

రైట్ వింగ్ రాజకీయనాయకులలో ఒక బృందం (గ్రూప్), సైన్యం మద్దతుతో సోషలిస్టులను, నాజీల సంకీర్ణంలో హిట్లరు అధికారంలోకి తేవాలనుకున్నారు. ముఖ్యమైన కుట్రదారులు పాపెన్ & జనరల్ ష్లీచర్. వారి ఉద్దేశ్యం అనుకూలంగా నిర్వర్తించలేని సామాన్య కారణాలు:

1) నాజీలు (కమ్యూనిస్టుల వల్ల) బలం పెరగటం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకుంటారేమోనని

భావావరణం
2. చాలా హిందువులు క్రైస్తవులలోనే సంకుచితత్వం, (క్రైస్తవులలో భాగస్వామిగా ఉన్నట్టు అంటూ) చేయలేకపోయినా భావించారు. అధికారులను నచ్చజెప్పిన నాటిలు తమ తీర్మానాన్ని మార్చుకుంటారని కూడా భావించారు.

అయితే అలాంటి ఉద్యమాలేవీ కూడా చెప్పలేదు. ఆ తర్వాత పెళ్ళిళ్ళు, సన్మానంలో పది నాటిలనుండి వివరించాలని క్రైస్తవ మార్గం ద్వారా హిందువులకు తెలియజేయాలి. అందుకే నాటిలకు వ్యతిరేకంగా ~~…~~ జరిగిన అన్ని పెళ్ళిళ్ళు ఏకం కావడంలో విఫలం అయ్యాయి. నాటిలు మొత్తంమీద కొన్ని మొదటికి చాలా మారిందని ఉన్నారు. కొన్ని పెళ్ళిళ్ళు, నాటిలను పెరుగుతూ మారింది ఉంచినారు, ఇతర పెళ్ళిళ్ళలో చేయాలని తెలిపి పొందవలసింది. ఇంకా పెద్దగా వారు పెళ్ళిళ్ళను అధికారానికి అప్పగించడం పూర్తి తప్పిదము.

హిందువుల చాలలకి పదవి ~~… …~~ ప్రత్యేకంగా తెల్పవలసిన ~~…~~ అవసరం లేదు. అన్ని కరగ ~~వలసిన~~ ~~పొందవలసినది~~ కరగవలసిన అవసరం లేదు. కానీ, క్రైస్తవ, హిందూ బర్త్

మరికొందరు ఇతరులు విద్యార్థులను పదవులలోనికి

ప్రవేశించే సందర్భాలు, ~~సిద్ధాంతాలు [illegible]~~

పదవులలోనికి వచ్చిన పిదప ప్రతిభను నిరూపించుకుంటారని

వైఫల్యం చెందినందుకు సిద్ధాంతాలు.

విద్యార్థి తన ప్రవర్తనను సుస్థిరం చేసుకున్న[illegible]:

Unification of Germany

Q. "Once proclaimed as the goddess of Liberty it was left to die like a street woman in the gutter."

Ans: జర్మనీని జాతీయంగా ఏకీకరణంగా చేసేందుకు నిజమైన మొదటి అడుగు 1848 లోనే వేసుకున్నారు. ఆ కాలం లో ధరలు పెరిగి ప్రజలు ఆకలికి అలమటించారు. ఫ్రాన్సులో ఫిబ్రవరి విప్లవం చెలరేగింది. దాని ప్రభావం ఐరోపా అంతటా ప్రాకింది. జర్మనీ లో కూడా 2 అంశముల లో ఆరాటాలు కలిగింది. అవి

1) శక్తివంతమైన సమాఖ్య
2) ప్రగతిశీల ప్రభుత్వం

రైన నుంచి డాన్యూబ్ వరకూ చైతన్యం వెల్లివెత్తింది. సింహాసనాలు కదిలిపోయాయి. చాలా రాజులు రాజ్యాంగసవరణలకై వేగిర పడ్డారు. సాక్సనీ, హానోవర్ రాజులు మినహాయింపులు ఇచ్చారు. బవేరియా రాజు తొలగించబడ్డాడు. ఫ్రెడరిక్ విలియం IV, ప్రష్యా ప్రజలకి తలొగ్గి రాజ్యాంగాన్ని ఆమోదించాడు. జర్మనీ నాయకత్వాన్ని అంగీకరిస్తూ ప్రకటన చేశాడు. ~~అప్పటి~~ ఇకమీదట ప్రష్యా ఆస్తులు జర్మనీ ఆస్తులుగా ఉంటాయని చెప్పాడు.

కాని వియన్నాలో విప్లవ వైఫల్యం, ఇతర జర్మన్ రాజ్యాలలో విప్లవ వైఫల్యం వల్ల, బిస్మార్క్ ప్రభావం వల్లా త్వరలోనే ఫ్రె. విలియం IV వెనక్కి వెళ్ళి పోయాడు. బెర్లిన్ లో విప్లవం అణిచి వేయబడింది. రాజ్యాంగం రాజరిక బాటలో తిరగ రాయబడింది. ప్రగతి నిరోధక (reactionary) మంత్రివర్గం నియమించబడింది.

ఇంతలో హెస్సె-డర్మస్టాడ్, బేడెన్ లలో చెలరేగిన ఉద్యమం కారణం గా జర్మన్ జాతీయ పార్లమెంట్ పిలవాలని తేలింది. అందువల్ల గబగా ఫ్రాంక్‌ఫర్ట్ లో స్వయం స్థాపిత ప్రిలిమినరీ పార్లమెంట్ (వొర్‌పార్లమెంట్) సమావేశమైంది. అది ఏక ఛాంబర్ ను ప్రత్యక్ష ఎన్నికలు ప్రతిపాదించిన రాజ్యాంగాన్ని ఆమోదించింది. ప్రాతిపదికన అంశంగా ఒక జాతీయ అసెంబ్లీ ఎన్నికై సమావేశమైంది. ఇందులో ప్రధానం గా మధ్యతరగతి వారున్నారు. ఇది ప్రొఫెసర్లు, లాయర్లు, సాంకేతిక వృత్తుల చేత ప్రభావితమైంది. అది ఆర్చ్‌డ్యూక్ జాన్ (హాప్స్‌బర్గ్) ను ఇంపీరియల్ వికార్ గా నియమించింది.

1849 లో ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంట్ మొత్తం పేట జర్మనీ యొక్క సింహాసనాన్ని ప్రష్యా రాజు ను ఆహ్వానించింది. కాని ప్రష్యా రాజు దాన్ని పార్లమెంటరీ, విప్లవ పునాదుల కారణం గా తిరస్కరించాడు. ఆహ్వానం మరీ ఆలస్యం గా అందింది. ఎందుకంటే ఆస్ట్రియా విప్లవ షాక్ నించి తేరుకోవడం లో ప్రష్యా రాజు దానికి భయపడ్డాడు. ఈ తిరస్కారం లో జాతీయవాదుల ఆశలు ఆవిరి కూలిపోయింది. ఫ్రాంక్‌ఫర్ట్ పార్లమెంట్ అవమానకరమైన ముగింపు పొందింది. "ఒకప్పుడు స్వేచ్ఛా దేవత గా ప్రకటించుకున్న అది చివరికి కాలువ లో పడి మరణించిన వీధి స్త్రీ బొమ్మ కి వదిలివేయబడింది."

దాంతో జర్మన్ సమస్య కి ఉదార మార్గం [illegible] చెల్లిపోయింది. అన్ని జర్మన్ పార్లమెంటరీ బలగాలూ ఆచరణాత్మక రాజకీయాల నుంచి బయటపడ్డాయి / తప్పుకున్నాయి. జర్మనీ ఏకీకరణ అన్నది ప్రష్యా మిలిటరీ శక్తి ప్రాబల్యం లోనే జరగాలని విధి నిర్ణయించినట్లయింది.

Q4 "Germany is looking not at Prussia's liberalism but to her power ..." Bismarck

Ans: విలియం కు ఉదారవాదం మీద దృష్టి లేదు. కేవలం సైనిక శక్తి మాత్రమే జర్మన్ సంస్థాపనా సామర్థ్యాన్ని ప్రష్యా సంపాదించేలా చేయగలదని అతడు తలచాడు. అందువల్ల సైనిక శక్తి వృద్ధి చేయాలని తలచాడు. అతడు సైనిక శక్తి బిల్లును ప్రష్యన్ పార్లమెంట్ ముందుంచి 39 లక్షల కాల్బల దళాలు, 10 లక్షల అశ్వకదళ బలాలు ఏర్పరుస్తున్నట్లు చెప్పాడు. ఉదారవాదుల ఆధిక్యత గల పార్లమెంటు వాటిని తిరస్కరించింది. విలియం రాజ్యాంగాన్ని విస్మరించి సైన్య దళాన్ని పెంచుతున్నాడు. అందువల్ల రాజ్యాంగ సంక్షోభం తీవ్రంగా ఉద్భవించింది. దీంతో పరిస్థితి రాజు సింహాసనాన్ని కూడా వదిలేయాల్సిన దశగా సాగింది.

సంక్షోభంగా ఈ పరిస్థితిలోనే బిస్మార్క్ ను మినిస్టర్-ప్రెసిడెంట్ గా నియమించడం రాజు [illegible] అందింది. కాని బిస్మార్క్ నియామకం తీవ్రంగా వ్యతిరేకించబడింది.

రాజు - పార్లమెంటు తీవ్ర ఘర్షణా ఘట్టం లో ఉన్నారు. స్వీయ దృక్పథం లో మొండి వాడైన పార్లమెంటుతో వ్యవహరించేందుకు కావాలనే 'bully and an absolutist' అయిన బిస్మార్క్ ని పిలిచారు. అతడు రాజు విలియం విధానం పట్ల హృదయపూర్వక సానుభూతి కలిగి ఉన్నాడు, ఎందుకంటే జర్మన్

ఏకీకరణకు ప్రష్యా శక్తిమంతమైన సైన్యం కలిగి ఉండటం అత్యవసరం అని గ్రహించి బిస్మార్క్ ఆ దిశగా ప్రయత్నించడం మొదలుపెట్టాడు. ప్రష్యా లోని రాజకీయ సంక్షోభం ను బిస్మార్క్ బయట యుద్ధం, దౌత్యం ద్వారా పరిష్కరించాలనే పెద్ద సమస్యలో అంతర్భాగంగా చూశాడు. పార్లమెంటు కనుక గెలిస్తే అది తన పథకానికి చావుదెబ్బ అవుతుంది. ఎందుకంటే ప్రగతివాదులు (ఉదారవాదుల మరో పేరు) తన భారీ ఆశయాల పథకాలకు, రిస్కీ ఎంటర్‌ప్రైజెస్ గా మద్దతు పలకరు కాబట్టి. అందువల్ల బిస్మార్క్ పార్లమెంట్ లో ఘర్షణ కు దిగి తన సైనిక విధానాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలని నిర్ణయించాడు. క్లాసిక్ గా ప్రాచుర్యం పొందిన క్రింది ప్రకటన బిస్మార్క్ చేశాడు.

"జర్మనీ ~~[illegible]~~ ఎదురు చూస్తోంది ప్రష్యా ఉదారవాదం కోసం కాదు, దాని శక్తి (బలగం) కోసం ----- నేటి కీలక అంశాలు ఉపన్యాసాల ద్వారానో మెజారిటీ తీర్మానాల ద్వారానో నిర్ణయింపబడవు, అవి 'రక్తం మరియు ఇనుము' ద్వారా నిర్ణయింపబడతాయి."

నాలుగేళ్ళ పాటు పార్లమెంటు లోనూ ప్రజల లోనూ వ్యతిరేకత వచ్చింది, ఈ సమయం లో బిస్మార్క్ కు రాజు మద్దతు బాగా ఉండటం. సరైన బడ్జెట్ లేని ప్రభుత్వాన్ని నడుపుతూ చివరికి ఒక శక్తివంతమైన సైన్యాన్ని వృద్ధి చేయడం లో విజయం సాధించాడు.

Q: "Prussians we are and Prussians we will still remain" Discuss.

Ans: బిస్మార్క్ కోరుకున్నది బహుశా కాలేదు, ఐక్య (National & United) జర్మనీ కాకపోవచ్చు. బహుశా అతను కోరుకున్నది జర్మన్ రాజ్యాలపై ప్రష్యన్ నాయకత్వం కావొచ్చు. బిస్మార్క్ సొంత "మేము ప్రష్యన్లం, ఇంకా మేము ప్రష్యన్లుగానే కొనసాగుతాం" అని అన్నాడు.

ఈ ఆలోచన మీదే కొత్త నిర్మాణం ఆధారపడింది. 1873 రాజ్యాంగం ఏర్పడిన సమాఖ్య / కాన్ఫెడరేషన్ లో (1) బాగా ప్రబలంగా ఉండిన పర్టిక్యులరిజం, సెప్రటిజం ల చేత బాగా ప్రభావితమైంది.

కొత్త ఫెడరల్ లీగ (2) ప్రష్యా రాజు చేత, అతని ఛాన్సెలర్ చేతా నాయకత్వం పొందింది. దాని నేత కేవలం లీగ్ కు వారసత్వ ప్రెసిడెంట్ మాత్రమే. అతని అధికారానికి అసలు ఆధారం అతను ప్రష్యా రాజు కావడం లోనే ఉంది, కొత్త సామ్రాజ్యం లో చేరిన అన్ని సభ్య రాష్ట్రాల కన్నా అతి ముఖ్యమైన రాష్ట్రం ప్రష్యాయే కావడం వల్ల.

సిద్ధాంతరీత్యా చిన్న రాష్ట్రాల హక్కులు కాపాడబడినట్లే ఉన్నాయి. బుండెస్రాట్ (3) లోని 58 మంది సభ్యుల్లో 17 మాత్రమే ప్రష్యన్లు, అందువల్ల ప్రష్యా మాట చెల్లకుండా చేయవచ్చు [ఓటు ద్వారా]. అయితే ఆచరణలో సాధారణ శాసనాల విషయంలో ప్రష్యా కి తన మాట చెల్లించుకోవడానికి కావాల్సినంత బలం ఉంది.

చిన్న రాష్ట్రాలు సాధారణంగా ప్రష్యాని అనుసరించేవి.

ప్రష్యా కి రాజ్యాంగ (4) సంస్కరణల విషయం లో శాశ్వతంగా వీటో అధికారం ఉంది, ఎందుకంటే ఏదైనా రాజ్యాంగసవరణని వీటో చేయడానికి 14 ఓట్లు ఉంటే చాలు కనుక.

దిగువసభ 'రీచ్‌స్టాగ్' (5) (Reichstag) సార్వజనీన ఓటింగ్ కారణంగా ఇందులో ప్రష్యన్లు ఆధిక్యత కలిగి ఉండేవారు. జర్మన్ జనాభా లో అధికులు ప్రష్యన్లే. ప్రష్యా తన ప్రతిష్ఠ, తన ధనం, తన శక్తి కారణంగా సహజంగానే ఆధిక్యతగల భాగస్వామి గా ఉండేది. "బిస్మార్క్ అండ్ కో." అనే వ్యాపారసంస్థ కి ఇతర సభ్యుల్ని డైరెక్టింగ్ హెడ్ గా కన్న డిపార్ట్‌మెంటల్ మేనేజర్లు గా భావించడం సమంజసం గా ఉంటుంది.

"Q" "Far from using the war to promote unification, Bismarck (he) sought unification in order to continue the war" Comment.

Ans: ఏకీకరణ కు బిస్మార్క్ వాస్తవ పథకం ప్రష్యా (Main) వరకూ చేరుకోవడం మాత్రమే. కాని తర్వాత అది Inn వరకూ చేరుకోవడం గా పొడిగించబడింది. దక్షిణ జర్మని రాజ్యాలను బిస్మార్క్ ప్రధానం గా ఫ్రాన్స్ & ఆస్ట్రియా లతో యుద్ధం చేయడానికి ఒక అవసరంగా మాత్రమే తీసుకున్నాడు. A.J.P. టేలర్ చరిత్రకారుడు ఈ అభిప్రాయం తోనే

"యుద్ధాన్ని ఏకీకరణ కు వినియోగించడం కంటే చాలా అధికం గా అతడు (బిస్మార్క్) యుద్ధాన్ని కొనసాగించడానికి ఏకీకరణను కోరుకున్నాడు"

అని అన్నాడు.

బిస్మార్క్ దక్షిణ రాజ్యాలైన బవేరియా, బేడెన, వర్టెంబర్గ్ లు ప్రొటెస్టెంట్ ప్రష్యా ఆధీనంలోని జర్మనీ లో విలీనం చేయడం కన్నా బలహీన పరిచే అవకాశాలే అధికంగా ఉన్నాయని వాటి మీద అపనమ్మకం లో ఉన్నాడు. అయినప్పటికీ ఫ్రాన్స్ తో యుద్ధం లో విజయం కోసం మైనా, దౌత్య పరంగా అవసరమైనప్పుడూ ఇతర విదేశీ శక్తుల జోక్యాన్ని నిరోధించడానికి గాను బిస్మార్క్ దక్షిణ జర్మని రాజ్యాల్ని రణం లోకి తెచ్చాడు. ఒకవేళ దక్షిణ జర్మని రాజ్యాల్ని స్వతంత్రంగా ఉంచేస్తే అవి ఫ్రాన్స్ తో peace చేసే అవకాశం ఉంది; కాని వాటిని సామ్రాజ్యం లో విలీనం చేస్తే వాటికి ఇష్టం ఉన్నా లేకపోయినా అవి యుద్ధం లో ఉండక తప్పదు.

అలాగే బిస్మార్క్ కు అల్సేస్, లొరైన్ లను
ఆక్రమించే ఉద్దేశం వాస్తవంగా లేదు, ఎందుకంటే వాటిలో
ఫ్రెంచి ప్రజలు చాలా మంది ఉన్నారు. వారు కొత్త సామ్రాజ్యం
లో ఇబ్బందికరమైన జాతీయ మైనారిటీ / మైనారిటీ జాతి గా
పరిగణించవచ్చు. కొంతమంది జనరల్స్ కు ప్రాంతాల వ్యూహాత్మక
ప్రాధాన్యం కారణం గా వాటిని కలుపుదల చేయడం వల్లనే
బిస్మార్క్ వాటి విలీనాన్ని కోరాడు.

కొంతమంది చరిత్రకారులు A.J.P. టేలర్ &
భిన్నమైన చిత్రణ చేసారు. క్లాసెవిట్జ్ 'War termination'

ఆస్ట్రో - ప్రష్యన్ యుద్ధ ఫలితాలు బిస్మార్క్
" blood and iron" విధానాన్ని ప్రత్యక్షంగా చూపాయి. ప్రష్యా
తన స్థానాన్ని మొదటి తరగతి సైనిక శక్తి గా స్థిరపర్చుకుంది...
జర్మనీ లో అధిక భాగాన్ని తన ప్రత్యక్ష నియంత్రణ లో
తెచ్చుకుంది. ఏకీకరణ పాక్షికంగా సాధించబడటం తో
బిస్మార్క్ దాన్ని పూర్తి చేయ సంకల్పించాడు. ఇందుకు
ఫ్రాన్స్ పెద్ద అడ్డంకి గా గ్రహించాడు. ఎందుకంటే
ఫ్రెంచి నాయకుల లోని సామ్రాజ్య
వాద కాంక్షల కు పైగా
విభజిత జర్మనీ, జర్మనీ ని అలా విభజింపబడిన స్థితి లోనే
ఉంచేందుకు వారు తగిన విధాలా ప్రయత్నించారు.
అందువల్ల బిస్మార్క్ తన "మెమొయిర్స్" (Memoirs) లో
"that a war with France lay in the logic
of history" అని రాసుకున్నాడు.

ఫ్రాన్స్, జర్మనీల గత చరిత్ర ఆధారంగా

పరిశీలిస్తే యుద్ధం లేకుండా ఫ్రాన్స్ జర్మనీ ఏకీకరణను అంగీకరించదన్నది అర్థమౌతుంది.

మరోవైపు ఒక ఉమ్మడి విపత్తు —
ఒక ఉమ్మడి కృషి మొత్తం జర్మన్ జాతీయులందరూ ఉమ్మడిగా వాళ్ళకో యత్నం - లేకుండా దక్షిణ జర్మన్ రాష్ట్రాలు జర్మన్ యూనియన్ లో చేరవు. జర్మనీ కి వారసత్వం గా ఉంటున్న శత్రువు ఫ్రాన్స్ తో యుద్ధం అటువంటి విస్తృతమైనందున రావాల్సిన శక్తి ని అందించగలదు. ఉమ్మడి శత్రువు ని ఉమ్మడి ప్రయోజనం కోసం ఎదిరించడం లో సాధించే శక్తి జర్మన్ ఐక్యత ని గట్టి పరుస్తుంది...

"Q" "It was France that was defeated at Sadowa."

Ans: సడోవా వద్ద ఆస్ట్రియన్ల ఓటమి నెపోలియన III
కి పెదుగుపాటు అయ్యింది. ఈ యుద్ధం లో ప్రష్యా గెలిచిన
ఆ వేగం ఆ ఫలితము గెలుపు ఫ్రెంచి చక్రవర్తి గణాంకాలన్నింటిని
తలక్రిందులు చేసింది. ఆ యుద్ధం లో ఇరువురూ సమఉజ్జీలు
గా పోరాడుతారని యుద్ధం చాలా కాలం జరుగుతుందని
ఫలితంగా తాను సరైన స్థానం లో యుద్ధం లో జోక్యం చేసుకో
వచ్చునని ఫలితం గా కొన్ని భూభాగాలను సంపాదించు
వచ్చునని నెపోలియన తలచాడు. అంతేగాక (ప్రష్యా) జర్మనీ యుద్ధం లో
ఓడి పోతుందని దాంతో జర్మనీ మరింత నిరాశ కి గురవ్వు
మరింత గా బలహీనపడి ముందెన్నడూ లేనంత గా విభజింప
బడుతుందని నెపోలియన కాంక్షించాడు. కాని సడోవా ఈ
ఆశలన్నీ అడియాశలు చేసింది. అందుకనే కొందరు చరిత్రకారులు

"సడోవా వద్ద ఓడిపోయింది ఫ్రాన్స"

అని అన్నారు.

జర్మనీ ని బలహీనంగా, విభజిత స్థితి లో ఉంచడం
అనేది ఫ్రాన్స కి సంప్రదాయంగా ఉన్న విధానం. కాని ఈ
విధానం ప్రష్యా చేత ఓడించబడింది. ప్రష్యా తన బలాన్ని
స్పష్టంగా ప్రదర్శించి జర్మనీ లో చాలా భూభాగాన్ని
ఏకీకరణం చెందించగలిగింది.

నెపోలియన III బలహీనమైన విదేశాంగ విధానమే
ఫ్రాన్స తటస్థ వైఖరి కి కారణమని అదే ప్రష్యా విజయానికి
చాలా వరకూ కారణమని ఫ్రెంచి ప్రజలు నెపోలియన III
మీద కోపం బాగా పెంచుకున్నారు. జర్మనీ లో పెద్ద

రాజకీయ సంఘటన జరిగింది, జర్మనీ లో పెను మార్పులు చోటుచేసుకున్నాయి కాని వీటిలో దేనిలోనూ ఫ్రాన్స్ కు భాగస్వామ్యం లేదు. ఈ ఆలోచనే ఫ్రెంచి ప్రజల్ని వారి సున్నిత భావావేశాల్ని దెబ్బతీసింది — కీర్తి ప్రతిష్ఠల మీద వారికున్న విపరీతమైన ప్రేమ! ఫ్రాన్స్ యూరోప్ లో తన ప్రాధాన్యతనీ, ప్రాముఖ్యతనీ అధిష్ఠానాన్ని కోల్పోయిందని భావించారు. ప్రష్యా పెరిగే విజయాల్ని ఫ్రాన్స్ కు సంశయం లేని సవాలు అని ఫ్రాన్స్ భద్రత కు పెనుముప్పు అని భావించారు.

Q. "Napoleon kindled the national sentiment, but German unity was achieved by Bismarck" Discuss

Ans: జర్మన్ జాతీయతా భావాన్ని నెపోలియన్ తన నిరంకుశత్వ నాయకత్వం ద్వారా ప్రత్యక్షంగానూ తన పాలన పట్ల వెల్లువెత్తిన వ్యతిరేకత ద్వారా పరోక్షంగానూ రగిలించాడు.

1) నెపోలియన్ కు ముందు జర్మన్ భూభాగం లో 350 కి పైగా రాజ్యాలుండేవి, నెపోలియన్ వీటిని 39 రాజ్యాలుగా కుదించాడు. ఇలా జర్మన్ ప్రజలు చాలా వరకు దగ్గరైనట్లు తొలిసారిగా భావించారు.

2) నెపోలియన్ రైన్ కాన్ఫెడరేషన్ 'ఏర్పాటు చేసి జర్మన్ కు కాన్ఫెడరేషన్ భావన ను అందించాడు.

3) పవిత్ర రోమన్ సామ్రాజ్యాన్ని అంతం చేయడం ద్వారా జర్మనీ ఏకీకరణ కు గల ఒక ~~అతిపెద్ద~~ అవాంతరాన్ని తొలగించినట్లైంది. ఆస్ట్రియా లేని జర్మనీ ని సాధించుకునేందుకు జర్మన్లకు అవకాశం ఏర్పడింది.

4) విప్లవానంతర ఫ్రాన్స్ లోని పలు సాంఘిక, రాజకీయ వ్యవస్థల్ని జర్మనీ లో ప్రవేశ పెట్టడం వల్ల కొత్త జర్మనీ ఆవిర్భావాన్ని ఆపే పలు మధ్యయుగ నియంత్రణలు తొలగి పోయాయి.

5) తమ నేల పై ఫ్రెంచి సేనలు ఉండడం జర్మన్ ప్రజల్ని దేశభక్తుల్ని చేసి తామంతా ఏకమై విదేశీ శత్రువు ని జర్మన్ నుంచి పారద్రోలాలని కాంక్షించారు.

చరిత్ర లో విధి వైపరీత్యం లాంటి విషయాల్ని
~~అందుకే చరిత్ర లోని పలు వైరుధ్యాల వంటి~~

ఒకటి గా — నెపోలియన్, జర్మనీ ని తన పాదాక్రాంతం చేసుకున్న వ్యక్తి అయినా ఆధునిక జర్మనీ సృష్టికర్త కావడం — ను చెబుతారు.

ఇంత జరిగినా 1815 వియన్నా కాంగ్రెస్

జర్మనీ ని బలహీనంగా, విభజిత స్థితి లోనే ఉంచేందుకు చేయాల్సినదంతా చేసింది. 1848 లో జర్మనీ ఏకీకరణకు ఏర్పడ్డ ఫ్రాంక్‌ఫర్ట్ సమావేశం విఫలమవడం తో ఇక ఆ పని కేవలం ప్రష్యా సైనిక శక్తి ద్వారా మాత్రమే సాధ్యమన్న అంశం అర్థమయ్యింది.

ఫ్రెడరిక్ విలియం IV తర్వాత రాజైన విలియం I ఉత్సాహంగా మొదలు పెట్టిన సైనిక సంస్కరణల్ని ప్రష్యన్ అసెంబ్లీ వ్యతిరేకించింది. ఈ రాజ్యాంగ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు విలియం I బిస్మార్క్ ను ప్రష్యా ప్రధానమంత్రి గా నియమించి జర్మన్ చరిత్ర లో నవ అధ్యాయానికి నాంది పలికాడు.

బిస్మార్క్ ప్రష్యా ని సైనికంగా బలోపేతం చేయడం :

పార్లమెంటు సహకరించనందున దాని అధికారాన్ని తిరస్కరించి రాజాభిమతాల్ని అమలు చేశాడు.

"గొప్ప రాజ్యాంగ సమస్యలు ఉపన్యాసాలు, మెజారిటీ తీర్మానాల ద్వారా పరిష్కరింపబడవు. బలప్రయోగమే అందుకు సరైన మార్గం"

అని ప్రకటించి బిస్మార్క్ తన "Blood & iron policy" ని ప్రవేశ పెట్టాడు.

పార్లమెంటు తో నిమిత్తం లేకుండా పన్నులు విధించి వసూలు చేశాడు. నిర్బంధ సైనిక విధానాన్ని ప్రవేశ పెట్టి భారీ సైన్యం తయారు చేశాడు. నియంతృత్వ పోకడలని ఉదారవాదులు విమర్శించినా బిస్మార్క్ వాటిని లెక్క చేయలేదు.

జర్మనీ ఏకీకరణ ప్రక్రియ

జర్మన్ భూభాగం లో చాలా ప్రాంతాలు డెన్మార్క్, ఆస్ట్రియా, ఫ్రాన్స్ ల నియంత్రణ లో ఉండడం వలన వాటిని యుద్ధం చేసి తరిమేయడం ఏకీకరణకు తప్పనిసరి.

ష్లెస్విగ్ - హోల్‌స్టీన్ ల ఆక్రమణ

పూర్తి గా జర్మన్ల తో నిండిన 'హోల్‌స్టీన్', జర్మన్లు-డేన్లు కలిసి ఉన్న 'ష్లెస్విగ్' లు 1815 వియన్నా కాంగ్రెస్ లో డెన్మార్క్ ఆధీనం లో ఉంచబడ్డాయి. 1852 లండన్ ఒప్పందం ఇవి డెన్మార్క్ ఆధీనం లో ఉంటాయి గాని డెన్మార్క్ వాటిని విలీనం చేసుకోరాదు అని నిర్ణయించింది. కాని దీన్ని ఉల్లంఘించి 1863 లో 9 వ క్రిస్టియన్ వాటిని డెన్మార్క్ లో విలీనం చేశాడు.

బిస్మార్క్ ఈ ఉల్లంఘన ని అవకాశం గా తీసుకున్నాడు. మొదట ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా ల నుంచి డెన్మార్క్ ను దౌత్యపరంగా ఒంటరి చేశాడు. ఆస్ట్రియా తో అంగీకారం కుదుర్చుకుని ఇరువురూ కలిసి డెన్మార్క్ ని ఓడించారు. ఆస్ట్రియా ఆక్రమిత ప్రాంతం లో వాటా ఆశించింది. బిస్మార్క్ ఆ వాటాల పంపకం విషయం లో ఆస్ట్రియా తో తగవు ఆశించాడు.

బిస్మార్క్ కోరుకున్నట్లే 1864 వియన్నా సంధి లో డెన్మార్క్ నుంచి జయించిన ప్రాంతాల పంపకం విషయం లో విభేదాలు చెలరేగాయి. బిస్మార్క్ దౌత్య యుక్తులు పూర్తి కావడం వల్ల తాత్కాలికంగా 1865 గాస్టీన్ ఒప్పందం చేసుకుని ష్లెస్విగ్ ని ప్రష్యా లో కలిపి హోల్‌స్టీన్ ను ఆస్ట్రియా కిచ్చాడు. ఈ ప్రాంతాల విషయం జర్మన్ డైట్ ముందుకి తేకూడదని పరస్పరం అంగీకరించుకున్నారు.

ఆస్ట్రో - ప్రష్యా యుద్ధం - 1866

హోల్‌స్టీన్ ప్రష్యన్ భూభాగం చే చుట్టుబడిన కారణం గా దాన్ని కూడా ప్రష్యా కే తీసుకుని తనకు సైలీషియా ఇవ్వాలని ఆస్ట్రియా కోరింది. బిస్మార్క్ దీన్ని తిరస్కరించాడు. కోపించిన ఆస్ట్రియా గాస్టీన్ (Gastein) ఒప్పందాన్ని ఉల్లంఘించి విషయాన్ని జర్మన్ డైట్ ముందుకి తీసుకెళ్లింది. ఈ ఉల్లంఘన బిస్మార్క్ కోరిక నెరవేర్చింది — ఆస్ట్రియా తో యుద్ధం!

బిస్మార్క్ తన దౌత్యనీతి తో ఆస్ట్రియా ని ఒంటరి చేసి ప్రష్యా పై యూరోపియన్ శక్తుల జోక్యాన్ని నివారించాడు.

1) రైన్ నదీ బెల్జియం లలో భూభాగ ఆశలు బహుమానంగా చూపి నెపోలియన్ III తటస్థత సంపాదించాడు — 1865 లో.

2) వెనీషియా పొందవచ్చుని చెప్పి ఇటలీ మద్దతు సంపాదించాడు

3) 1863 లో పోలిష్ తిరుగుబాటు ను అణచేందుకు జార్ కు సహాయం చేయగలనని చెప్పి ఇంతకు ముందే రష్యా సహృద్భావం సంపాదించాడు.

తర్వాత హోల్‌స్టీన్ లో ఆస్ట్రియన్ల ను వెళ్లగొట్టడం వంటి కవ్వింపు చర్యలు చేశాడు. ఆస్ట్రో-ప్రష్యన్ యుద్ధం ప్రజ్వరిల్లి 'ఏడు వారాల యుద్ధం' గా పేరు పొందింది. సడోవా (1866) వద్ద ఆస్ట్రియా ఓడి యుద్ధం ప్రేగ్ సంధి (1866) తో ముగిసింది. దీని ఫలితం గా

1) జర్మన్ రాజ్యాల నుంచి ఆస్ట్రియా వెళ్లగొట్టబడింది.

2) జర్మనిక్ కాన్ఫెడరేషన్ ఎత్తివేశారు.

3) ఇటలీ వెనీషియా ని ప్రష్యా హోల్‌స్టీన్ ని ఆక్రమించాయి.

4) ప్రష్యా చేసే ఎలాంటి జర్మన్ పునర్నిర్మాణాన్నైనా గుర్తించడానికి ఆస్ట్రియా అంగీకరించింది.

ఉత్తర జర్మన్ కాన్ఫెడరేషన్ ఏర్పాటు

ప్రేగ సంధి తర్వాత ప్రష్యా ఆధిపత్యం లో జర్మన్ రాజ్యాల కొత్త వ్యవస్థ బిస్మార్క్ ఏర్పాటు చేశాడు.

1) విరోధ భావాలు గల హానోవర్, నస్సౌ, హెస్ ఉత్తర రాజ్యాల్ని ప్లెబిసైట్లు తో పని లేకుండా బల ప్రదర్శన ద్వారా స్వాధీనం చేసుకొని ష్లెస్విగ్ - హోల్‌స్టీన్ లతో పాటు గా ప్రష్యా లో విలీనం చేశాడు.

2) మెయిన్ నది కి ఉత్తరంగా ఉన్న ఈ రాజ్యాలన్నింటినీ ప్రష్యా

రాజు నాయకత్వం లో "ఉత్తర జర్మన్ కాన్ఫెడరేషన్" గా ఏర్పడింది.

3) దక్షిణ రాష్ట్రాలు ~~వాటి ఇష్టానుసారం వ్యవహరించేందుకు వదిలి వేయబడ్డాయి.~~ ఇంకా కలవవలసి ఉంది.

ప్రష్యన్ సేనల మెరుపువేగంతో గెలిచిన గెలుపులు రాజ్యాంగబద్ధ పోరాటమన్న ప్రష్యన్ ఉదారవాదుల్ని ఆలోచింపచేయకుండా చావుదెబ్బ తీశాయి. విజయాల కారణంగా మిలిటరిజం ప్రజాబద్ధత పొందింది. బిస్మార్క్ "Blood and Iron policy" కి తిరుగులేకుండా పోయింది.

ఫ్రాంకో - ప్రష్యన్ యుద్ధం (1870 - 71)

దక్షిణ జర్మన్ రాష్ట్రాలు ఇంకా విలీనం కావాల్సి ఉంది. బిస్మార్క్ వాటి విషయం లో "Conciliation and Compromise policy" ని అవలంబించాడు. వాటికి ఆర్థిక, సైనిక సాయం అందించాడు. వాటి అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదు. క్రమంగా వాటి మద్దతు, సమాచారం సంపాదించుకున్నాడు. ఇక ఫ్రాన్సు తో యుద్ధమన్నది బిస్మార్క్ అన్నట్లు "lay in the logic of history". రెండు శతాబ్దాలకు పైగా విభజిత జర్మనీ అన్నది ఫ్రెంచి ప్రజల/నాయకుల ప్రథమ సూత్రం, అందువల్ల జర్మనీని విభజిత స్థితిలో ఉంచేందుకు వారు చేయగలిగినదంతా చేశారు. ఫ్రాన్సు తో యుద్ధం తప్పదని గుర్తించి దాన్ని ఒంటరి చేయడానికి బిస్మార్క్ యత్నించాడు.

1) క్రిమియన్ యుద్ధంలో ఫ్రాన్స్ రష్యాకి వ్యతిరేకంగా పోరాడింది, అందువల్ల బిస్మార్క్ కి రష్యా మద్దతు లభించింది.

2) ఆస్ట్రో - ప్రష్యన్ యుద్ధానంతరం ఆస్ట్రియా ని ఏమాత్రం అవమానించక జాగ్రత్తగా చూసినందున దాని మద్దతు కూడా బిస్మార్క్ దక్కించుకున్నాడు

3) రోమ్ లో పోప్ ని రక్షిస్తున్నది ఫ్రెంచి సేనలే... అందువల్ల రోమ్ ఆశ చూపి ఇటలీ ని తనవైపే ఉంచుకున్నాడు.

మరోవైపు ప్రష్యా సదోవా లో గెలవడం

ఫ్రాన్సు కు పెల్లుపర ఓటమి. ప్రజాభిమానం కోల్పోయిన నెపోలియన్ III తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు గానూ ఆస్ట్రో-ప్రష్యా యుద్ధమప్పుడు తటస్థంగా ఉన్నందుకు ప్రతిఫలంగా భూభాగాలు కోరాడు. ఆతని ప్రతిపాదనల్ని బిస్మార్క్ నిర్ద్వంద్వంగా తిరస్కరించాడు. ఫలితంగా ఫ్రెంచివారు తమ ప్రతిష్ఠని పునఃస్థాపించేందుకు, ప్రష్యన్లు జర్మనీ ఏకీకరణ పూర్తి చేయడానికి ఇలా ఇరువురూ యుద్ధం కోరుకున్నారు.

1868 లో స్పెయిన్ సింహాసనం ఖాళీ అయితే దాన్ని హోహెంజొలరన్ వంశస్థుడైన, జర్మన్ రాజు బంధువైన లియోపోల్డ్ కు ఆహ్వానించారు. కానీ నెపోలియన్ III లియోపోల్డ్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించాడు. ~~అంతటితో~~ ఆగక భవిష్యత్తులో జర్మన్ రాజు తన వారసులెవరినీ ఈ అభ్యర్థిత్వానికి పంపరాదని పంపనని వాగ్దానం కోరుతూ రాయబారి ని పంపాడు. ఈ సమయం లో 'ఎమ్స్' లో ఉన్న జర్మన్ రాజు రాయబార విషయాన్ని బిస్మార్క్ కు టెలిగ్రాం పంపాడు. బిస్మార్క్ 'ఎమ్స్ టెలిగ్రాం' ను జర్మన్ రాజు ఫ్రెంచి రాయబారి ని అవమానించినట్లు, మరోవైపు ఫ్రెంచి రాయబారి జర్మన్ రాజు ని అవమానించినట్లు అర్థం వచ్చేలా ప్రకటించాడు.

దాంతో ఫ్రాంకో-ప్రష్యా యుద్ధం (1870-71) ప్రజ్వరిల్లింది. తమ వారసత్వ శత్రువు ని ఎదుర్కొనేందుకు జర్మన్లలో జాతీయత వెల్లువెత్తింది. యుద్ధం జరుగుతుండగానే బిస్మార్క్ తెలివిగా దక్షిణ జర్మన్ రాజ్యాలతో ఒప్పందాలు చేసుకున్నాడు. ప్రష్యా లో చేరేలు కలిపేందుకు గానూ

1871 ఫ్రాంక్‌ఫర్ట్ సంధి తో యుద్ధం ముగిసింది. ప్రష్యా రాజు విలియం I "ఎంపెరర్ ఆఫ్ జర్మనీ" గా ప్రకటించుకున్నాడు.

ఈ విధంగా జర్మన్ కాలనీలను ని రచించింది నెపోలియన్ కాని జర్మన్ ఏకతల ని సాధించింది మాత్రం తన blood and iron policy ని ఎటు దౌత్యనీతి ని అనుసరించిన బిస్మార్క్.

* 1870 సెప్టెంబరు లో <u>సెడాన్</u> వద్ద ప్రష్యా ఫ్రాన్స్ ని సంపూర్ణం గా ఓడించింది.

Q: "It is one of the ironies of history that Napoleon was the creator of modern Germany." Discuss.

Ans: ఆధునిక జర్మనీ నిర్మాత/సృష్టికర్త నెపోలియన్ కావడమన్నది విధి వైపరీత్యం. నెపోలియన్ దీన్ని తన నిరంకుశాత్మక నాయకత్వం ద్వారా ప్రత్యక్షంగానూ, తన పాలన కి వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన వ్యతిరేకత ద్వారా పరోక్షంగానూ చేశాడు.

నెపోలియన్ 1804 లో ఫ్రాన్స్ చక్రవర్తి అయ్యాడు. 1805 లో నెపోలియన్ కి వ్యతిరేకంగా మూడవ యూరోపియన్ సంకీర్ణ మండలి ఏర్పడింది. దాన్ని ఛేదించేందుకు నెపోలియన్ మొదట ఆస్ట్రియాని ఓడించాడు, తర్వాత ప్రష్యా పై దాడి చేశాడు. 1806 లో "జెనా యుద్ధం" లో ప్రష్యన్ సేనల్ని నేలమట్టం కావించాడు. ఆస్ట్రియా, ప్రష్యాలని ఓడించడం లో జర్మన్ రాష్ట్రాలన్నీ అతని పాదాక్రాంతమయ్యాయి. నెపోలియన్ యుద్ధాలు జర్మనీ ఏకీకరణ పై అపార ప్రభావం చూపాయి...

1) నెపోలియన్ కి పవిత్ర రోమన్ సామ్రాజ్యం పై గౌరవం లేదు, అందుకే దాన్ని అంతం చేశాడు. 1806 లో దాని స్థానం లో ఫ్రాన్స్ మీద ఆధారపడి ఉండే కాన్ఫెడరేషన్ ఆఫ్ రైన్ ఏర్పాటు చేశాడు.

పవిత్ర రోమన్ సామ్రాజ్యం ఎంతో ప్రాచీనకాలం నుంచి ఉన్న రాజ్యం. దాన్ని అంతం చేయడం అది గతం తో శాశ్వతంగా తెగ తెంపులు చేసుకోవడం లాంటిది. కొత్త జర్మన్ రాజ్యం నూతన పునాదుల పై నిర్మించేందుకు ఇది

విలు కల్పించింది. ~~అంతేగాక~~ అన్నిటికీ మించి అభిప్రాయం లేని జర్మనీ ని దోచుకోవడానికి వీలు పడింది.

2) నెపోలియన్ జర్మనీ రాజ్య వ్యవస్థ ని ప్రాదేశిక పునః పంపకం ద్వారా పునర్నిర్మించాడు. అతడు స్వతంత్ర రాజ్యాలను 350 కి పైగా ఉన్న వాటిని 39 గా కుదించాడు. చిల్లర ప్రభుత్వాలను ఊడ్చేశాడు; హాంబర్గ్, ఫ్రాంక్‌ఫర్ట్, బ్రెమెన్, ల్యూబెక్ తప్ప మిగిలిన స్వేచ్ఛా నగరాల్ని రద్దు చేశాడు. ఈ విధంగా నెపోలియన్ జర్మన్ రాజకీయ పటాన్ని సరళీకరించి ఫెడరల్ యూనియన్ అవకాశాన్ని సిద్ధమయ్యేలా చేశాడు.

3) కాన్ఫెడరేషన్ ఆఫ్ రైన్ ను 16 రాష్ట్రాలతో ఏర్పాటు చేశాడు. నెపోలియనే దానికి "ప్రొటెక్టర్" గా వ్యవహరించాడు. ఈ చర్య వల్ల జర్మన్లలో ఫెడరేషన్ భావన కలిగింది.

4) విప్లవానంతర ఫ్రాన్స్ యొక్క సాంఘిక, రాజకీయ వ్యవస్థల్ని జర్మనీ లో ప్రవేశ పెట్టడం వల్ల కొత్త జర్మనీ ఆవిర్భావానికి ఆటంకాలుగా ఉన్న ఎన్నో మధ్యయుగ నియంత్రణాలు మాయమయ్యాయి.

5) జర్మనీ లో ఫ్రెంచి సేనలు ఉండడమన్నది జర్మనీ లోని అధికారుల్ని జర్మన్లను తీవ్ర అవమానానికి గురి చేసి వారిలో తామంతా ఏకమై విదేశీయుల్ని జర్మన గడ్డ మీద నుంచి తరిమేయాలనుకునేలా చేసి తద్వారా జర్మన జాతీయత వెల్లువెత్తేలా చేసింది.

నెపోలియన్ చర్యల ఫలితాలన్నింటిలో అతి ముఖ్యమైంది అతను అసలు ఊహించనిది - జాతీయతా భావం వృద్ధి చెందడం. యూరోప్ యొక్క పాలిత ప్రజానీకానికి "లిబరేటర్స్" అయిన నెపోలియన్ సేనలు ఫ్రెంచి విప్లవ భావాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావాల్ని వారితో పాటుగా వ్యాప్తి చేశారు. కానీ నెపోలియన్ రాను రాను మరింత సామ్రాజ్యవాది గా మారిపోతుండడం లో అతను "విముక్తి" చేసిన ప్రజలు తాము ఒక నియంత నుంచి మరో నియంత చేతుల్లోకి మారడం మాత్రమే జరిగిందని గుర్తించారు. విప్లవ ఛాంపియన్ గా చిత్రీకరించుకొనే ఒరవడి లో నెపోలియన్ జాతీయత, స్వేచ్ఛ భావాల బీజాల్ని నాటాడు, అవి అతని ఉనికికే ప్రమాదం తెచ్చాయి!

<u>జెనా యుద్ధం ప్రష్యా మీద చూపిన ప్రభావం :</u>

1806 లో జరిగిన జెనా యుద్ధం లో నెపోలియన్ ప్రష్యన్ సేనల్ని అవమానించాడు. ఈ సంఘటన ప్రష్యా రాజ్యం లో గణనీయమైన మార్పులకు దారితీసింది. ప్రష్యా రాజు ఫ్రెడరిక్ విలియం "ఎడిక్ట్ ఆఫ్ లిబరేషన్" ను ప్రవేశ పెట్టాడు. దాని ద్వారా క్రింది మార్పులు కలిగాయి.

1) ఈ ఎడిక్ట్ ప్రష్యా లో సెర్ఫడం, ఫ్యూడలిజం లను అంతం చేసింది
2) ప్రష్యా లో స్వేచ్ఛా వర్తకాన్ని ప్రవేశపెట్టే ప్రయత్నం జరిగింది
3) సైనిక సంస్కరణలు విరివిగా జరిగి ప్రష్యన్ సేనలు జాతీయ

సేనలు గా మార్చబడ్డాయి. విదేశీయులు సైన్యం నుండి తొలగించబడ్డారు. సైన్యాధికారుల్ని ప్రతిభాసామర్థ్యాల ఆధారంగా మాత్రమే ఎన్నుకునే పద్ధతి మొదలు పెట్టి హోదా (status) ఆధారంగా ఎన్నుకోవడానికి స్వస్తి చెప్పారు. పౌరులందరికీ సైనిక సేవకి పిలవడం జరిగింది.

జర్మనీ అంతటా జాతీయతా కెరటం ప్రజల్ని విముక్తి యుద్ధానికి ప్రేరేపించింది, ముఖ్యంగా ప్రష్యా పునరుజ్జీవనానికి గుర్తయ్యింది. 1807 నాటి "ప్రష్యన్ మాగ్నా కార్టా" సెర్ఫడం ను, అన్ని రకాల బలవంతపు సేవల్ని రద్దు చేసింది. వృత్తులకి క్లాస్ (Class) అడ్డంకుల్ని తొలగించింది. రైతులకి వారి భూములపై సహజమైన టైటిల్ ఇచ్చింది. ఇప్పుడు ప్రజలకి పోరాటం చేయడానికి ఏదో కొంత ఉంది. నెపోలియన్ ప్రష్యన్ సైన్యాన్ని 42,000 కి మాత్రమే పరిమితం చేసినప్పటికీ ప్రష్యన్లు ఒక సెట్ సైన్యానికి శిక్షణ ఇచ్చి వెంటనే దాన్ని పంపేసి మళ్లీ కొత్త వారిని శిక్షణకి పిలవడం చేసి 2,70,000 కి సైన్యాన్ని పెంచింది. ప్రష్యన్ మేధావులు విద్యని జాతీయతని ప్రచారం చేయడానికి మాధ్యమంగా వాడుకున్నారు. 1810 లో స్థాపించబడ్డ బెర్లిన్ విశ్వవిద్యాలయం బలమైన జాతీయోద్యమానికి కేంద్రం అయ్యింది.

"Q" "The unification of Germany was incidental, a by-product of the never ending pursuit of Prussian interests" Comment.

Ans: 1848 విప్లవ ప్రభావం లో ప్రష్యా రాజు ఫ్రెడరిక్ విలియం IV ప్రజలు కోరిన రాజ్యాంగాన్ని అంగీకరించాడు. వెంటనే జర్మన్ నాయకత్వాన్ని అంగీకరిస్తూ, ఇక మీదట ప్రష్యన్ ప్రయోజనాలే / ఆసక్తులే జర్మన్ ఆసక్తులని ప్రకటించాడు!

తర్వాత రాజైన విలియం I ప్రష్యన్ రాచరికం బలమైన centripetal శక్తి అని నమ్మకం కలవాడు. ప్రష్యన్ రాచరికం తర్వాత ఆనాటి ప్రష్యన్ నియంత్రణ లో జర్మన్ ఏకీకరణ మీద విశ్వాసం ఉంది.

బిస్మార్క్ ప్రష్యా సైనిక బలాన్ని బాగా వృద్ధి చేసిన తర్వాత జర్మనీకి కాన్ఫెడరేషన్ స్థానం లో ప్రష్యా నియంత్రిత ఉత్తర జర్మన్ కాన్ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని అనుకున్నాడు. ఆస్ట్రో - ప్రష్యా యుద్ధానంతరం ష్లెస్విగ్, హోల్‌స్టీన్, హనోవర్, ఫ్రాంక్‌ఫర్ట్, హెస్సె-నాసౌ లు ప్రష్యా చేతికొచ్చాయి. సాక్సనీ ఇంకా మెయిన్ నది కి ఉత్తరంగా ఉన్న ఇతర రాజ్యాలతో సమితి ఏర్పడగా కొత్త ఉత్తర జర్మన్ కాన్ఫెడరేషన్ ప్రష్యా ప్రెసిడెంట్ గా ఏర్పడింది. ఈ విధంగా ప్రష్యా విస్తీర్ణం పెరిగింది.

అయితే మొత్తం ఉన్న దక్షిణ జర్మన్ రాజ్యాలతో సహా మొత్తం జర్మనీయులందరి మీదా ప్రష్యా నాయకత్వం

విడిపోవాలంటే ఫ్రాన్స్ తో యుద్ధం అవసరమని బిస్మార్క్ భావించాడు.

రైన్ లాండ్ లో పరిహారాన్ని డిమాండు చేసి నెపోలియన్ III దక్షిణ జర్మన రాజ్యాలకు దూరమయ్యాడు. ఫ్రాన్సు ప్రష్యా కే గాక జర్మని స్వేచ్ఛకే విరోధి అని వారిప్పుడు భావించారు. నెపోలియన్ డిమాండ్లను తిరస్కరించటం ద్వారా బిస్మార్క్ ప్రష్యన్ జర్మన ప్రయోజనాల నిజమైన రక్షకుడు అని నిర్ధారించాడు. దాంతో దక్షిణా జర్మన రాజ్యాలు వేగిరమే వాటి బలగాల్ని ప్రష్యా నియంత్రణ లో ఉంచాయి. ఇలా యుద్ధావేశపు తప్పులతో జాతీయతా భావం యుద్ధానంతరం సంయుక్త జర్మన సామ్రాజ్య ఆవిర్భావానికి దారి తీసింది. ~~అయితే~~ బిస్మార్క్ కోరుకున్నది బహుశా జర్మన్ రాజ్యాలపై ప్రష్యా నాయకత్వమే గాని జాతీయ, ఇక్య జర్మనీ కాదేమో! ~~అందుకే~~ బిస్మార్క్ "మేం ప్రష్యన్లం, మేమింకా ప్రష్యన్లుగానే కొనసాగుతాం" అని 1873 నాటి రాజ్యాంగాన్ని తదనుగుణంగానే రూపొందించాడు.

~~అందుకే~~ కొందరు చరిత్రకారులు జర్మనీ ఏకీకరణ 'ఇన్సిడెంటల్' అని బిస్మార్క్ కి ప్రష్యా ప్రయోజనాల పట్ల గల నిరంతర తపన కి బై-ప్రొడక్ట్ అని ~~అంటారు~~. బిస్మార్క్ మొదటగా ప్రష్యన్ జాతీయ వాది, ప్రష్యా ప్రయోజనాల దృష్ట్యా ఉత్తర జర్మని మొత్తాన్ని ప్రష్యా డామినేట్ చేయాలని జర్మన వ్యవహారాల నుంచి ఆస్ట్రియా ని పారద్రోలాలని తలచాడు. డెన్మార్క్, ఆస్ట్రియా, ఫ్రాన్సు ల పట్ల ~~అతని~~ విధానం ప్రష్యన ప్రయోజనమనే పరమార్థం మీద ఆధార పడిందే! మిగిలినవన్నీ సూక్ష్మ వివరాలు,

పద్ధతి కి చెందినవే, అవి పరిస్థితుల వల్లా వాటిని అతను అర్థం చేసుకున్న తీరు మీదా ఆధారపడినట్టివే!

కాని మరొకటం కూడా గమనించాలి.

19 వ శతాబ్దం లో యూరోప్ లోని సంఘటనలు చాలామంది జర్మన్లు అందరు జర్మన్లు కలుసుండే ఒక్క దేశాన్ని కోరుకున్నారు. "Duetschland Deutschland uber alles" అన్న వారి జాతీయ నినాద అర్థమిదే! ఇటాలియన్ల చూపించిన ఉదాహరణ జర్మన్ల మీద గొప్ప ప్రభావం కలిగించింది. అదీగాక ఫ్రాన్స్, రష్యా ల మాదిరి పెద్ద రాజ్యం గా చిన్న చిన్న జర్మన్ రాజ్యాలన్నీ కలిసి ఏక జర్మన్ రాజ్యం గా అవతరిస్తే వాటి రక్షణ కు భద్రత చేకూరుతుంది.

అందువల్ల జర్మన్ ఏకీకరణ అన్నది కేవలం ప్రష్యా ప్రయోజనాల అన్వేషణ లో బై-ప్రొడక్ట్ అనేకన్నా బలీయమైన ప్రష్యా నాయకత్వం లో సాధించబడిన ఏకీకరణ ప్రక్రియ అనడం సమంజసం.

Q. "The comparision between Cavour's and Bismarck's achievements reveals striking points of resemblance and no less striking points of dissimilarity"

OR

Discuss the nature, problems, principles and methods that guided the national movements in Germany and Italy.

Ans: 19 వ శతాబ్దపు యూరోపియన్ చరిత్ర లో ఇటలీ, జర్మనీ ఏకీకరణాలు నాటి రాజకీయ, దౌత్య, సైనిక చరిత్ర లో కీలకమైనవి. ఇటలీలో విక్టర్ ఎమాన్యుయేల్ II, కౌంట్ కవూర్ జర్మనీ లో విలియం I, బిస్మార్క్ లు ప్రముఖ పాత్ర పోషించారు. ఈ ఉద్యమాలని జాగ్రత్తగా అధ్యయనం చేస్తే కొన్ని పోలికలు కొన్ని భేదాలు కన్పిస్తాయి.

పోలికలు

19 వ శతాబ్దం లో జర్మనీ చరిత్ర చూడడానికి ఇటలీ చరిత్ర మాదిరిగానే కన్పిస్తుంది.

1) ధ్యేయం

రెండు ఉద్యమాల్లోనూ ధ్యేయం ఒకటే. ఇటాలియన్లు, జర్మన్లు జాతీయ ఐక్యత సాధించాలనే కోరుకున్నారు.

2) అనైక్యత

రెండు దేశాల్లోనూ అనైక్యత రాజ్యమేలుతున్న దశ లోంచి బయటపడుతూ తమ ఏకీకరణోద్యమాల్ని ప్రారంభించారు.

3) ప్రేరణలు

రెండు ఉద్యమాలూ ఫ్రెంచి విప్లవం, నెపోలియన్ యుద్ధాలు, వియన్నా కాంగ్రెస్, 1830 మరియు 1848 ఫ్రెంచి విప్లవాల నుండి ప్రేరణ పొందాయి!

4) <u>ఉద్యమాల పథం</u>

ఇరువురూ 1848 లో విఫల యత్నం చేసిన వారే! చివరికి ఇరువురూ ఒకే సమయం లో ఆశయం సాధించారు. ఇరువురూ మిలిటరీ చర్యల ద్వారానే సాధించారు.

5) <u>ఒక రాజ్య నేతృత్వం</u>

రెండు జాతీయోద్యమాల్లోనూ చిక్కిన రాజ్యాలన్నింటికంటే బలంగా ఉన్న ఒక రాజ్యం నాయకత్వ పాత్ర వహించి ఉద్యమాన్ని ముందుకు నడిపించింది — ఇటలీ విషయం లో సార్డీనియా
జర్మనీ విషయం లో ప్రష్యా

6) <u>నాయకత్వం</u>

రెండు ఉద్యమాల్లోనూ ఆశయ సాధన కి ఆయా రాజులు, ప్రధాన మంత్రులు కీలక పాత్ర పోషించారు — పేర్లు...

7) <u>ఆస్ట్రియా అడ్డంకం</u>

రెండు సందర్భాల్లోనూ ఆస్ట్రియా పెద్ద అడ్డంకం అయ్యింది. ఇరువురూ తమ ఆశయాన్ని సాధించాలంటే ఆస్ట్రియా అడ్డంకి ని తొలగించడం తప్పనిసరి ప్రాథమిక అవసరం.

ఐతే ఈ పోలికలన్నీ పైపై అంశాలే! వాస్తవం లో ఎన్నో భేదాలు కూడా ఉన్నాయి. రెండు దేశాలూ ఎదుర్కొన్న సమస్యలు చాలా విభిన్నమైనవి ... ఫలితంగా వారు వాటిని పరిష్కరించడానికి వినియోగించిన సూత్రాలు, పద్ధతులు కూడా విభిన్నమైనవే!

1) <u>నాయకత్వ రాజ్యాల బలం</u>

ఇటలీ ఏకీకరణ కి నాయకత్వం వహించిన సార్డీనియా బలహీన రాజ్యం కాగా జర్మనీ ~~ఏకీకరణ~~ లో ప్రష్యా బలమైన రాజ్యం.

2) విలీనోద్యమాల ప్రవాహం

సార్డీనియా బలహీనత కవూర్ కార్యాన్ని చాలా క్లిష్టతరం చేసింది, అందువల్ల అతడు విదేశీ సహాయం కోరాడు.

బాహ్య

ప్రష్యా శక్తిమంతమైన రాజ్యం. అందువల్ల బిస్మార్క్ తన పథకాల్ని అమలులో పెట్టేందుకుగాను యూరోపియన్ శక్తుల తటస్థత కి మించి ఏమీ కోరుకోలేదు.

3) ఆస్ట్రియన్ సమస్య

ఇటలీ నుంచి ఆస్ట్రియాని పారద్రోలడం కవూర్ కు ఎలాంటి దౌత్యపర సమస్యలూ సృష్టించక పోవచ్చు.

కాని జర్మనీ తో ఆస్ట్రియా కి శతాబ్దాల అనుబంధం ఉంది, అందువల్ల అది అక్కడ బాగా పాతుకుపోయి ఉంది. అందువల్ల ఇటలీ నుంచి ఆస్ట్రియాని పారద్రోలడం కన్నా జర్మనీ నుంచి ఆస్ట్రియాని పారద్రోలడం యూరోప్ లో అధిక అలజడి కి దారితీస్తుంది. అందువల్ల బిస్మార్క్ దౌత్యపర ఇబ్బందులు కవూర్ దౌత్యపర ఇబ్బందుల కన్నా అధికమైనవి.

4) విదేశీ డామినేషన్

ఇటలీ విదేశీ శక్తుల చేత డామినేట్ చేయబడింది. ఆస్ట్రియా, పోప్, బోర్బన్లు, హాప్స్‌బర్గ్ రాజులు ఇటలీ వివిధ ప్రాంతాల్ని పాలిస్తున్నారు. అందువల్ల కవూర్ చాలా సమస్యలు ఎదుర్కొన్నాడు. అదిగాక సార్డీనియా ఆర్థికంగా చాలా బలహీనం.

ఆర్థ

ప్రష్యాది జర్మనీ లో ఆధిపత్య స్థానం, అది ఏ విదేశీ శక్తి చేతా డామినేట్ చేయబడి లేదు. జోల్వెరిన్ అనే కస్టమ్స్ యూనియన్ కేవలం ఆర్థిక యూనియన్ మాత్రమే కాక జర్మన్ల రాజకీయ యూనియన్ దిశగా ఆలోచించేందుకు ప్రేరేపించింది. ఇటలీ కన్నా జర్మనీ అధిక పారిశ్రామికీకరణ ని కలిగి ఉంది.

బిస్మార్క్ మరియు కవూర్

ఇరువురూ వారి కార్యాలన్ని ఎదుర్కొన్నడం లో పలు సమస్యలు ఎదుర్కొన్నారు. ఇరువురూ వారివారి ఆదర్శాలు, పద్ధతులు, సూత్రాలు లో కూడా బాగా విభిన్నతలు కలిగి ఉన్నారు - వారి అంతిమ ధ్యేయాల సాధన లో.

1) రాజకీయ ఆదర్శాలు

కవూర్ ఉదారవాది, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రేమించేవాడు.

బిస్మార్క్ నిరంకుశ, ప్రజాస్వామ్య వ్యతిరేక (రియాక్షనరీ) భావాలు కలవాడు. అతడు పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాడు.

2) ప్రజాభిప్రాయం పట్ల వారి దృక్పథం

కవూర్ ప్రజాభిప్రాయానికి తగిన ప్రాధాన్యత ఇచ్చాడు. ఇటలీ ఏకీకరణ లోని ప్రతి దశలనూ ఆచరణలో చేసే ముందు అతడు ప్లెబిసైట్ కి ప్రాధాన్యత ఇచ్చాడు.

బిస్మార్క్ బలప్రయోగాన్ని నమ్మాడు. ప్రజాభిప్రాయానికి అతని దృష్టిలో విలువ లేదు. అతడు "blood and iron" విధానం లో నమ్మకం కలవాడు. జర్మనీ ఏకీకరణ ప్రతిదశలోనూ అతడు ప్రజాభిప్రాయం మీద కన్నా బలప్రయోగం మీదనే ఆధారపడ్డాడు. అందుకనే

"ఇటాలియన్ ఏకీకరణ ఒక వాస్తవం కాగా
జర్మన్ ఏకీకరణ కేవలం రొమాన్సు"

3) ఏకీకరణ పై దృక్పథం

కవూర్ మొదట ఇటాలియన్ తర్వాత సార్డీనియన్. అందువల్ల అతడు సార్డీనియాని ఇటలీ లో కలిపేందుకు సిద్ధపడ్డాడు.

బిస్మార్క్ తొలుత ప్రష్యన తర్వాత జర్మన్. అతడు ప్రష్యా ని జర్మనీ లో కలిపేందుకు సిద్ధంగా లేడు. అతడు జర్మన్ రాజులందర్నీ జర్మన ప్రజలందర్నీ ప్రష్యా ఛత్రం క్రింది కి తెచ్చాడు. అతడు అఖిల-ప్రష్యన తత్త్వం లో నమ్మకం గలవాడు. అతడు నిరంతరం ప్రష్యా ని మొత్తం జర్మన్ రాజ్యం అంతటికి నాయకుని గా చేయ యత్నించాడు. అతడు ప్రష్యనీకరణాని నమ్మేడే గాని జర్మనీకరణా ను కాదు.

ఇతరుల సాయం

4) కవూర్ మాజినీ, గారిబాల్డీ ల కృషి వల్ల బాగా లాభపడ్డాడు. కవూర్ 'నవ ఇటలీ' ని చాలా వరకూ ఇతరులు త్రవ్విన రాళ్లతో నిర్మించాడు.

బిస్మార్క్ కు అలాంటి అవకాశం లేదు, ఒక్క జర్మన కొద్దిమంది ఉద్యమం చేసిన కృషి తప్ప. బిస్మార్క్ ఏ సాయమూ లేకుండా స్వయంగా కష్టపడ్డాడు. అందుకే ప్రొ. సీమన్

"బిస్మార్క్ కు కల్లాబొరేటర్లు ఎవరూ లేరు; కేవలం ఏజెంట్లు, ఇష్టం ఉన్న, ఇష్టం లేని అనుచరులు మాత్రమే ఉన్నారు. అతను కృషి చేసి విజయం సాధించిన విషయాల్లో యూరోప్ లో ఆధ్యాత్మిక (spiritual), నైతిక మూలాలు ఏమీ లేవు."

రాజు సాయం

5) బిస్మార్క్ తన పథకాలని అమలు చేయడం కోసం రాజు ఆమోదాన్ని సంపాదించడం లో కవూర్ కన్నా చాలా ఎక్కువ గా కష్టపడ్డాడు. మరోవైపు విక్టర్ ఎమ్మాన్యుయల్ II కవూర్ కి తిరుగులేని మద్దతు అందించాడు.

6) సూత్రాలు, పద్ధతులు

బిస్మార్క్ అనుసరించిన సూత్రాలు, పద్ధతులు

సాంసారాత్మకమైనవి, కేవలం బలప్రయోగం చేత నడుపబడినవి, అథారిటేటివ్ గా ఉండేవి. (x)

కవూర్ పద్ధతులు మంచివా, మానవత్వం నిండినవై మందంగా ఉండి బలప్రయోగం వాడకం అంతగా లేనివి.

మొత్తం మీద బిస్మార్క్, కవూర్ లు ఇరువురూ గొప్ప దౌత్యవేత్తలు, వారి వారి దేశాల ఏకీకరణ సాధించడం లో చిరస్మరణీయమైన పాత్ర పోషించి తద్వారా చరిత్ర లో అమర శాశ్వత కీర్తి సంపాదించుకున్నారు.



సమాఖ్యత్వ రాష్ట్రాల బలం

పీడ్మాంట్ ఇటలీ లోని అనేక చిన్న చిన్న రాజ్యాలలో ఒకటి మాత్రమే. దాన్ని ఏకీకరణోద్యమానికి నాయకత్వం వహించేస్థాయి కి తీసుకువెళ్ళడానికి కవూర్ చాలా చాలా కష్టపడ్డాడు. కాని ప్రష్యా జర్మనీ లో ముందు నుంచే ఆధిక్య స్థానం లో ఉంది. జాల్వెరిన ద్వారా దాని ఆర్థిక నాయకత్వం ఇతర రాజ్యాలు నాయకత్వాన్ని అంగీకరించేలా చేయగలిగింది.

ఇటలీ కన్నా జర్మనీ కి అధిక ప్రాబల్యం ఉంది. త్రోసివేయాల్సిన విదేశీ పాలన ఏదీ లేదు, ఐక్యత సాధించే మార్గం లో పోప్ సృష్టించే ఆటంకాలు లేవు.

స్థానికవాదం

ఇటలీ లో ఉండే స్థానికవాదం (particularism) కన్నా జర్మనీ లో ఉండే స్థానికవాదం చాలా బలీయమైంది, దీన్ని ఎదుర్కోవడం లో అందువల్ల కవూర్ కన్నా బిస్మార్క్ ఎక్కువ కష్టపడాలి. బిస్మార్క్ ప్రజాభిప్రాయాని కి విరుద్ధంగా ఉత్తేజిత జాతి పై బలప్రయోగం ద్వారా బలవంతంగా ఐక్యత ని కుదిర్చాడు / కుదర్చాల్సి వచ్చింది. కాని

కవూర్ ఇటాలియన్లు మనస్ఫూర్తిగా కోరుకున్న దానికి ఆచరణాత్మక 65
రూపమిచ్చాడు అంటే!

కవూర్ పీడ్మాంట్ యొక్క ఉదారవాదం, విజ్ఞానం (enlightenment) లాంటి ఇతర ఇటాలియన్ శక్తుల్ని ఆకర్షించాలని ప్రయత్నించాడు. కాని బిస్మార్క్ "జర్మనీ ప్రష్యా యొక్క ఉదారవాదం, వైపు చూడడం లేదు దాని బలగం కోసం చూస్తున్నారు" అని చెప్పాడు.

⊗ బిస్మార్క్ విజయాలు, క్రమంగా కేవలం విదేశీ శక్తుల్ని ఓడించడం ద్వారా మాత్రమే కాకుండా జర్మనీ లోని ఉదార, ప్రజాస్వామ్య శక్తుల్ని ఓడించడం కూడా చేశాడు.

"Q" German Empire was created more by "coal and iron" than by "blood and iron." Comment.

Ans: రాజకీయంగా జర్మనీ ఏకీకరణ ఏ రాజ్య నేతృత్వం లో దౌత్యనీతి, యుద్ధం (మాకియవెల్లి పద్ధతి) ల పై ఆధారపడింది. అప్పటి దౌత్యవేత్త ఆయిన బిస్మార్క్ లన "blood and iron" (బల ప్రయోగం) విధానాన్ని ప్రష్యా రాజు విలియం I సహకారం తో విజయవంతంగా అసలు జర్మనీ ఏకీకరణ సాధించాడు. అయితే జర్మనీ ఏకీకరణ కి పునాది గా నిల్చిన శక్తులు, కారణాలు నెపోలియన్ యుగానంతరం తర్వాత జర్మనీ ఆర్థిక వ్యవస్థ వేగం గా వృద్ధి చెందడం లో ఉన్నాయి.

1815 వియన్నా కాంగ్రెస్ బొగ్గు, ఇనుము విరివిగా లభించే రైన్‌లాండ్ ని ప్రష్యా కివ్వడం తో సహజ వనరులు లేని వ్యవసాయ స్థాయి నుంచి మధ్య, పశ్చిమ యూరోప్ లో అత్యధిక వనరులు గల రాజ్యం గా ప్రష్యా ఎదిగింది.

1840 లలో సంపద వ్యవసాయం నుంచి ఉత్పత్తి రంగానికి, గ్రామాల నుంచి నగరాలకి, అరిస్టోక్రసీ నుంచి బూర్జువాలకి ప్రవహించసాగింది. ఈ మార్పు రాజకీయంగా కూడా ప్రభావం చూపింది. 1849 కు నాటికి లిబరల్స్ స్థానభ్రంశం పొంది విలియం I, బిస్మార్క్ లు ప్రాతినిధ్యం వహించిన సనాతనవాదులు ప్రాబల్యం పొంది ఏకీకరణ దిశ గా అడుగులు వేశారు.

రైల్వేలు జర్మనీ లని మారుమూల ప్రాంతాల్ని బాగా దగ్గరగా చేర్చాయి. జొల్వెరిన్ జర్మనీ సమైక్యత,

సాంఘికస్థాయిలో అడ్డంగా ఉన్న కృత్రిమ ఆటంకాల్ని తొలగిస్తే రైల్వేలు సమాజ ఆటంకాల్ని తొలగించాయి. 1850 తర్వాత రైల్వేలు జర్మన ఆర్థికవ్యవస్థ వేగంగా వ్యాప్తి చెందడానికి దోహదం చేయడమే గాక తద్వారా జర్మన రాజకీయ ఐక్యతకి మార్గం సుగమం చేశాయి.

భారీ ఫిరంగులు, ఆయుధాలు కూడా ప్రష్యా తయారు చేయగలిగింది. ఈ పారిశ్రామికీకరణ లేకపోతే జర్మన జాతీయుల బలహీన శక్తిగా (weaker force) ఉండేది.

1818 లో ప్రష్యా ప్రారంభించిన జాల్వెరిన్ కొత్త టారిఫ్ నిర్మాణం ప్రవేశ పెట్టింది. ఇది అన్ని అంతర్గత కష్టమ్సు లను రద్దు చేసి ప్రష్యా భూభాగమంతా స్వేచ్ఛా వ్యాపారం ప్రవేశ పెట్టింది. 1834 లో బవేరియా, వర్టెంబర్గ్, సాక్సనీ లు కూడా జాల్వెరిన్ లో చేరడం తో ఈ వ్యవస్థ మొత్తం జర్మనీ అంతా విస్తరించింది.

జాల్వెరిన్ ఫలితంగా ఆస్ట్రియా మినహాయించి తక్కిన జర్మన ప్రాంతాలన్నీ ఒకే ఆర్థిక నిర్మాణం అయ్యాయి. ఆర్థిక ప్రయోజనాలాశించిన వర్గం వారు జాతీయతా భావాన్ని పెంచిరి. జర్మనీ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, స్టీల్ బారన్స్, గనుల యజమానులు, రైల్వే నిర్మాతలు మొ॥ వారు చట్టాలు, పన్నులు, తపాలా సేవలు, కరెన్సీ, తూనికలు - కొలతలు మొ॥ వాటిలో ఏకరూపత ని కోరుకున్నారు... ఇది రాజకీయ ఐక్యత కి దారి తీస్తుంది. విదేశీ ప్రాంతాల్లో వారు మద్దతుని రక్షణ ని కోరుకున్నారు, ఇది బలమైన కేంద్ర ప్రభుత్వం మాత్రమే అందించగలదు.

జాల్వెరిన్ జర్మన రాష్ట్రాలు, ప్రజలు ఆస్ట్రియా లేకుండానే సహకరించుకునేలా చేసింది, అది వారికి ప్రష్యన్ నాయకత్వం వల్ల ప్రయోజనాలు నేర్పింది. జాతీయ ప్రభుత్వాన్ని ప్రష్యన్ నాయకత్వం లో ప్రష్యన్ పద్ధతి లో ఏర్పాటు చేసుకొనేందుకు వారిని ప్రేరేపించింది.

ప్రష్యా యొక్క తీరాల సైన్యం, గట్టి గట్టి ఆయుధాలు,
వేగవంతమైన సైనిక కదలికలూ ఇవన్నీ కూడా ప్రష్యన్ పారిశ్రామికీకరణ
మరియు ట్రాన్స్‌పోర్ట్ (ముఖ్యంగా రైల్వేలు) వల్లన ఫలితాలే...
అందువల్లనే జాతీయ ఉద్యమం.. జర్మనీ ఏకీకరణ అనేది
"blood and iron" వల్ల కంటే "Coal and iron" వల్లే
ఎక్కువగా జరిగిందని అంటూ ఉంటారు.

[* ఆధునిక కాలం లో బొగ్గు, ఇనుము అనేవి ఒక దేశ ఆర్థిక శక్తి
& పర్యాయపదం గా వాడబడేవి.]

Q4 What were the obstacles to Italian unification till 1852?

Ans: 1) ఇటలీ <u>విదేశీ ఆధిపత్యం క్రింద</u> ఉంది. లాంబార్డ్స్, వెనీషియాలు ప్రత్యక్షంగా ఆస్ట్రియా పాలన లో ఉన్నాయి. ఆస్ట్రియన్ జన్మ గల రాజవంశాల చేత టస్కనీ, మొడెనా, పార్మా లు పాలించబడేవి. దక్షిణాన నేపిల్స్, సిసిలీ లను బోర్బన్ వంశస్థులు పాలించేవారు.

2) <u>పాపసి (papacy) భౌతిక అధికారం</u> ఇటలీ ఏకీకరణ కు అతిపెద్ద అవరోధం, ఇది ఇటలీని రెండు గా చీలుస్తుంది. లాంబార్డ్ దురాక్రమణ కు వ్యతిరేకం గా చర్చి రాజ్యాలను గ్రెగరీ I సృష్టించాడు. అతని వారసులు దాన్ని స్థిరపరచి విస్తరించారు. శతాబ్దాలలో ఇటాలియన్ల కోసం గ్రెగరీ చెప్పిన ఆయుధం వారి ప్రయోజనాల్ని దెబ్బతీసేది గా మారింది. పాపల్ రాజ్యాలలో విభజితమైన ప్రాంతాలను ఇటలీని ఏకం చేయడం కష్టం. అంతగా గల పాపసీ నుంచి మొత్తం ఆధ్యాత్మిక అధికారం ~~అంటే~~ భూమిని సంపాదించాలనే కోరికే !

3) ఇటలీ ప్రజలు ఇంకా పూర్తిగా జాతీయ చైతన్యాన్ని పొందలేదు. ఇటలీ లో ప్రతి ప్రాంతం దాని సొంత సంప్రదాయాలు కలిగి ఉంది, ఇది జాతీయతా వృద్ధి ని ఆటంక పరిచే పరస్పర అసూయ లకు దారి తీయ గలదు. <u>మెటర్నిక్</u>

"ఇటలీ లో ప్రావిన్సుల కు వ్యతిరేకంగా ప్రావిన్సులు, పట్టణాలకు వ్యతిరేకంగా పట్టణాలు, కుటుంబాలకు వ్యతిరేకంగా కుటుంబాలు, మనుషుల కు వ్యతిరేకంగా మనుషులు ఉంటారు"

అని ఎగతాళి చేశాడు.

4) ఇటలీ ఏకీకరణ సాధించడం కోసం ఏ మార్గం అవలంబించా-లన్న దానిపై ఇటాలియన్ల లో ఏకాభిప్రాయం లేదు.

1) రిపబ్లికన్ - మాజిని
2) సవాయ్ వంశ నేతృత్వం - రాచరికవాదులు
3) ఫెడరలిజం - పోప్ నేతృత్వం లో

5) ఇటలీ ఏకీకరణ కు విదేశీ సహాయం తప్పనిసరి అవసరమన్న విషయాన్ని గుర్తించక పోవడం.

Q. The unification of Italy and that of Germany constituted a contrast in respect of the ways they were effected and the impact they left on later international politics. Elucidate.

Ans: impact

ఏకీకరణల అనంతరం ఇటలీ పీడ్మాంట్ ను పోషించుకుంది, మరోవైపు ప్రష్యా జర్మనీ ని పోషించుకుంది.

ఏకీకరణ అనంతరం జర్మనీ యూరోప్ ఖండం లో బిస్మార్క్ మార్గదర్శకత్వం లో తిరుగులేని శక్తిగా చెలామణి అయింది. ఈ శక్తికి కారణం జర్మనీ సైనిక బలాన్ని ప్రదర్శించడం కాదు, 1890 లో అధికారం కోల్పోయే ముందు వరకూ యూరోప్ లో శాంతి ప్రపంచం లో కాని ఎదురులేని పొత్తుల ప్రదర్శించక బిస్మార్క్ చాణక్యమే అసలు కారణం. రెండు దశాబ్దాలకు పైగా బిస్మార్క్ మార్గదర్శకత్వం పొందగలగడం జర్మనీ అదృష్టం.

జర్మనీ తన ఏకీకరణ అనంతరం ఉచ్ఛస్థితి గా ఇటలీ ~~అంతర్జాతీయ~~ వ్యవహారాల్లో డామినెంట్ పాత్ర పోషించలేకపోయింది. ఇక్కడ ఇటలీ నిర్మాత కవూర్

ఏకీకరణ సంపూర్ణం గా ముగియక మునుపే మరణించాడు. కవూర్ అంతర్జాతీయ ప్రస్థానంలో వ్యవహరించగల తన ఏకీకరణ నిర్మాత విజ్ఞు సేవల్ని ఇటలీ కోల్పోయింది.

బిస్మార్క్ ఏర్పాటు చేసిన జర్మన్ సామ్రాజ్యం శక్తి మీద ఆధారపడింది, 19 వ శతాబ్దం చివరి కాలం లో అంతర్జాతీయ రాజకీయాలలో ఈ దిగ్గజ శక్తి అత్యున్నత (arbiter) గా పనిచేసింది. కైజర్ అతని సహచరులు అతని వారసులు స్వేచ్ఛా వ్యవస్థల ని విశ్వసించారు. ఇటలీ లోని పార్లమెంటరీ వ్యవస్థ బలహీన / మరీ విపరీతం గా పెరిగిన పార్టీల సంఖ్య వల్ల బలహీనపడి పోయింది. ఫలితం గా అంతర్జాతీయ రాజకీయాలలో ఇటలీ డామినెంట్ పాత్ర పోషించలేక పోయింది.

Y. D. Mishra

1. "Count Cavour is a cross b'n Sir Robert Peel and Machievelli"
(Gattina)

2. "A bar of iron painted like a reed (Cavour)"
(Do la Riva)

3. "Pale ghost of Machievelli (Cavour)"
(Mazzini)

4. "We have Austria in a cleft stick and she cannot get out of it without firing a cannon"
[Cavour]

✓ (5) "In this sense, it could be argued that Italy completed herself."

(ans:) మొదట్లో కవూర్ అనుకున్నట్లు "విస్తరించబడ్డ పీడ్మాంట్" అనే ధ్యేయం లో ఊహించకుండా పరిస్థితుల ప్రభావం తో ద్వీపకల్పమంతా ఇప్పుడు సంపూర్ణ ఇటలీ ఏకీకరణ సాధ్యపడింది. అడుగడుగునా ప్రజా తిరుగుబాట్లే ఆస్ట్రియా తో యుద్ధానంతరం ఏకీకరణ ని ముందుకు నడిపింది. సాంఘటనలు వాటిని అర్థవంతం చేశారంటే.

1850 లలో కవూర్ మొత్తం ద్వీపకల్ప ఏకీకరణ సాధ్యం కాదని, కోరదగినది కూడా కాదని తలచినాడు. లాంబార్డీ, వెనీషియా లు చేరి ఉండే "విస్తృత పీడ్మాంట్" మాత్రమే తొలుత అతని ధ్యేయం. ఇందుకొరకే క్రిమియా యుద్ధం లో చేరి యుద్ధానంతరం ఫ్రాన్స్ సహాయం సంపాదించాడు. పీడ్మాంట్ ఒంటరి గా ఆస్ట్రియాని ఎదుర్కోలేదని గుర్తించి ఫ్రాన్స్ సాయం లో దాన్ని ఓడించాడు. కాని ఫ్రాన్స్ అర్ధాంతరం గా సాయం నిలిపి వేయడం లో లాంబార్డీ మాత్రమే దక్కింది, వెనీషియా చిక్కలేదు. కవూర్ రాజీనామా గురించి రాయండి..

లాంబార్డీ విలీన వార్త వినగానే మధ్య ఇటలీ రాష్ట్రాలైన టస్కనీ, పార్మా, మోడెనా లలో ప్రజలు తిరుగుబాట్లు చేసి పీడ్మాంట్ లో విలీనం కోరారు. ఇది సాంఘనలు ఎవరూ ఊహించలేదని. ఇటాలియన్ సామాన్య ప్రజలే ఇష్టా పూర్వకం గా చేసినవి. ఎమాన్యుయల్ II లాంఛనాలు ప్రభుత్వాల్ని ఏర్పర్చినాడు. వీటి విలీనాని కి ఇంగ్లాండు బహిరంగ మద్దతు

పరిశీలించింది. కాని ఫ్రాన్స్ విలీనానికి సుముఖంగా లేదు. ఈ దశలో కవూర్ నీస్, సెవాయ్ లను ఫ్రాన్స్ కిచ్చి విలీనానికి అంగీకారం సంపాదించాడు. మధ్య రాజ్యాలని ప్లెబిసైట్లు భారీ మెజారిటీ తో విలీనం కోరి ఇటలీ లో చేరాయి.

మధ్యరాజ్యాల విలీనం దక్షిణా రాజ్యాలలో చైతన్యం కలిగించింది. సిసిలీ ప్రజలు తిరుగుబాటు చేయ నిశ్చయించుకొని గారిబాల్డి సాయం కోరారు. సిసిలీయన్లే తిరుగుబాటు ఆరంభించాలని, ఎమాన్యువల్ II పేరుమీద జరపాలని షరతులు పెట్టి గారిబాల్డి వారికి సైన్య సాయం, నాయకత్వం ~~అందించాడు~~. కవూర్ ఈ తిరుగుబాట్లు వ రహస్య మద్దతు ఇచ్చాడు. ~~అయితే~~ గారిబాల్డీ సిసిలీ తర్వాత నేపిల్స్ కూడా జయించాడు. మొత్తం దక్షిణా ఇటలీ గారిబాల్డీ నియంత్రణలో ఉండడం ఇటాలియన్ ఉద్యమ జాతీయ, రాచరిక లక్షణాల్ని దెబ్బతీస్తుందని కవూర్ భయపడ్డాడు. గారిబాల్డీ తిరుగులేని ప్రజా మద్దతు తో రోమ్ వైపు కదలడం కవూర్ ని కలవర పరిచింది. గారిబాల్డీ ని నిలువరించేందుకు గాను ఎమాన్యువల్ II తానే ముందుగా వెళ్లి పాపల్ రాజ్యాల్ని జయించాడు. జయించిన ఆ పాపల్ రాజ్యాలనూ సిసిలీ, నేపిల్స్ లనూ ఒకేసారి ప్లెబిసైట్లు జరపగా పీడ్మాంట్ లో విలీనానికి భారీ మెజారిటీ లభించింది. గారిబాల్డీ ఇక సిసిలీ, నేపిల్స్ లను ఎమాన్యువల్ II కి ఇచ్చివేశాడు. దాంతో రోమ్, వెనీషియా తప్ప మొత్తం ద్వీపకల్పమంతా ఏకీకరణ పొందింది.

ఇదంతా గమనించినప్పుడు ఇటలీ ఏకీకరణ ఇటలీ తానే చేసుకున్నది అనడం సమంజసమని అనిపిస్తుంది.

కవూర్ మీద

కవూర్ పాత్ర పూర్తిగా భిన్నపరమైంది, అతని ప్రాథమిక ధ్యేయం పీడ్మాంట్ కు మరింత భూభాగాన్ని సంపాదించడం – ఉత్తర ఇటలీ నుంచి ఆస్ట్రియన్లను పారద్రోలడం ద్వారా. బిస్మార్క్ మాదిరిగా తన ఆశయాన్ని నెరవేర్చుకునేందుకు కవూర్ అపూర్వమైన నిబద్ధత్వాన్ని చూపాడు. తన వాస్తవ దృక్పథం కి భిన్నమైన మార్గాన్ని అవలంబించడం, పరిస్థితుల కి తగినట్లుగా మెలగడం కవూర్ చేయగలడు. అందుకే టేలర్ అతన్ని "మొక్క మాదిరిగా వంగ వేయబడ్డ ఇనుప కడ్డీ" అని అభివర్ణించాడు. పోల్చినట్లు అతని ప్రత్యేకత ని గుర్తించడానికి మాజినీ "మాకియవెల్లీ యొక్క pale అనుకరణ" అన్నాడు. దీన్ని నిరూపించేందుకు రెండు ఉదాహరణలు

1) 1859 లో ఆస్ట్రియా తో యుద్ధాన్ని రెచ్చగొట్టడం

ఉత్తర ఇటలీ నుంచి ఆస్ట్రియన్లని తరిమేయాలంటే ఫ్రాన్సు సాయం అవసరమని కవూర్ సరిగానే అంచనా వేశాడు. ~~అయితే~~ నెపోలియన్ III ఆస్ట్రియా దురాక్రమణదారు అయితేనే సాయం చేస్తానన్నాడు (1858 Piombieres సంధి ప్రకారం). కవూర్ ఆస్ట్రియా ని రెచ్చగొట్టేందుకు యూరోపియన్ కాంగ్రెస్ లో పీడ్మాంటుకు సభ్యత్వం ఇచ్చేలా అయితేనే మేం నిస్సైనికీకరణ చేస్తామని అన్నాడు. ఆస్ట్రియా వెంటనే పీడ్మాంట్ బేషరతుగా నిస్సైనికీకరణ చేయాలని అల్టిమేటం ఇచ్చింది. దాన్ని తిరస్కరిస్తే తదు

రెండవ యుద్ధం వచ్చేస్తుంది... తాను వేసిన పాచిక పారిందన్న ఆనందం లో కవూర్ "ఆస్ట్రియా చలిన కర్ర లో ఉంది తాను అందులోంచి ఫిరంగి మోగించకుండా బయటకు పడలేదు," అని అన్నాడు. ఆస్ట్రియా యుద్ధం చేయక తప్పదన్న విషయాన్ని ఇలా చెప్పాడు.

2) 1860 లో పాపల్ రాజ్యాల పై దండయాత్ర

వాస్తవంగా గారిబాల్డీ రోమ్ చేరకుండా నిరోధించేందుకు చేశాడు. అయితే చూడ్డానికి మరో మంచి సాకు చూపాడు. Marches నేపుల్స్ పోప్ నియమించిన విదేశీ సేనల అరాచకాల వల్ల & స్థానికంగా తిరుగుబాటు చేయమని రక్షణ కోసం పీడ్మాంట్ ను అప్పీలు చేయమని రహస్యంగా ప్రోత్సహించాడు. విదేశీయుల్ని తొలగించే విషయమై పీడ్మాంట్ ఇచ్చిన అల్టిమేటం పై Papacy పాపసీ ప్రతిస్పందించక పోవడం లో కవూర్ రోమ్ పరిసర ప్రాంతాన్ని మినహా తక్కిన ప్రాంతాలని ఆక్రమించేందుకు సేనల్ని పంపాడు.

రాజకీయ వాస్తవవాది గా బిస్మార్క్

1) నిర్దిష్ట రాజకీయ ఆశయాల ని సాధించేందుకు మాత్రమే యుద్ధాన్ని పరిమితం చేయడం :

క్లాసెవిట్జ్ "మన కోరిక ని నెరవేర్చేందుకు ఎదుటివారి ని బలవంతం పెట్టేందుకు చేసే హింసాత్మక చర్య యుద్ధం" అన్నాడు. యుద్ధాలు కేవలం విజయ తృష్ణ తీర్చేందుకు జరగవు, ఏదో ఒక ప్రయోజనం కోసమే అవి జరుగుతుంటాయి. ఆ ప్రయోజనం నెరవేరగానే యుద్ధం ఆగిపోతుంది. ప్రష్యా ఆస్ట్రియా తో యుద్ధం చేసింది ఆస్ట్రియన్ సామ్రాజ్యాన్ని కూలదోయడానికో ఆస్ట్రియా భూభాగాన్ని పొందడానికో కాదు, జర్మన్ వ్యవహారాలలో ఆస్ట్రియన్ ప్రభావాన్ని తొలగించడం మాత్రమే ఆ యుద్ధ లక్ష్యం. ఆస్ట్రియా తో యుద్ధం 7 వారాలు మాత్రమే సాగింది ఎందుకంటే ఆ పరిమిత లక్ష్యాన్ని సాధించేందుకు ఆ చిన్న కాలపు యుద్ధం చాలు. కూడా యుద్ధాలూ జర్మన్ ఏకీకరణ కోసం చేసినవే, ఒకసారి అది సాధించగానే ఇక 1871 తర్వాత బిస్మార్క్ యుద్ధాలు చేయలేదు. ప్రష్యా గతం లో నెపోలియన్ మాదిరిగానే రాబోయే కాలంలో హిట్లర్ మాదిరి గానో ఆక్రమణ కార్యక్రమం చేపట్టలేదు. ఆధునిక పదజాలం లో చెబితే బిస్మార్క్ "war termination" పథాన్ని కలిగి ఉన్నాడు. పెరల్ హార్బర్ మీద జపనీయుల దాడి మాదిరి గా కాక బిస్మార్క్ కు ఆరంభ రాజ చర్యల కన్నా మించి సుదీర్ఘ యుద్ధ ప్రణాళిక ఉంది. ~~అలాంటి~~ విధానం లో యుద్ధం అంతర్భాగం అది సమన్వయం (coherent) కలిగింది, అంతేగాని rash, desperate చర్య మాత్రం కాదు.

దౌత్యనీతి

యుద్ధానికి కూడా దౌత్య సంసిద్ధత ఎంతో అవసరమని బిస్మార్క్ గుర్తించాడు. యుద్ధాన్ని ఆరంభించేముందు శత్రువుని ఒంటరి చేసేవాడు. ఓడిన రాజ్యాన్ని శాశ్వత శత్రువుగా చూడకుండా జాగ్రత్త పడ్డాడు. ఏడు వారాల యుద్ధానంతరం ఆస్ట్రియాను ఉదారంగా చూడడం బిస్మార్క్ సహజస్వభావం వల్ల కాదు, త్వరలో జరగబోయే ఫ్రాంకో-ప్రష్యా యుద్ధంలో దాన్ని తటస్థంగా ఉంచేందుకే!

రాజ్య ప్రయోజనం

కూటమి సభ్యుల్ని ఎంచుకునేందుకు బిస్మార్క్ కు ప్రేరణ ఆదర్శాలో సెంటిమెంటో కాదు, కేవలం రాజ్యప్రయోజనం మాత్రమే... ఒకసారి ఆయన ఇటాలియన్ జాతీయవాదుల కోసం మద్దతుగా ఫ్రాన్స్ లో చేరడానికి తిరస్కరించాడు. బిస్మార్క్ సనాతనవాది కాబట్టి సనాతనవాదులు జాతీయతని వ్యతిరేకిస్తారు కాబట్టి బిస్మార్క్ తిరస్కరించడం సహజమే అనుకోవచ్చు... కానీ బిస్మార్క్ మాత్రం "నేను ఫ్రాన్స్, సార్డీనియా లతో వెళ్లను - అది నైతికంగా తప్పని కాదు, కాని అది మా రక్షణకు హానికరమని వెళ్లను," అని చెప్పాడు. రాజ్య ప్రయోజనాలకి ఈ అత్యున్నత స్థానమివ్వడం, ముఖ్యంగా (ప్రయోజనాల్ని శక్తి రూపంలో నిర్వచించడం (interests defined in terms of power) అనేవి వాస్తవికతకి దర్పణం.

వాస్తవవాదులు ఆదర్శవాదులకి పూర్తి విరుద్ధం. వాస్తవవాదులకి సైన్యం, శక్తులు, భౌగోళిక పరిస్థితులు నిర్ణయాత్మకమైనవి. ఆదర్శవాదులు వారి విధానాల్ని ఆదర్శాలు, సూత్రాలు మీద రూపొందిస్తారు- అది రాచరికమే అయినా ప్రజాస్వామ్య జాతీయవాదమే అయినా. బిస్మార్క్ విజయం చాలామందిని వాస్తవవాదులుగా మార్చింది.

జర్మన్ ఏకీకరణలో బిస్మార్క్ విజయాలను యూరోప్ లోని ఇతర దేశాలు గమనించకపోలేదు. ఈ మూడు యుద్ధాలు నేర్పిన పాఠాల్ని ఇతర దేశాలు తమ విధానాల్లో అమలు చేశాయి. కాలం గడిచిన తర్వాత ఈ పాఠాలు తప్పని తెలిసింది, కాని అది వాటి ప్రభావాన్ని తగ్గించలేదు.

1) <u>పాలసీ లో యుద్ధమనేది ఉపయోగకరమైన సాధనం</u>

ఉదారవాదులు వారి పిటీషన్లు, అసెంబ్లీలలో సాధించలేని దాన్ని బిస్మార్క్ తన blood and iron policy లో సాధించాడు. యుద్ధాలు వినాశనమైనవే, కాని అవి disruptive కాదు, ఎందుకంటే అవి వేగంగా ముగిశాయి.

2) (wars were destructive but NOT disruptive)

యుద్ధాలు మరీ దీర్ఘకాలం సాగితే అవి ఆ దేశాల ఆర్థిక వ్యవస్థని దెబ్బతీసే ప్రమాదం ఉంది.

పరిశ్రమల్లో కార్మికులు సైనికులుగా మారితే పారిశ్రామిక ప్రగతి కుంటుపడుతుంది. <u>పారిశ్రామిక బలం ఒక దేశ</u>

3) <u>సైనిక సామర్థ్యానికి పునాదిగా గుర్తించబడింది.</u>

జర్మన్ సైనిక విజయాలకి దారి రైల్వేలు, స్టీలు పరిశ్రమ, కొత్త పారిశ్రామిక సాంకేతికతల కారణాలు.

4) సైన్యాధికారులు బిస్మార్క్ యుద్ధాల పాఠాల్ని వంటబట్టించుకుని కొత్త ఆయుధాల్ని పొందడం, సైనికులకి వాటి వాడకం లో శిక్షణ ఇవ్వడం, మొబిలైజేషన్ ప్లాన్లని వేయడం, --- వంటివి చేశారు.

"Q" Bismarck united Germany not by majority of votes and speeches but by a policy of "blood and iron". In the light of this statement assess the contribution of Bismarck to the unification of Germany.

Ans: జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ చేసిన సేవ మిక్కిలి ఉత్కృష్టమైనది. జర్మన్ కాన్ఫెడరేషన్ లో అతి పెద్దది, అధిక జనాభా గలది, సైనికం గా అతి శక్తిమంతమైనది అయిన ప్రష్యా లో అతని పదవి ఇందుకు తోడ్పడింది. ప్రష్యా లో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడిన విపత్కర సమయం లో దాని రాజు విలియం I 1861 లో బిస్మార్క్ ను ఛాన్సెలర్ పదవి కి ఆహ్వానించాడు. విలియం తనకి మొత్తం జర్మనీ మీద సార్వభౌమత్వం చిక్కేలా చేయగలిగినంతగా ప్రష్యన్ సైన్యాన్ని బలోపేతం చేయదలిచాడు. ప్రష్యన్ పార్లమెంట్ ముందు ఆర్మీ బిల్లు పెట్టాడు. ఉదారవాదుల ఆధిక్యత గల పార్లమెంటు పెరిగిన సైనిక శక్తి జర్మనీ ని ప్రష్యా క్రింది కి తెచ్చేందుకు తోడ్పడమే గాక ప్రష్యన్ ఉదారవాదుల్ని మీదా అణిచి వేసే ప్రమాదముందని శంకించి వాటిని తిరస్కరించారు. ఛాన్సెలర్ గా బిస్మార్క్ గొప్ప కార్యాలు మెజారిటీ ఓట్లు, తీర్మానాలు, ఉపన్యాసాల ద్వారా కావని అవి blood and iron ద్వారానే అంటే <u>మిలిటరిజం</u> ద్వారానే అమలౌతాయని చెప్పాడు. పార్లమెంట్ తన ఆర్మీ బిల్లు ను సానుకూలం గా స్పందించక పోవడం లో బిస్మార్క్ దాన్ని పక్కకి పెట్టి దాని అనుమతి లేకుండానే కావాల్సిన పన్నులు వసూలు చేసి కావాల్సినంత సైనిక బలాన్ని పెంచాడు.

— — — —

<u>Conclusion</u>

మూడు యుద్ధాలు – డెన్మార్క్ యుద్ధం, ఆస్ట్రో-ప్రష్యన్ యుద్ధం, ఫ్రాంకో-జర్మన్ యుద్ధం – ఇవి బిస్మార్క్ కు జర్మన్ ఏకీకరణ సాధించేందుకు తోడ్పడ్డాయి. దీన్ని బట్టి జర్మన్ ఏకీకరణ మెజారిటీ తీర్మానాలు, ~~ఉపన్యాసాల~~ ద్వారా కాక blood and iron విధానం ద్వారా సాధించబడిందని తెలుస్తుంది.

FRENCH REVOLUTION

"Q"

"The writings of the philosophers had a tremendous influence on the minds of the people and created a revolutionary awakening in their minds and formed the intellectual creed of the French Revolution."

Ans: 1789 లో ఫ్రాన్సులో భౌతిక విప్లవం ముందు మేధో విప్లవం సంభవించింది. ఇందుకు కారణమైన ఫ్రెంచి తత్త్వవేత్తల్లో ప్రముఖులు వోల్టేర్, మాంటెస్క్యూ, రూసో. ఫ్రెంచి ప్రజల్లో ప్రాచీనకాలం నుండి మరుగున పడి ఉన్న అసంతృప్తి, ద్వేషాల్ని వీరు తమ రచనల ద్వారా బహిర్గతపరిచారు.

మాంటెస్క్యూ ఫ్రాన్స్‌లో ఉన్న సంపూర్ణ రాచరికాన్ని, రాజుల దివ్యత్వాన్ని ఖండించాడు. అధికారాన్ని వేరుపరిచే "అధికార పృథక్కరణ" సిద్ధాంతం చెప్పాడు.

వోల్టేర్ హేతువు (reason) కి విలువని ప్రతిదాన్ని ప్రశ్నించాడు. ఇతని విమర్శల వల్ల ప్రజల్లో చర్చి, రాజ్యం ల అధికారం పై ఉన్న భయగౌరవాలు బాగా తగ్గించబడ్డాయి.

రూసో సాంఘిక పునర్నిర్మాణానికి కావాల్సిన ప్రణాళిక తో ముందుకు వచ్చాడు. అతని "సోషల్ కాంట్రాక్ట్" ప్రకారం ప్రభుత్వాధికారం ప్రజల అంగీకారం మీదే ఆధారపడి ఉంటుంది. అంటే రూసో సర్వమానవ సమానత్వాన్ని, ప్రజల సార్వభౌమత్వాన్ని ప్రతిపాదించాడు. ఈ రూసో బోధనలు కేవలం సాంఘిక సంస్కరణల లోనే కాక ప్రభుత్వాల పునర్వ్యవస్థీకరణ కు అందించాయి. కారణాలు. రూసో రచనలు విప్లవానికి ప్రాతిపదికను అందించాయి.

ఫిజియోక్రాట్లు నాటి ఫ్రాన్సు ఆర్థిక వ్యవస్థ ని తీవ్రం గా విమర్శించారు. వర్తక వాణిజ్యాల్లో అధికారాల రాజ్య జోక్యాన్ని వ్యతిరేకించారు, స్వేచ్ఛా వర్తకాన్ని ప్రతిపాదించారు. నానా రకాల పన్నుల కు బదులు గా ఒకే ఒకటి గా భూమి శిస్తు మాత్రమే ఉండాలన్నారు.

అలాగని ఫ్రెంచి విప్లవాన్ని ఈ తత్వవేత్తల రచనల ప్రభావాని కి ఆపాదించడం తప్పవుతుంది. సాంఘిక ఆచారాలు, రాజకీయ అక్రమాల తో నిండిన భూమి లో ఫ్రెంచి తత్వవేత్తలు ఆలోచనల బీజాన్ని నాటారు. మొదట దృక్పథాన్ని వీరు చెప్పిన కొత్త ఆలోచనలు, సిద్ధాంతాలు బాగా ప్రభావితం చేసి వారి దృక్పథాన్ని మార్చాయి. వారి రచనలు పాత వ్యవస్థ లోని లోపాల్ని బహిర్గత పరచి, ప్రజల దృష్టి ని వాటిపై కేంద్రీకరింప చేశాయి. ప్రజల్లో కొత్త ఆలోచనలు, సిద్ధాంతాలు చర్చల్ని ప్రోత్సహించాయి. ఎక్కించి వారి చైతన్యాన్ని రేకెత్తించాయి.

ఈ విధంగా ఫ్రెంచి తత్వవేత్తలు ప్రజల్ని ప్రస్తుతమున్న వ్యవస్థల యొక్క వినాశనకర విమర్శల కి అలవాటుపడేలా చేసి వారు విప్లవాత్మక మార్పు కి సిద్ధపడేలా చేశారు.

అందువల్ల "తత్వవేత్తల రచనలు ప్రజలపై విపరీతమైన ప్రభావాన్ని చూపాయి, వారి లో విప్లవ చైతన్యాన్ని సృష్టించాయి, ఫ్రెంచి విప్లవాని కి మేధోపర పునాది ని అందించాయి" అని అనడం సమంజసమే!

"Q" "Voltaire harnessed the horses of reason, whereas, Rousseau, unchained the tigers of emotion".

Ans: ఫ్రెంచి విప్లవానికి మేధాపర భూమిక అందించిన తత్వవేత్తలలో ప్రముఖులు వోల్టేర్, రూసో.

వోల్టేర్ సెటైర్ పండితుడు. తన శక్తివంతమైన రచనల్ని 'హేతువు' అతని ఆయుధాలు. అతడు "supremacy of reason" ను ప్రవచించాడు. హేతువు కి నిలవని ప్రతిదాన్ని అతడు తీవ్రంగా గర్హించాడు. వోల్టేర్ రాజ్య వ్యవస్థని కూడా ప్రతిఘటిస్తూ ప్రధానంగా తన విమర్శని చర్చి యొక్క అహేతుక నిర్ణయాల అంశాలపై, అసహనం పై కేంద్రీకరించాడు. హేతువు (reason) ఆధారంగా అతడు చేసిన విమర్శల వల్ల రాజ్యం, చర్చిల అధికారాలపై ప్రజల భయగౌరవాలు తగ్గాయి. అతని మొనతేరిన విమర్శలు విప్లవం వాస్తవంగా సంభవించకపూర్వం దాని పాక్ పాతింగ్ ప్రభావాన్ని తగ్గించేందుకు తోడ్పడ్డాయి. కాని వోల్టేర్ ఆదర్శం ప్రజాస్వామ్యం కాదు, అతడు benevolent despotism కోరుకున్నాడు.

రూసో రచనలు వోల్టేర్ రచనల కన్నా స్వరం, దృక్పథం రెండింటిపరంగా చాలా భిన్నమైనవి. అందుకే

"వోల్టేర్ హేతువు అనే గుర్రాన్ని పూన్చాడు, రూసో భావావేశాలనే పులి ని స్వేచ్ఛ గా వదిలాడు"

అని అంటారు.

వోల్టేర్ ప్రస్తుతమున్న వ్యవస్థల్ని నాశనం చేసే విమర్శల మీదే దృష్టి కేంద్రీకరించాడు, కానీ రూసో సాంఘిక పునర్నిర్మాణ ప్రణాళిక లో కి ముందుకు వచ్చాడు. రూసో ప్రజల సెంటిమెంట్లు, భావావేశాల్ని రగిలించాడు. వోల్టేర్ ఎక్కడ ఆగాడో రూసో అక్కడ మొదలుపెట్టాడు. ప్రజల భావావేశాల, ఆశల విడుదల కి రూసో రచనలు ఆలంబనలు. అతిస్పష్టపు బుద్ధివాల్ని నిందిస్తూ సామాన్య మానవుని ఆదర్శీకరించింది రూసోనే! రూసో కి వేలాది మంది సెంటిమెంట్లు, భావాలు, ఎమోషన్లు ఎక్కువ ముఖ్యమైనవి. సామాన్య మానవుని భావావేశాల్ని అతను ఎంతగా ప్రభావితం చేశాడంటే అతను ఆట కష్టాల్లో టీ/కాఫీ అనేకందరు ప్రజలు పూలు చల్లేవారు. "స్వేచ్ఛగా పుట్టిన మానవుడు సర్వత్రా సంకెళ్ళ లో ఉన్నాడు" అని గుర్తుచేశాడు. ప్రజలందరి మేలు కోసం 'జనేచ్ఛ' సార్వభౌమత్వాన్ని నివదించాడు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని ప్రవచించాడు.

ప్రత్యక్షమో పరోక్షమో అనే దానిలో సంబంధం లేకుండా ప్రజాస్వామ్య చైతన్యం (రూసో రచనల్లోని) విప్లవ నాయకుల్ని ప్రభావితం చేసింది. రూసో రచనల్లోని బలమైన భావావేశస్ఫూర్తి ప్రకృతి పై ప్రేమ పెంపొందించుకున్న విప్లవ నాయకులు విప్లవానికి కావాల్సిన చైతన్యం, హింస వృద్ధి చేసుకున్నారు. అందువల్ల రూసో కేవలం ప్రజా సార్వభౌమత్వం, జనేచ్ఛ యొక్క ఉత్కృష్టత వంటి సైద్ధాంతిక అంశాల్ని ~~అందించడమే~~ గాక ప్రజలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధపడేలా కావాల్సిన భావావేశపు చైతన్యాన్ని కూడా అందించాడు.

Ans

"To state that the philosophers and thinkers were mainly responsible for the outbreak of the Revolution, amounts putting the cart infront of a horse."

Ans: ఫ్రెంచి విప్లవానికి దోహదం చేసిన పలు అంశాల్లో వారి తత్వవేత్తల రచనలు ప్రముఖమైనవి. అయితే ఫ్రెంచి విప్లవాన్ని ఈ తత్వవేత్తల రచనల ప్రభావానికే ఆపాదించడం తప్పు అవుతుంది.

ఫ్రెంచి విప్లవానికి తత్వవేత్తల సేవ గురించి ప్రొ॥ హేజన్ HAZEN చక్కగా విశ్లేషించారు.

"విప్లవం ఫ్రెంచి తత్వవేత్తల వల్ల రాలేదు, అది జాతి జీవనం లోని చెడు పరిస్థితుల వల్లా ప్రత్యేక అధికారాల వల్లా వచ్చింది. అయినప్పటికీ రచయితలూ తత్వవేత్తలూ విప్లవానికి ఒక కారణాలే. ఎందుకంటే వారు ఉన్నటువంటి నాయకుల్ని విద్రోహవంతుల్ని చేశారు. వారికి నిర్దిష్ట సిద్ధాంతాల్ని ఇచ్చారు. వారికి నినాదాలు, సూత్రాలు, వాదనలు ఆయుధాలుగా ఇచ్చారు. వారికి కావాల్సిన స్ఫూర్తిని, మేధని, శక్తివంతమైన పదజాలాన్ని అందించారు. అలంకరించిన ఆనందం అనే విప్లవ వర్గాలకి స్వభావాన్ని ప్రతిబింబించింది తత్వవేత్తలే. వారు విప్లవాన్ని కలుగజేయలేదు, కాని వారు కారణాల్ని దేదీప్యమానంగా ప్రకటించారు, వాటి మీద దృష్టి కేంద్రీకరించారు, చర్చల్ని రగిలించారు, విప్లవ చైతన్యాన్ని జ్వలింప చేశారు."

విప్లవ నిర్మాతలుగా తత్వవేత్తల పాత్ర పై చారిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.

మాల్లెట్ Mallet

ఫ్రెంచి విప్లవం నాటి రచయితల భావాల వల్ల వచ్చింది. ఎందుకంటే వారు ఫ్రెంచిప్రజల్ని తగిన ఆశయాలకి తమ భావాలు, ఆలోచనలు, సిద్ధాంతాల ద్వారా ప్రేరేపించారు కాబట్టి.

పేజన

ఫ్రాన్సు యొక్క క్షీణించిన సాంఘిక, రాజకీయ వ్యవస్థం అంతిమంగా విప్లవంగా బద్దలైంది.

డేవిడ్ థాంప్సన

ఫ్రెంచి తత్వవేత్తల భావాలకు 1789 విప్లవం సంభవించడానికి మధ్య సంబంధం "కొంచెం సమూలమైంది, పరోక్షమైంది... మహా విప్లవం సంభవించడానికి, దాని తొలి దశల మీదా ఒకవేళ వారి ప్రభావం అటు అంటూ ఏదైనా ఉంటే, అది అప్పుడున్న అన్ని వ్యవస్థల మీదా విమర్శనాత్మక, నిరుపయోగమైనవన్న దృక్పథాన్ని పెంచేందుకు మాత్రమే పరిమితమైంది. 1789 లో పరిగణించాల్సిన అంశం — ఆదర్శ వ్యక్తులు తమ ప్రమేయం అంతగా లేకుండానే విప్లవాత్మకంగా తయారవ్వాలా చేసిన అంశం — మొత్తం అప్పుడున్న "విప్లవాత్మక పరిస్థితి", అలాంటి పరిస్థితిని కల్పించడం లో తత్వవేత్తల రచనలు మరీ ప్రాముఖ్యమైన పాత్ర ఏమీ పోషించలేదు."

రచయితలు విప్లవాన్ని చేతనం గా (Conscious)
ప్రవచించిన వారు కాదు. విప్లవం సంభవించినప్పుడు వారిలో
ఒకరు రచయితలు ఏదైతే చేయబడిందో అదంతా
చేయాలని కోరుకోలేదని, ఏ మార్గాన్ని అవలంబించారో
ఆ మార్గాన్ని కోరుకోలేదని, ఎంత వేగంగా చేశారో అంత
వేగంగా జరగడాన్ని గాని కోరుకోలేదని రాశారు. ఫ్రాంచ్
అభిప్రాయాలకి వారు వ్యతిరేకులన్నది నిజం. కాని వారిని
కనిపెట్టిన వారు లేదా వాటిని మొదటిసారి బహిర్గతపరిచిన వారు
ఈ తత్త్వవేత్తలు కారు. సామాన్యుడు అనుభవిస్తున్న వాస్తవాన్ని
వారు ప్రతిబింబించారు అంతే! ఫ్రెంచి ప్రజలకి వాళ్ళు
ఆనందంగా లేరని వారి సహజ సామర్థ్యాన్ని వాళ్ళ వృద్ధి
చేసుకోలేకపోతున్నారని వాళ్ళకి ఒకళ్ళు చెప్పాల్సిన పని లేదు.
వాళ్ళకి సమానత్వం, స్వేఛ్ఛ అందడం లేదని తెలియడానికి
వాళ్ళకి తత్త్వవేత్తలు అవసరం లేదు. 18 వ శతాబ్దపు
ఉదార రచయితలు ఈ అభిప్రాయాల్ని బయటపెట్టిన
తొలి తరం వారు కారు. 14 వ లూయీ కాలం లో
కూడా రచయితలు నాడున్న వ్యవస్థల నిరుపయోగం
పెరుగుతుండడాన్ని పేర్కొన్నారు.

అందువల్ల "తత్త్వవేత్తలు, ఆలోచనాపరులు
విప్లవం సంభవించడానికి ప్రధానం గా బాధ్యులు అనడం
బండి ని గుర్రం ముందు పెట్టినట్లే." స్వాధికార వర్గం చేతా
& రాజు చేత గర్హితం గా చూడబడ్డ అస్వాధికార వర్గం వారు
విప్లవానికి ప్రధాన ప్రేరణాశక్తి. అయితే తత్త్వవేత్తలు
వారికి నాయకత్వం అందించారు.

విప్లవానికి ఒక ప్రత్యేక కారణం కాకపోయినా తత్వవేత్తలు కనీసం విప్లవ క్రమాన్ని వేగవంతం చేశారని చెప్పవచ్చు. ప్రజలు అప్పటి ఆశయాలకి స్పష్టమైన రూపాన్ని ఇవ్వడం ద్వారా, విప్లవకారులకి స్ఫూర్తి ఆశ ని కల్పించడం ద్వారా, పాలక వ్యవస్థ కోసం పోరాడే వాళ్లు కాదు పోరాడుతున్నది మంచి కోసం అన్న వారి భావనని బలపరిచి పెట్టడం వంటి వాటి ద్వారా తత్వవేత్తలది సాధించారు. అప్పటికి మంచి వారి రచనలు మంచి ఆయుధాల పొది / ఆయుధాగారం గా ఉండి ఒకసారి విప్లవం మొదలయ్యాక విప్లవకారులు వారి ఆలోచనల్ని / భావాల్ని తీసుకున్నారు.

॥Q॥ "What mattered in 1789 - and what made men revolutionary inspite of themselves was the whole 'revolutionary situation' and in producing that situation the work of the philosophers played no very significant part."

"Q." "French political writers of the 18th cen were influenced by Locke and also by the curious contrasts, which they perceived between the govt. of that country and their own".

Ans:

ప్రముఖ ఆంగ్ల రాజనీతివేత్త జాన్ లాక్ తన "ఎస్సే కన్సర్నింగ్ ది హ్యూమన్ అండర్‌స్టాండింగ్" లో మనుషులందరూ సామర్థ్యాల్లో సమానులే అని ప్రవచించాడు. పరిసరాలు, విద్యలలో ఉన్న తేడాలే గాని పుట్టుక, హోదా వంటివి ఒక మనిషి అతనేంటో అందుకు కారణం కావని చెప్పాడు.

ఫ్రెంచి రచయితలు ఈ భావనని తమ ప్రభుత్వ, సాంఘిక సంస్థల్ని విమర్శించడానికి స్వీకరించారు. ఫలితంగా వారు నాటి అధికారవాదాన్ని ప్రశ్నించి నూతన సిద్ధాంతాలు సృష్టించి మానవజాతికి కొత్త చైతన్యం ఇచ్చి కొత్త ఆదర్శాల్ని అందించారు. వారిలో రూసో ప్రజా సార్వభౌమత్వం చెప్పాడు. ఫ్రెంచి రచయితల స్వేచ్ఛ అంటే వారి, వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక స్వేచ్ఛ, ఆలోచన-భావవ్యక్తీకరణలో స్వేచ్ఛ. సమానత్వం, సౌభ్రాతృత్వం అంటే అరిస్టోక్రసీకి ఉన్న ప్రత్యేక ప్రోత్సాహాల్ని రద్దు చేయడం, ప్రతిభగల వారికి పదవులు ఇవ్వడం. వారలందరి సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం రావాలి.

మనిషి హేతు జీవి కాబట్టి ఏది మంచో అతడు నిర్ణయించుకో గలడు. జ్ఞానం, అనుభవం ద్వారా అతడు తన జీవితాన్ని నిర్దేశించుకోగలడు. మనుషులు వారి సామర్థ్యాలు, అవసరాల్ని సమానత్వం కారణంగా అందరూ ఇలా చేయగలరు. అందువల్ల మనుషులకి స్వేచ్ఛ కావాలి, రాజ్య ముఖ్యవిధి ప్రజల స్వేచ్ఛా హక్కు ను కాపాడడమే!

ఆంగ్ల రాజనీతివేత్త జాన్ లాక్ అభిప్రాయం లో మానవుడు స్వతహాగా మంచివాడు. లాక్ పరిమిత[1] రాచరికాన్ని బలపరిచాడు. లాక్ సిద్ధాంతాల్లో అతి ముఖ్యమైంది అదియే "సహజ హక్కుల సిద్ధాంతం"[2] - ఈ సహజ హక్కులు - స్వేచ్ఛ హక్కు, జీవించే/ప్రాణరక్షణ హక్కు, ఆస్తి హక్కు.

లాక్ దృష్టి లో ప్రభుత్వానికి పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయి. అది ఒక ధర్మకర్తృత్వ సంస్థ. కేవలం నిర్దేశించిన విధులనే నిర్వహిస్తుంది. ప్రజల సహజ హక్కులను కాపాడడం ప్రభుత్వ కర్తవ్యం! లాక్ శాసనసభ, కార్యనిర్వాహక శాఖ[3] వేరు వేరు గా ఉండాలని చెప్పాడు. పార్లమెంటు కు ఎక్కువ అధికారాలు ఉండాలన్నాడు. వ్యక్తిస్వేచ్ఛావాదానికి లాక్ మూలపురుషుడు. రాజ్యం వ్యక్తి ప్రయోజనాలకే ఏర్పడింది గాని, దానికంటూ లక్ష్యంగాని, ఉనికి గాని లేదు. రాజ్య ప్రామాణ్యం అది వ్యక్తికి కల్పించే హక్కులపై స్వేచ్ఛపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం వీటిని సమకూర్చడం లో విఫలమైతే సదరు ప్రభుత్వాన్ని తొలగించే అధికారం, హక్కు ప్రజలకు ఉన్నాయని లాక్ నిస్సందేహం గా వాదిస్తాడు. సార్వభౌముడు తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లయితే ఆ అధికారానికి ప్రజలు బద్ధులై ఉండాల్సిన అవసరం లేదని అతని తొలగించి మరొకరిని నియమించుకోవచ్చని లాక్ వాదించాడు.

వోల్టేర్

ఇంగ్లాండు కు వెళ్ళిన వోల్టేర్ ఆ దేశ సాంఘిక, రాజకీయ వాతావరణం మూలంగా ప్రభావితుడై అక్కడ్నుంచి మూడు సంవత్సరాల కాలం లో "Letters de la Anglastre"

అనే గ్రంథం లో తన అనుభవాలను వర్ణించగా ఫ్రాన్సు ప్రభుత్వం ఆ గ్రంథాన్ని తగల బెట్టించింది. ఇంగ్లాండ్ లో చట్టపరమైన రాజ్యాంగం, భావ స్వాతంత్ర్యం, మధ్యతరగతి ప్రజలకి హోదా, గౌరవం, పౌరహక్కులు, మేధావులకు స్వేచ్ఛ కలవని అవి ఫ్రాన్సులో లేవని వాల్టేర్ విశదీకరించాడు. వాల్టేర్ ఫ్రాన్స్ కి తిరిగి వచ్చినా, ప్రభుత్వ దమన నీతికి వెరచి, తిరిగి పారిపోయి, ప్రవాస జీవితం గడిపాడు.

ప్రజాస్వామ్యం లో నమ్మకం లేని వాల్టేర్ "ప్రాజ్ఞ నిరంకుశ పరిపాలన"[1] ను కోరాడు.

<u>మాంటెస్క్యూ</u>

ఫ్రెంచి వ్యవస్థలను ఇంగ్లాండ్ లో వచ్చిన వ్యవస్థలతో పోల్చి లోటుపాట్లను బహిర్గతం చేశాడు. ఫ్రాన్సులో పెత్తనం ఉండదన్న వ్యవస్థల పెట్టుబడిని త్యజించడం జరిగింది. నిరంకుశ ప్రభుత్వాధికారం గాక బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన మేలని చెప్పాడు. అధికారాన్ని ప్రభుత్వం లో శాసన, కార్యనిర్వాహక, న్యాయాధికారాలు గా విభజించాలని "అధికార పృథక్కరణ సిద్ధాంతం"[3] చెప్పాడు.

<u>రూసో</u>

ఆంగ్ల మేధావి లాక్ వలె రూసో కూడా జీవించడం, స్వేచ్ఛ, ఆస్తి అనే సహజమైన హక్కులు[2] ప్రతి వ్యక్తి కి ఉన్నాయని వాదించాడు. ఈ హక్కులకు భద్రత కల్పించలేని ప్రభుత్వ వ్యవస్థ కి విధేయత చూపనవసరం లేదు.

"Q" "Napoleon was the child of the Revolution, but in many ways he reversed the aims and principles of the movement from which he sprang."

Ans: ఫ్రెంచి విప్లవం లేకపోతే నెపోలియన్ ఫ్రాన్స్ పాలకుడు అయ్యేవాడే కాడు. విప్లవం బోర్బన రాజరికాన్ని తొలగించి ఫ్రెంచి రిపబ్లిక్ ఏర్పాటు చేసింది. ఇది నెపోలియన్ ఫ్రెంచి పాలకుడు అయ్యే అవకాశాన్ని ఇచ్చింది.

విప్లవ యుద్ధంలో అతని విజయం డైరెక్టరీ రాజకీయంగా బలహీనమవడం ఏకకాలంలో జరిగి అతడు కుట్ర ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు దోహదం చేసింది. మొదటి కాన్సల్ (1799) అయ్యాక నెపోలియన్ ఫ్రాన్స్ పునర్నిర్మాణం చేపట్టి తాను విప్లవ పుత్రుడనని చెప్పుకొని విప్లవాదర్శాలను చాలా అమలు పెట్టాడు. అవి...

✓ 1) చట్టం ముందు సమానత్వం, పన్నుల్లో సమానత్వం, ప్రభుత్వోద్యోగాలు ప్రతిభగల వారందరికీ తెరిచి ఉంచడం వంటి వాటి ద్వారా విప్లవ సాంఘిక ఆదర్శం అయిన 'సమానత్వం' సాధించాడు.

2) 1790 లో రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పరచిన డిపార్ట్‌మెంట్లను స్థానిక ప్రభుత్వం క్రింద ఉండనిచ్చాడు. నేషనల్ కన్వెన్షన్, డైరెక్టరీల కేంద్రీకరణ విధానాలని కొనసాగించాడు.

✓ 3) ప్రాచీన వ్యవస్థలో మరుగున పడి విప్లవం వల్ల విడుదలయిన బూర్జువాల శక్తి మంచి మద్దతు పొందడం కొనసాగించాడు.

4) బోర్బన్ కాలం నాటి ఆర్థిక గందరగోళం, ద్రవ్య/పరపతిలోని లోపాలు తిరిగి తలెత్తకుండా విప్లవపు నిర్మాణాత్మక విధానాల్ని పూర్తిగా వినియోగించుకున్నాడు.

✓ 5) తన ఆక్రమణలు, పాలన వల్ల విప్లవ భావాల్ని యూరోప్ అంతటా ప్రచారం చేశాడు.

6) ఫ్రెంచి విప్లవ ప్రభావానికి అతడు విప్లవ పరిధిని, శాశ్వతత్వాన్ని అందించాడు.

7) డిపార్ట్‌మెంట్లను కేంద్ర ప్రభుత్వానికి మరింత సమర్థ ప్రిఫెక్ట్ పర్యవేక్షణ కిందికి తీసుకువచ్చాడు.
పన్ను ఎగవేతల అరికట్టేందుకు చర్యలు తీసుకున్నాడు.
లేవా కరెన్సీ అతని ఏర్పర్చాడు.
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ (1800) ద్వారా రుణాలకి వ్యవస్థీకృత అవుట్‌లెట్ ఇచ్చాడు.

ఈ విధంగా అనేక విధాలుగా నెపోలియన్ ఆలోచనలు విప్లవ ఆదర్శాలకి అనుగుణంగా ఉన్నాయి.

8) ముఖ్యంగా నెపోలియన్ సంస్కరణల్లో విప్లవ ఫలాలైన సాంఘిక సమానత, మత సహనం, సర్ఫ్ బానిసత్వ విముక్తి, భూస్వామ్య అధికారాల రద్దు చట్టబద్ధం చేయడం జరిగింది. సివిల్ న్యాయం మత ప్రభావం నుండి విముక్తమైంది. వారసులందరికి ఆస్తి లో సమాన వాటా కల్పించారు. విప్లవ సంస్కరణలనే నెపోలియన్ సంస్కరణలు కల్పించడం జరిగింది.

అయితే కొన్ని ముఖ్య విషయాల్లో నెపోలియన్ విప్లవ ఆదర్శాలకి విరుద్ధంగా ప్రవర్తించాడు.

1) విప్లవం 'జాతీయత' సూత్రాన్ని అంగీకరించింది, కాని నెపోలియన్ ఇతర భూభాగాల్ని విస్తరించుకునే ఉద్దేశం లో జాతీయతా వాదుల భావాల్ని బలంగా (ముఖ్యంగా ప్రష్యా, స్పెయిన్ లలో) చూపాడు.

2) భీతావహ పాలన కాలం లో పారిస్ మూకల అల్లర్లు నెపోలియన్ ని తీవ్రంగా భయపెట్టాయి, అందువల్ల విప్లవం చే విపరీతంగా ఉత్తేజితమైన 'ప్రజల్ని' స్పష్టంగా అణిచివేశాడు.

3) విప్లవం వికేంద్రీకరణ ధోరణి తెచ్చింది. కాని నెపోలియన్ కేంద్రీకరణ ధోరణి ప్రదర్శించాడు.

4) నెపోలియన్ ఏర్పరచిన సంపూర్ణ సార్వభౌమాధికారం (absolute govt.) విప్లవం ప్రవచించిన ప్రజా సార్వభౌమత్వం లో సరిపడదు.

5) విప్లవం స్వేచ్ఛ తెచ్చింది, నెపోలియన్ నియంతృత్వాన్ని ఏర్పరచాడు. తండ్రి కి కుటుంబం పై అపరిమిత నియంత్రణ కల్పించాడు. స్త్రీలు పురుషుల కి లోబడి ఉండాలన్నాడు.

6) విప్లవం కాథలిక్ మతాన్ని తొలగించింది. కాని నెపోలియన్ రోమ్ లోని పోప్ తో కాంకార్డాట్ కుదుర్చుకొని కాథలిసిజాన్ని మెజారిటీ ఫ్రెంచి ప్రజల మతం గా గుర్తించాడు.

7) విప్లవం అన్ని హోదా పన్నుల్ని రద్దు చేసింది, నెపోలియన్ వాటిని తిరిగి విధించాడు.

8) విప్లవం సమానత్వ భావన వల్ల అన్ని బిరుదుల్ని రద్దు చేసింది. నెపోలియన్ మాత్రం గౌరవ బిరుదుల్ని ఇవ్వడం చేశాడు, లెజియన్ ఆఫ్ ఆనర్ (Legion of Honour) ను సృష్టించాడు.

9) విప్లవ ప్రభుత్వ విద్యావ్యవస్థ నెపోలియన్ నియంతృత్వానికి తగ్గట్లు గా మార్చివేయబడింది. యూనివర్సిటీ ఆఫ్ ఫ్రాన్స్ ఫ్రాన్సు మొత్తానికి ఒకే యూనివర్సిటీ ఉండాలి – అనేక బ్రాంచీలతో – మొత్తం విద్యావ్యవస్థ దాని చే నియంత్రించబడాలి.

Q. "The Congress of Vienna was a meeting of victors to divide the spoils of the conquered"

Ans: వియన్నా సమావేశం లో ఫ్రెంచి విప్లవం అందించిన ప్రజాస్వామ్యం, జాతీయతా భావాలు విస్మరించబడ్డాయి. పునఃస్థాపన లేదా న్యాయబద్ధత (restoration or legitimacy), పరిహారం (compensation), అధికార తుల్యత (balance of power) అనే మూడు సూత్రాల ఆధారంగా వియన్నా కాంగ్రెస్ నిర్ణయాలు జరిగాయి. అయితే మొత్తం మీద ఆచరణలో

"వియన్నా కాంగ్రెస్ ఓడినవారి సంపదని పంచుకోవడానికి జరిగిన విజేతల సమావేశం"

గా మిగిలిపోయింది.

రష్యా పొందినవి : చివరి యుద్ధాల్లో స్వీడన్ నుంచి పొందిన ఫిన్‌లాండ్, టర్కీ నుంచి జయించిన బెస్సరేబియా రష్యా లోనే ఉంటుంది. అయితే రష్యాకి అతిపెద్ద లాభం పోలాండ్ లో గ్రాండ్ డచీ ఆఫ్ వార్సా.

ప్రష్యా పొందినవి : స్వీడిష్ పొమెరేనియా, సాక్సనీ ఉత్తర సగం, రైన్ కి ఇరువైపులా పెద్ద జిల్లాలు పొందింది. రైన్ ప్రావిన్సు ని పొందడం వల్ల జర్మనీ లో ప్రష్యా ప్రభావం బాగా పెరిగింది.

ఆస్ట్రియా పొందినవి : ఆస్ట్రియా బెల్జియం ని వదిలి నందుకు పరిహారం గా ఇటలీ లోని వెనీషియా లాంబార్డీ లను పొందింది. బవేరియా నుండి టైరోల్, అడ్రియాటిక్ తూర్పు తీరం వెంబడి ఇల్లిరియన్ ప్రావిన్సులు పొందింది. ఈ విధంగా ఆస్ట్రియా మారుకూలం మన్న అంత

లొంబార్డి రాజ్యం కాని ప్రాంతాలని తనకీ మధ్య యూరోప్ లో శక్తి ని పెంచేటువంటి ప్రాంతాలలో మార్పిడి చేసుకుంది. (exchanged)

ఇటలీ లో ఆస్ట్రియా ప్రయోజనాలు భూభాగ సర్దుబాట్లు ని నిర్ణయించాయి. ఆస్ట్రియా స్వయంగానే రెండు అత్యంత ధనిక ప్రావిన్సులైన లాంబార్డి, వెనీషియా లను తీసుకుంది. ఆస్ట్రియన్ రాజ కుటుంబం తో సంబంధం గల పాలకులు టస్కనీ, పార్మా, మోడెనా లలో సింహాసనాలు పొందారు. ఈ విధంగా ఇటలీ లో ఆస్ట్రియా డామినేంట్ శక్తి అయ్యింది.

యూరోప్ లో ఇంగ్లాండు హెలిగోలాండ్, మాల్టా లను ఐయోనియన్ దీవుల ప్రొటెక్టొరేట్ ను మాత్రమే పొందింది. ~~అయితే ఇంగ్లాండు తన వలస~~ సామ్రాజ్యానికి కొత్త ప్రాంతాల్ని జోడించగలిగింది. స్పెయిన్ నుంచి ట్రినిడాడ్; ఫ్రాన్స్ నుంచి మారిషస్, టొబాగో; హాలాండ్ నుంచి సిలోన్, కేప్ ఆఫ్ గుడ్ హోప్ లను ఇంగ్లాండు సంపాదించింది, యూరోప్ లో అతిపెద్ద వలస శక్తి అయ్యింది.

ఆస్ట్రియా జర్మన్లని ఇటాలియన్ని దోచుకుంది. రష్యా ఫిన్లాండ్ ఆక్రమించి పోలండ్ ని దోచింది. వియన్నా శాంతి స్థాపకులు ని ఈ విషయాల్లో క్షమించడానికి ఏమీ లేదు, వారి చర్యలపై తీవ్ర విమర్శకిదే కారణం. గెలిచినవారు యూరోప్ ను వారి కోరికల మేరకు ఆస్తులు గా అమర్చారు, దాన్ని తమ సొంత వ్యక్తిగత ఆస్తి మాదిరి గా పంచుకున్నారు.

Q. Napoleon was described as "The last of the series of benevolent despots, he was at the same time one of the first of great modern statesmen".

Ans: నెపోలియన్ సిద్ధాంతంగా ప్రాచీన regime, జ్ఞానోదయమైన నియంతృత్వం (enlightened despotism) లక్షణాలుగా చెప్పబడే అన్ని లక్షణాల్ని ప్రవేశ పెట్టాడు.

1) నెపోలియన్ ఎన్లైటెన్మెంట్ రచయితలైన వోల్టేర్ వంటి వారి రచనలచే ప్రభావితుడయ్యాడు. మానవుడు స్వభావరీత్యా మోసపూరితం, నేర ప్రవృత్తి గలవాడని కొందరి రచయితలలాగా విశ్వసించాడు. అందువల్ల chaos ని నివారించేందుకు సామం విజ్ఞానవంతమైన విధానాల్ని అధికారికంగా బలంగా అమలు చేయాలని విశ్వసించాడు.

2) నెపోలియన్ తన రాజ్యాంగం లో ఏ ఆదర్శాల్ని బహిర్గత పరచలేదు. విప్లవ భావాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అతని రాజ్యాంగం లో పేర్కొనలేదు. కాథరిన్ ది గ్రేట్, ఫ్రెడరిక్ ది గ్రేట్ ల మాదిరి గా నెపోలియన్ కూడా హక్కుల ప్రకటన కార్యనిర్వాహక వర్గం వారి అధికారాన్ని తగ్గించే / అడ్డుపడేచే ప్రమాదముందని భావించాడు.

3) నెపోలియన్ ఆచరణాత్మక దృక్పథం గలవాడు. అందుకే తన రాజకీయ సమస్యల్ని 18 వ శతాబ్దపు సాధనాల్ని వినియోగించి తద్వారా ఏర్పడిన ఫ్రాన్స్ ని ఫ్రెడరిక్ ప్రష్యా ని విప్లవం లో నేలమట్టించాడు. అందువల్ల అతడు సెనేట్ ప్రవేశ పెట్టాడు, శాశ్వత కాన్సుల్ & ఎంపరర్ స్వీకరించాడు. ఫ్రాన్స్ ప్రభుత్వం

లో ఇంటెండెంట్ (intendant) ను మాదిరిగా ప్రిఫెక్ట్, సబ్-ప్రిఫెక్ట్ ల రూపంలో ఆవిష్కరించాడు.

4) నెపోలియన్ తాను విప్లవం నుండి వారసత్వంగా పొందిన అధికార కేంద్రీకరణ ని రాజరికపు సంప్రదాయపు ఆధారం లో వెలువరించగలిగాడు. లూయీ XIV మాదిరి గా అతన్ని దివ్య హక్కు గల వాని గా చూశారు. 1804 లోని ఒక ఫ్రెంచి చర్చి క్యాటకిజమ్ లో "దేవుడే అతన్ని (నెపోలియన్)ను సార్వభౌముని గా చేశాడు" అని చెప్తుంది.

5) 18 వ శతాబ్దపు పాలకులైన పీటర్ I, ఫ్రెడరిక్ II, కాథరీన్ II ల మాదిరి గా నెపోలియన్ కూడా 1807 లో "ది గ్రాండ్" బిరుదు ధరించాడు.

6) 1790 లో ప్రభువర్గాన్ని (nobility) రద్దు చేశారు. డైరెక్టరీ ఉన్నత ప్రభుత్వోద్యోగాల్లో ఇంకా మిగిలున్న ప్రభువుల్ని తొలగిస్తూ చట్టం చేసింది. కాని 1804 లో సామ్రాజ్యం స్థాపించిన నాటి నుంచి నెపోలియన్ సాంఘిక కులీన వర్గాన్ని పునః స్థాపించ యత్నించాడు. 1806 నుంచి వారసత్వ titles ఇవ్వడం మొదలుపెట్టాడు. 1808 లో వారసత్వ ఆరోహణక్రమ (రాకుమారులు > డ్యూక్ లు > కౌంట్స్ > బారన్ లు > నైట్ లు) సృష్టించాడు. నిజానికి ఇక్కడ రాజీ మార్గం కన్పిస్తుంది — ఎందుకంటే విప్లవం అందించిన ప్రతిభ కి కెరీర్ ని తెరిచి ఉంచడం కొనసాగించబడింది, అదే సమయం లో ప్రాచీన నిరంకుశత్వం లక్షణాలైన సేవల నాబిలిటీ కూడా నిర్వహించబడింది. 14 వ లూయీ కాలం లో వలె బూర్జువాల నుండి నాబిలిటీ కి గల upward mobility

విధానాన్ని 18 వ శతాబ్దం లో సూచించడం జరిగింది,
నెపోలియన్ దాన్ని పునరుద్ధరించాడని కూడా చెప్పవచ్చు.

7) నెపోలియన న్యాయసంస్కరణల కి మంచిపేరు రావాలని కోరాడు. ఉదా. కి సివిల్ కోడ్ చట్టం ముందు అందరూ సమానులేనని అంగీకరించాలని ఉంటుంది పెద్ద అధికారాన్ని గట్టిగా నిలిపి చెప్పింది. విప్లవం ఒక తల్లి పిల్లలందరికి సమానం గా లాభం చేకూర్చాలని కోరి పెద్దవాడుకు ప్రత్యేక వారసత్వ ను (primogeniture) రద్దు చేసింది. సివిల్ కోడ్ ఈ రద్దు ని కొనసాగించాలి తల్లిదండ్రులు 25% తమ ఆస్తిలో 25% ని తమ ఇష్టం వచ్చినట్లు నిర్ణయించవచ్చు. విప్లవపు ఉదార వాద భావాలకి స్త్రీల పట్ల నెపోలియన దృక్పథం పురుష స్వామికం. స్త్రీ ద్వితీయ శ్రేణి పౌరురాలి గా చూడబడింది. ప్రాచీన కాలపు క్రూరమైన లెటర్స్ డి కాచెట్ (Letters de cachet) ను దాదాపు గా పునరుద్ధరించింది. నెపోలియన క్రిమినల్ ప్రొసీజర్ (1808) అలాగే పీనల్ కోడ్ (1810) branding ని తిరిగి ప్రవేశపెట్టింది.

8) సమాజం లో అసమానతలు తప్పవు, అసమానతలలో సాంఘిక క్రమాన్ని చెడకుండా నిర్వహించడం మంచిదని నొక్కటం — ఇది నెపోలియన్ విశ్వాసం. సాంఘిక విధి ని నిర్వహిస్తుంది కాబట్టి మతం ప్రభుత్వ నియంత్రణ లో ఉండాలి. 1801 లో పోప్ తో ఒడంబడికను కాంకార్డాట్ ఫలితం గా చర్చి నియామకం ప్రభుత్వమే నియంత్రిస్తుంది. ఫ్రాన్స్ లో పాపల్ జ్యూరిస్‌ని కనిష్ఠస్థాయి కి దించేసింది.

9) నెపోలియన్ 18 వ శతాబ్దపు ఆర్థిక ఆలోచన ఆచారం కొనసాగించాడు. అతను ఉద్యమకారుల పాత్రల పైగా వారి పద్ధతి మీద ఆధారపడిన వాడే. అయినా వ్యక్తులతరగతి వారు కోరుకున్న లెజా ఫెయిర్ ను అందువల్ల ప్రాథ్య నిరంకుశుల్లా మెర్కంటిలిజం ను సమర్థించాడు, ఇందులో ప్రభుత్వ జోక్యానికి అవకాశం ఉంటుంది. ఆర్థిక వ్యవస్థకి పరిశ్రమలు కాక వ్యవసాయమే ఆధారమన్న భావనని కొనసాగించాడు. రాజ్యానికి వ్యవసాయం తల్లి, ఊపిరి; పరిశ్రమలు ప్రజల సౌకర్యం, ఆనందం కోసం. నెపోలియన్ కమర్షియల్ కోడ్ (1808) నిజానికి కమర్షియల్ ఆర్డినెన్స్ (1673) మెరైన్ ఆర్డినెన్స్ (1681) of Colbert ల లాగే పలు అంశాలు కలిగి ఉండేది. నెపోలియన్ ప్రాచీన కాలపు కొన్ని ఆర్థిక వ్యవస్థల్ని కూడా కొనసాగించాడు. ఉదా॥ 1791 లో సస్పెండయిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ ని తిరిగి ఏర్పరిచాడు. అన్నిటికీ మించి ప్రాచీన పద్ధతుల్ని పునరుద్ధరించిన వాటిలో ముఖ్యమైంది — నెపోలియన్ ప్రత్యక్ష పన్నులకి బదులు పరోక్ష పన్నులకి ప్రాధాన్యతనిచ్చాడు. 1810 నాటికి పూర్వం ప్రత్యక్ష పన్నులపై ఉంచిన ప్రాధాన్యతని తొలగించినాడు.

మొదటి గొప్ప ఆధునిక నాయకుడు

1) నెపోలియన్ సైనిక విజయాల వల్ల ఆతడు మంచి ప్రజాదరణ గల నాయకుడయ్యాడు. 'ఒక పార్టీ వ్యక్తి' గా ఉండడానికి తిరస్కరిస్తూ తన ప్రభుత్వాన్ని పార్టీ రాజకీయాల నుండి వేరు చేసేందుకు ఒక తత్వాన్ని సాధనం చేశాడు, అది వైరాన్ని అగాధం పాలు చేస్తుందని భావించాడు. తర్వాతి కాలం లో ముస్సోలిని ఈ దృక్పథాన్ని అలవర్చుకున్నాడు.

2) తర్వాతి కాలం లో ముస్సోలిని, హిట్లర్ ల మాదిరిగా నెపోలియన్ వ్యక్తి ఆరాధనా భావం ద్వారా అధికారాన్ని సంపాదించి నిల్పుకున్నాడు.

3) నెపోలియన్ ప్రజామద్దతు కోరుకున్నాడు. అయితే కేవలం తనకు అనుకూలమైన సమాచారాన్ని మాత్రమే పబ్లిష్ చేయనిచ్చాడు. జాగ్రత్తగా నియమించిన గ్రోస్, డేవిడ్, గెరార్డ్ ల చిత్రాలు వీటి ద్వారా నెపోలియన్ ప్రజా మద్దతు కోసం ప్రత్యక్షంగా ప్రజలకే విన్నవించాడు.

4) విస్తృత పరిధి గల విధానాల కోసం గాక ఒక నిర్దిష్ట అంశం పై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు బాగా నిర్ణయాత్మకమైన "ప్లెబిసైట్" ను నెపోలియన్ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. ఉదా: 1804 లో సామ్రాజ్య స్థాపన ని కేవలం 2559 మంది వ్యతిరేకించగా 3.57 మిలియన్ల మంది ఆమోదించారు.

ఫలితంగా నెపోలియన్

"నేను సింహాసనాన్ని ఎలాంటి దూసుకురావడం చేయలేదు. నేను దాన్ని కాలువ/వీధి కాలువ లో చూశాను, ఫ్రెంచి ప్రజలే దాన్ని నా తల పై పెట్టారు"

అని అనగలిగాడు.

Modern Dictatర్

1) ఆధునిక కాలపు నియంతల మాదిరి గా 1807 లో నెపోలియన్ "le Grand" బిరుదు ధరించాడు.

2) ఫ్రెంచ్ మార్గదర్శకం లోని రహస్య పోలీసులు ప్రత్యర్థుల్ని నిర్మూలించేందుకు, నెపోలియన్ నాయకత్వానికి భిన్నాభిప్రాయాన్ని అణగించేందుకు వాడబడ్డారు. ఆధునిక హిట్లర్ వంటి ఆధునిక నియంతలు ఇలాంటి మార్గాన్నే అవలంబించారు.

3) విద్య ద్వారా పౌరుల్ని తన నియంతృత్వాన్ని ఇష్టపూర్వకంగా అంగీకరించేలా రూపొందించడం.

Modern Statesman

1) ఆధునిక నాయకుని గా నెపోలియన్ సైనిక, పౌర విద్యలతో పాటు భౌతికశాస్త్రం, గణితం, సాంకేతికం, లలితకళల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి ఇందుకోసం 'ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రాన్స్' స్థాపించాడు.

2) ఒక్క శాసనం రెండువందల విజయాల కన్నా మిన్న అని ఫిషర్ నెపోలియన్ కోడ్ ని స్తుతించారు. చట్ట సమత్వం, మత సహనం, బానిసత్వ విముక్తి, భూస్వామ్య అధికారాల రద్దు వంటివి చట్టబద్ధం చేసి ఆధునిక నాయకుని గా నిలబడ్డాడు.

3) ప్రజాహిత కార్యాలు ...

"Q" "The Continental system was a grand economic endurance test and Great Britain won it."

Ans: నెపోలియన్ యుద్ధం లో ఇంగ్లాండు ను జయించడం అసాధ్యమని గ్రహించి దాన్ని ఆర్థికం గా దెబ్బతీయడం ద్వారానే ఓడించాలని నెపోలియన్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం ఆయన ఇంగ్లాండ్ పై విధించిన ఆర్థిక దిగ్బంధాన్నే "భూఖండ విధానం" అంటారు.

"ఈ భూఖండ విధానం ఒక గొప్ప ఆర్థికపర సహన పరీక్ష, దాన్ని ఇంగ్లాండు గెల్చింది"

1806 లో "బెర్లిన్ శాసనం" ద్వారా ఇంగ్లాండ్ కు సరుకులు సరఫరా చేసే నౌకలు, ఫ్రెంచి రేవుపట్టణాల్లో గాని దాని మిత్రరాజ్య రేవు పట్టణాల్లో గాని ఆగకూడదని ఆదేశించాడు. 1807 లో వార్సా, మిలన్ శాసనాల ద్వారా ఇంగ్లాండ్ తో వ్యాపారం చేస్తున్న ఏ తటస్థ నౌకలనైనా నిర్బంధించే అధికారం తనకు ఉందని ఉద్ఘాటించాడు. 1810 లో చేసిన ఫాంటెన్‌బ్లో శాసనం ప్రకారం నెపోలియన్ రాజ్యాల్లో లభించిన బ్రిటిష్ వస్తువులను ప్రభుత్వం అధీనం చేసుకోగలదని బెదిరించాడు.

దీనికి ప్రతిగా ఇంగ్లాండ్ "ఆర్డర్స్ ఇన్ కౌన్సిల్" చేసింది. దీని ప్రకారం ఫ్రాన్స్ తో గాని, ఫ్రెంచి రాజ్యాలతో గాని వ్యాపారం చేస్తున్న తటస్థ రాజ్యాల నౌకలను సోదా చేయడానికి, అధీనం చేసుకోవడానికి తనకు అధికారం ఉందని ప్రకటించింది.

సముద్రాధిపత్యం గల ఇంగ్లాండ్ తన శాసనాల్ని ఫ్రాన్స్ కంటే సమర్థవంతంగా అమలుపర్చగలిగింది.

బెదిరింపుల ద్వారా నెపోలియన్ రష్యా, ప్రష్యా, ఆస్ట్రియా, స్వీడన్, డెన్మార్క్ ల మద్దతు కొంతకాలం పొందాడు.

కాని భూఖండ విధానం ఆర్థికం గా యూరప్ రాజ్యాల్ని తీవ్రమైన సహన పరీక్ష కు గురి చేసింది —

1) స్వయంగా ఫ్రాన్స్ వారే చేస్తున్న ఇంగ్లాండు వస్తువుల స్మగ్లింగ్ ని

నెపోలియన్ నౌకాబలం లేక నివారించలేకపోయాడు.

ఖండాంతర విధానాన్ని ఉల్లంఘిస్తూ ఫ్రెంచి సైనికులు యూనిఫారం కి వస్త్రం, లెదర ఇంగ్లాండ్ నుంచే తెప్పించేవారు.

టీ, కాఫీ లకి బాగా అలవాటు బడ్డ ఫ్రెంచి వారు ఇంగ్లాండు నుంచి భారీ గా టీ, కాఫీ, షుగర్ లను స్మగ్లింగ్ చేసుకున్నారు.

2) ఇంగ్లాండ్ యిదివరకు సిల్క్ ఇతర విలాస వస్తువుల్ని ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకునేది. ఇప్పుడు ఆ దిగుమతుల్ని ఆపివేయడమే గాక వాటిని నూలు, ప్రత్తి లో స్థానభ్రంశం చెందించింది. ఇది ఫ్రాన్సు వర్తకాన్ని దెబ్బతీసింది.

3) యూరోప్ ఆర్థికంగా ఇంగ్లాండు మీద బాగా ఆధారపడి ఉండడం లో ఆమె లేకుండా జీవించలేని స్థితి లో ఉండడాన వారు ఖండాంతర విధానాని కి తలవంచే కంటే నెపోలియన్ ని ఎదిరించేందుకు సిద్ధపడ్డారు.

4) ఇంగ్లాండు కాఫీ, టీ, పంచదార లలో గుత్తాధిపత్యం కలిగి ఉంది. ఇవి లేకుండా యూరోపియన్లు ఎవ్వరూ కనీసం జీవించలేరు. నెపోలియన్ ఇవి యూరోప్ లోకి రాకుండా నిరోధించే సాహసం చేయలేక పోయాడు.

అందువల్ల పంచదార, పొగాకు, టీ, కాఫీ, ప్రత్తి ఇతర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడం లో యూరోప్ ప్రజలు అష్టకష్టాలు పడ్డారు, మరోవైపు ఇంగ్లాండు ప్రజలు ఏ నష్టం అనుభవించ లేదు.

4) ఇంగ్లాండుకున్న ఒకే ఒక్క భయం దాని ప్రజలు ఆకలి కి అలమటించే ప్రమాదం. కాని నెపోలియన్ ఫ్రెంచి గోధుమల్ని ఇంగ్లాండు కి ఎగుమతి కి అనుమతించడం లో ఆ ప్రమాదం పోయింది. దీనికి కారణం ఫ్రాన్సులో గోధుమల మిగులు బాగా ఉంది, వాటి ఎగుమతి కి ఇంగ్లాండ్ ఒక్కటే గమ్యం కావడం.

అయితే ఈ భూఖండ విధానాన్ని పోర్చుగల్ తిరస్కరించింది. దాన్ని దండించేందుకు నెపోలియన్ సేనలు స్పెయిన్ గుండా వెళ్ళడం స్పెయిన్ తిరుగుబాట్లు లేపింది. వాటికి ఇంగ్లాండు సాయం వచ్చింది. ఈ ద్వీపకల్పయుద్ధం లో ఫ్రాన్సు ఓడింపబడింది. దాంతో రష్యా, ప్రష్యా, ఆస్ట్రియాలు భూఖండ విధానం నుంచి వైదొలగాయి. 1812 లో నెపోలియన్ మాస్కో దండయాత్ర ఘోరంగా విఫలమై ఫ్రాన్సు సైనిక శక్తి అణగింది. ప్రష్యా, రష్యా, ఆస్ట్రియా, ఇంగ్లాండ్ లు మరో సంకీర్ణకూటమి ఏర్పర్చారు. 1813 లీప్‌జిగ్ యుద్ధం, 1815 వాటర్లూ యుద్ధం లలో నెపోలియన్ పతనమయ్యాడు.

ఈ విధంగా భూఖండవిధానమనే గొప్ప ఆర్థిక సమర పరీక్ష లో చివరికి ఇంగ్లాండ్ విజయం సాధించింది.

"It is through her commerce that England must be attacked..... To destroy British commerce is to strike England to the heart"

Ans: ఇంగ్లాండ్ శక్తి ని తగ్గిద్దామని నెపోలియన్ మూడు సార్లు ప్రయత్నించాడు. కాని విఫలమయ్యాడు. ఇంగ్లాండును నౌకాయుద్ధం లో ఓడించే శక్తి తనకు లేదని నెపోలియన్ గ్రహించాడు.

ఈ పరిస్థితుల్లో ఇంగ్లాండ్ ను లొంగదీసుకోవడానికి నెపోలియన్ కొత్త వ్యూహాలను పన్నాడు. 17, 18 శతాబ్దాల్లో ఇంగ్లాండ్ వర్తక వ్యాపారాలు బాగా అభివృద్ధి చెంది ఇంగ్లాండ్ ప్రజల్లో చాలామంది వర్తకం పై ఆధారపడ్డారు. ఈ వర్తక వ్యాపారాల్ని స్తంభింపజేసిన పక్షం లో ఇంగ్లాండ్ తన పాదాక్రాంతం కాక తప్పదని తలంచిన నెపోలియన్ వర్తక జాతి (Nation of shopekeepers) పై ఆర్థిక దిగ్బంధం విధించాడు, ఇదే "భూఖండ విధానం" గా పేరొందింది.

"ఇంగ్లాండ్ పైన దాని వాణిజ్యం ద్వారా దాడి చేయాలి..... బ్రిటిష్ వాణిజ్యాన్ని ధ్వంసం చేయడమంటే ఇంగ్లాండు ని దాని గుండె పై గుద్దినట్లే."

Q. "Sweep away, therefore, all the false fabric of society, the world of ugly want and insolent riches miscalled civilization, the oppression miscalled order, the error miscalled knowledge. Level its inequalities, repudiate its learnings, break its functions, shatter its chains."

(Rousseau)

Ans:

A

Q: "European history merged into the history of a nation, one event and one man; the Nation France, the event is French Revolution and the man is Napoleon".

Ans: ప్రపంచం చూసిన అతిగొప్ప సంఘటనలలో ఒకటి ఫ్రెంచి విప్లవం. ఫ్రెంచి విప్లవం సంభవించడం లో

"యూరోపియన్ చరిత్ర ఒక దేశ, ఒక ఘటన, ఒక వ్యక్తి చరిత్ర లో కలిసిపోయింది ; ఆ దేశం ఫ్రాన్స్, ఆ ఘటన ఫ్రెంచి విప్లవం, ఆ వ్యక్తి నెపోలియన్."

ఫ్రెంచి విప్లవానికి ముందు ఇంగ్లాండు లో 1688 లో జరిగిన గ్లోరియస్ రివల్యూషన్ 'దివ్య రాజరికాన్ని' అంతం చేసి ప్రజాసార్వభౌమత్వ సూచనగా పార్లమెంటు ను ఆవిష్కరించింది. 1775-83 లలో అమెరికా విప్లవం ఇంగ్లాండు నుంచి స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం. ఇవి ప్రధానం గా రాజకీయ ప్రభావం గలవి. కాని ఫ్రెంచి విప్లవం ఫ్రాన్సు లోని అన్ని రంగాల్ని - రాజకీయ, సాంఘిక, మత, ఆర్థిక అంశాలన్నింటిని స్పృశించింది, అందుకే దీన్ని "విప్లవాల మాత" గా పిలుస్తారు. విప్లవ పరిధి లోని నిర్వచనాల వల్లనే ఫ్రెంచి విప్లవం తర్వాత అనేక విప్లవాలకి మార్గదర్శి కాగలిగింది.

ఫ్రెంచి విప్లవం అన్ని రంగాల్లో పాత వ్యవస్థ ని పెకలించి ప్రగతిశీల సూత్రాల్ని ఆవిష్కరించడం చే యూరోప్ నే గాక ప్రపంచ దృష్టి నే ఆకర్షించింది.

ఫ్యూడల్ ప్రివిలేజస్ రద్దు, సమానత్వం - స్వేచ్ఛల స్థాపన మొదట ఫ్రాన్సు లో జరిగి తర్వాత మొత్తం యూరోప్ లో జరిగింది. సాంఘిక సమానత్వం గుర్తింపబడింది. వ్యక్తిగత స్వాతంత్ర్యం ప్రాధాన్యం పొందింది.

ఫ్రాన్సు లో ప్రభువర్గం నుండి మధ్యతరగతి కి రాజకీయ అధికారం మారితే ఇది ఇంగ్లాండు లో అరిస్టోక్రసీ నుంచి

ప్రజాస్వామిక మధ్యతరగతి కి అధికారం మారేందుకు దారిచ్చింది.
మధ్యతరగతి వారి ఉదా. లో శ్రామికులు, స్త్రీలు కూడా ఓటుహక్కు
franchise కోసం పోరాటం ఫ్రాన్సు లోనే గాక యూరోప్ అంతటా జరిగింది.

యూరోప్ చరిత్ర లో మొదటిసారిగా ప్రజాస్వామ్య సాంఘిక విలువల్ని మత ఆధిపత్యం నుంచి విముక్తి చేసింది. ప్రపంచానికి మానవతావాదాన్ని అందించింది. ఇంగ్లాండు లో మెథడిస్ట్ ఉద్యమం; బానిసత్వం, బాలకార్మికుల, జైళ్ల సంస్కరణలకై జరిగిన ఉద్యమాలు మధ్యతరగతి ప్రభావం చేతనే.

విప్లవ కాలం లోనే అతన సైనిక విజయాల ద్వారా నెపోలియన్ యూరోప్ దృష్టిని ఆకర్షించాడు. ఇతర మొదటి కాన్సుల్ అయ్యాక తన పోట్లాటల, సైనిక శక్తులచే రెండో సంకీర్ణ కూటమి ని భగ్నం చేశాడు.

నెపోలియన్ పరిపాలనా సంస్కరణలు, ప్రజోపయోగాలు, పబ్లిక్ వర్క్స్ కూడా యూరోప్ దృష్టిని ఆకర్షించాయి. ఇతని కళాపోషణ వల్ల పారిస్ ఖ్యాతి అతని పాలనా కాలం లో రెండింతలై తిరుగులేని భాగ్యభాసురమైన నగరం గా మారింది.

నెపోలియన్ చక్రవర్తి గా (1804 - 1815)

ఒక దశాబ్ది కాలం సైనిక దండయాత్రలతో, రాజ్య విస్తరణతో ఫ్రాన్స్ లో తిరిగి శాంతిని యూరోపియన్ సంక్షోభ పరిచాడు. మూడో సంకీర్ణ రాజ్యాల కూటమి ని విచ్ఛిన్నం చేశాడు. చివరలో నెపోలియన్ ఇంగ్లాండు ను జయించాలని ఆశ్రయం లో బలవంతం గా యూరోప్ పై "భూఖండ విధానాన్ని" రుద్దాడు. ఆకస్మికంగా నిత్యావసర సరుకుల ధరలు, అధిక పన్నులు మొ॥ వాటి కారణం గా యూరోప్ ప్రజ అతని కి వ్యతిరేకమైంది. నెపోలియన్ తన దండయాత్రల వల్ల యూరోప్ లో తనకే తెలియకుండా వ్యాప్తి చేసిన జాతీయత,

ఆధునిక వ్యవస్థలు మొ॥ భావాలచే ప్రేరేపితమైన ఇటాలియన్లు, జర్మన్లు మొ॥ వారు ఆనాటి అధికారాన్ని ఎదిరించడానికి ఉవ్విళ్ళూరు తున్నారు. చివరికి ద్వీపకల్పయుద్ధం, రష్యా పై విఫల దండయాత్ర, నాలుగో సంకీర్ణకూటమి విజయం చిట్టచివరికి వాటర్లూ యుద్ధం లో నెపోలియన్ ఓటమి వరకూ నెపోలియన్ చరిత్ర యూరోప్ చరిత్రగా సాగడం చారిత్రక యదార్థం!

॥Q॥ "It was not a clash of canons, not a battle of boynets, not a war of weapons, but a revolution against unjust privileges and invidious distinctions"

invidious: unpleasant, likely to offend sb.

॥Q॥ "The Revolution of 1789 was much less a rebellion against despotism than a rebellion against inequality"

ఫ్రెంచి విప్లవం ప్రాచీన రాచరికాన్ని కూలదోసి రిపబ్లిక్ స్థాపించడం వాస్తవమే అయినా అది ప్రధానంగా తిరుగుబాటు చేసింది తొలగలేని సాంఘిక అసమానతల పైనే.

18 వ శతాబ్దపు ఫ్రాన్సు లో ప్రధానంగా 'ప్రాధికార వర్గం' 'అప్రాధికార వర్గం' అనే రెండు వర్గాలుండేవి.

<u>ప్రాధికార వర్గం</u>

ఉన్నత మత గురువులు, ప్రభువులు(Nobles) ఇందులో ఉండేవారు. ఫ్రాన్సు మొత్తం జనాభా లో వీరు దాదాపు 1% గా అన్ని ఉన్నతపదవులు ప్రివిలేజిలు వీరి గుత్త అనుభవంలో ఉండేవి.

<u>ఉన్నత మత గురువులు</u>

కార్డినల్స్, ఆర్చ్-బిషప్, బిషప్ మొ॥ వారు. వీరిది

మొదటి ఎస్టేట్. వీరు తమ మతవిధుల్ని నిర్వర్తించి చేసి
భారీ విలాస జీవితానికి అలవాటుపడ్డారు.

ప్రభువర్గం

ఈ భూస్వామ్యులది రెండో ఎస్టేటు. చర్చి, థియేటర్స్ లో మంచి సీట్లు వారికి రిజర్వు చేయబడేవి. పరిపాలన అన్ని ఉత్తమ పదవులూ వారి గుత్తాధిపత్యం లో ఉండేవి.

ఈ స్వాధికార వర్గం (మొత్తం జనాభాలో 1%) ఫ్రాన్సు భూసంపదలో $\frac{1}{5}$ వ వంతు (దేశసంపదలో 40%) కలిగి ఉండేది. ఈ స్వాధికార వర్గం వారి విధుల్ని నిర్వహించాల్సి ఉండదనే పలు రాజకీయ, సాంఘిక, ఆర్థిక ప్రివిలేజిల ను అనుభవించేది. వారు ప్రజల నుంచి పన్నులు, ఫ్యూడలు వసూలు చేసేవారు, కాని వారు ప్రభుత్వానికి ఏ పన్నులూ కట్టేవారు కాదు.

అస్వాధికార వర్గం

మధ్యతరగతివారు, రైతులు, పట్టణ శ్రామికులు [క్రిందిస్థాయి ?మతగురువులు] మొ॥ వారు మూడవ ఎస్టేటు కి చెందుతారు.

మధ్యతరగతి వారు

రాజకీయనాయకులు, వర్తకులు, వైద్యులు, కాపిటలిస్టులు, ప్రొఫెషనల్స్ మొ॥ వారు. వీరు ఫ్రెంచి తత్వవేత్తల రచనల చే తీవ్రంగా ప్రభావితులైరి. స్వాధికార వర్గం చే ద్వితీయశ్రేణి పౌరులుగా చూడబడేవారు. ప్రభుత్వం రాచరికం చే పాలితులు గా చర్చి, ఆర్మీ లో మంచి పదవులు నుంచి వీరు తొలగించబడ్డారు. మొదట్లు, కొంత ఆర్థికస్థోమత గల వీరు సాంఘిక అసమానతల్ని దృష్ట్యా అందించారు. బట్టి విప్లవానికి నాయకత్వం అందించారు.

రైతులు

రైతులు, సెర్ఫులు ఫ్రాన్సు సమాజం లో తీవ్ర దోపిడీ కి గురైనవారు. వారికి సాంఘిక స్వాతంత్ర్యంగాని ఆర్థిక విముక్తిగాని

లేవు. భూస్వామి చెప్పిన పంటనే రైతు వేయాలి. భూస్వామి పెంపుడు జంతువులు చేను మేస్తుంటే రైతులు ప్రశాంతంగా మిగిలి పోవాలి. భూస్వామి మిల్లు లో మాత్రమే రైతు ధాన్యాన్ని గ్రైండింగ్ కి ఇవ్వాలి.

రైతులు చర్చి, రాజ్యం, తమ భూస్వామి లకు వేర్వేరు పన్నులు చెల్లించాలి. చర్చికి Tithes, రాజ్యానికి Taille భూమిశిస్తు చెల్లించాలి. ఆదాయపు పన్ను, Gobelle ఉప్పు పన్ను చెల్లించాలి. ఉప్పు ధర దాని వాస్తవ విలువ ~~క~~ 10 రెట్లు ఎక్కువ ఉండేది. కార్వే = రోడ్డు పన్ను చెల్లించాలి. రైతులు తమ సమీప రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులలో పాల్గొనడం వారి విధి. ~~ఈ~~ నానా రకాల పన్నులూ చెల్లించగా ఫ్రెంచి రైతు కి మిగిలేది మొత్తం ఉత్పత్తి లో 20% మాత్రమే. ఫలితంగా వారికి తిండి కి కూడా కష్టమే. "ఫ్రాన్సులో 90% మంది ఆకలి తో మరణిస్తే 10% మంది తిన్నది అరగక మరణిస్తారు" అని నానుడి. పాండిస్ మోర్స్ 1789-94

పట్టణ శ్రామికులు

పెరుగుతున్న ధరలు వీరిని తీవ్రంగా బాధించాయి. గిల్డ్ వ్యవస్థ, స్వేచ్ఛా వర్తకం లేకపోవడం వారిపై ప్రభావం చూపాయి. ఫలితంగా రైతుల మాదిరిగా మధ్యతరగతి నాయకత్వాన్ని అనుసరించడానికి సిద్ధపడ్డారు.

క్రింది స్థాయి మతగురువులు

ఉన్నత మతగురువులు మత, దైవ కార్యాలు విడిచి భోగలాలస్యా-నికి అలవాటు పడిపోగా క్రింది మతగురువులు పేదరికం భరిస్తూ అన్ని అధికారిక మత కార్యాలూ, దైవ కైంకర్యాలూ చేసేవారు.

ఈ విధంగా ఫ్రాన్సు లో ప్రాధాన్య వర్గానికి అప్రాధాన్య వర్గానికి మధ్య నెలకొన్న సాంఘిక, ఆర్థిక వివక్షతలు/తేడాలు విప్లవ జ్వాలల్ని రగిలించాయి.

"Q" "The ragged, rugged, bare-footed and the hungry masses controlled the very character and the nature of the Revolution and the so-called intellectuals played the role of a second fiddle."

less imp than sb / sth

Ans:

ఫ్రెంచి విప్లవానికి పొలం, వీధి, మార్కెట్ స్థలం ఇవి ప్రధానస్థానం. దాని పద్ధతులు కఠినం గానూ coarse & rough గా ఉండేవి. విప్లవాన్ని సాధ్యం చేసిన ప్రజలకి రాజ్యాంగాలు, [illegible] గురించి విద్య లేదు. అనేక పట్టుల్ని, చెడు అలవాట్లని దాచుకునే ఆడంబరమైన ఆస్థాన వైభవ భాష వారికి లేదు. వారికి చెందిన మిస్టరీ ఏమీ లేదు. వారి ఆలోచనల్ని దాచే పరదా ఏదీ లేదు, వారి శరీరాల్ని కప్పేందుకే అంతంత మాత్రంగా వస్త్రాలున్నాయి. విప్లవం లో రాజకీయాలు రాజులు, ప్రొఫెషనల్ రాజకీయనాయకుల చేతి గా ఉండడం పోయింది. వారు వస్తువులతో వ్యవహరించారు. వారి వెనుక ఆకలిగొన్నవారి భారీ కడుపులు, పిచ్చి మానవ ప్రభావం ఉన్నాయనేది.

1789-1794 ల మధ్య ఫ్రాన్స్ లో ఆకలికి అలమటించే ప్రజలు విప్లవ చర్యల్లో వెళ్ళారు — ఇది ఫ్రెంచి విప్లవ అతి ముఖ్య లక్షణం. రాచరికాన్ని, ఫ్యూడలిజాన్ని, చర్చి ప్రివిలేజీలను రద్దు చేసేలా పిరికి రాజకీయనాయకులని బలవంతపెట్టింది ఈ సామూహికత! గతం లో లాగాని దారుణంగా దోచుకునే వారిపై క్రూరమైన ప్రతీకారాన్ని తీర్చుకుంది వారే. యుద్ధభూమి లో తమ విప్లవాన్ని రక్షించుకునేందుకు తమను వ్యతిరేకంగా వచ్చిన శత్రు [illegible] ప్రష్యా సైన్యాన్ని తరిమి కొట్టింది మట్టి కొట్టు

పాయిన పట్టికాక్ష ఈ సామాన్య జనమే ! ఈ సామాన్య ప్రజ ప్రతీకార జ్వాలల నుంచి ఫ్రెంచి విప్లవం జనించింది, అందుకే అది ప్రారంభమితం గా హింసాత్మకమైంది, భావావేశపూరితమైంది, passionate చైతన్యవంతమైంది, రక్తదాహం కలిగింది. మానవ ఆత్మ (human spirit) చిరకాలంగా అణచబడి అతి తీవ్రంగా అవమానించ బడింది.

టెన్నిస్ కోర్టు ప్రమాణం మొదలుకొని విప్లవాన్ని పారిస్ ప్రజల ఉత్సాహం, ఉద్వేగాలే నడిపాయి. వాస్తవానికి పారిస్ ప్రజలే విప్లవాన్ని నిర్దేశించారు. జాతీయ రాజ్యాంగసభ ని అణచేందుకు లూయీ XVI ప్రయత్నించడం తో రెచ్చిపోయిన ప్రజలు ఆకస్మికంగా దొరికిన ఆయుధాలతో వీధుల్లో వీరవిహారం చేశారు. నెలరోజుల పాటు నగరమంతా బీభత్సకాండ చెలరేగింది. రాజ నిరంకుశత్వానికి దుర్మార్గానికి ప్రతీక అయిన బాస్టిల్ కోట ని ముట్టడించారు. పారిస్ నుండి విప్లవం పల్లెలకు ప్రాకింది. పల్లె ప్రాంతాల్లో రైతులు ప్రభువుల పై తిరుగుబాటు చేశారు. రాజ్యాంగసభ ప్రతినిధుల్ని, పారిస్ ప్రజల్ని అణచేందుకు రాజు సైన్యం పిలిపించి వారికి భారీ విందు ఇచ్చాడు. ఈ సైనికులు విప్లవ పతాకాన్ని అవమానించారు. ఇది తెలిసిన పారిస్ పేద స్త్రీలు ఆకలితో, ఆగ్రహంతో, వీరావేశం తో యాత్ర చేసి రాజకుటుంబాన్ని వర్సై నుండి పారిస్ కి బందీ గా తెచ్చారు. ఈ విధంగా విప్లవం అడుగడుగునా సామాన్య ప్రజలే కీలక పాత్ర పోషించారు, మధ్యతరగతి మేధావులు కేవలం వారికి నాయకత్వం మాత్రమే అందించారు. అందుకే "చిరిగిన, మట్టికొట్టుకున్న, వట్టి కాళ్ల, ఆకలి సామాన్య ప్రజలే విప్లవ లక్ష్యాల్ని స్వభావాన్ని నియంత్రించారు, మేధావుల పాత్ర ద్వితీయమైంది మాత్రమే."

Q: "If France gets cold, Europe sneezes"

Ans: 1789, 1830, 1848 లలో ఫ్రాన్స్ లో సంభవించిన విప్లవాలు, వాటి ప్రభావం కేవలం ఫ్రాన్స్ కే పరిమితం కాక యూరోప్ అంతటా వ్యాపించాయి. దీన్ని గమనించే 1848 విప్లవ కాలంలో ఆస్ట్రియా ప్రధాని మెటర్నిక్ "ఫ్రాన్స్ తుమ్మితే యూరప్ కు జలుబు పడుతుంది" అని వ్యాఖ్యానించాడు.

1789 ఫ్రెంచి విప్లవ ఫలితంగా ఫ్యూడల్ వ్యవస్థ రద్దై స్వేచ్ఛా సమానత్వాలు స్థాపించబడ్డాయి. రాజరికం గా చక్రవర్తి రాచరికం రద్దై ప్రభుత్వాధికారం ప్రభు, మతవర్గం నుండి మధ్యతరగతి వారికి బదిలీ అయ్యింది. ఫ్రాన్స్ లో లోపల జరిగిన ఈ పరిణామాలు తర్వాత యూరోప్ అంతటా జరిగాయి.

ఫ్రెంచి విప్లవ ఫలితంగా మతం రాజ్యం నుండి వేరు చేయబడి యూరోప్ లో లౌకిక భావం ప్రబలింది. 1789 విప్లవం మానవతావాదం అందించింది. యూరోప్ అంతటా బానిసత్వం, బాలకార్మికుల, స్త్రీ సంస్కరణ ఉద్యమాలు జరగడం; ఇంగ్లాండులో మెథడిస్ట్ ఉద్యమం ఈ మానవతావాద ఫలితమే.

ముఖ్యంగా ఫ్రెంచి విప్లవం అందించిన జాతీయతలో, స్వేచ్ఛ భావాలు 'జాతుల స్వీయం నిర్ణయం' భావన కి దారి తీసింది. ఫ్రెంచి విప్లవ అనంతరం యూరోప్ అంతటా మరి ముఖ్యంగా ఇటాలియన్లు జర్మన్లు జాతీయోద్యమాలు చేశారు.

ఫ్రెంచి విప్లవం ప్రజాస్వామ్యాన్ని కూడా ఎదిరించింది. రాజు ప్రయోజనాలు జాతిరాజ్య ప్రయోజనాలు ఒకటి కావని గుర్తించింది. అందువల్ల రాజ్యాంగం, రిపబ్లిక్ లు ఏర్పడ్డింది. యూరోప్ అంతటా ప్రజలు రాచరికాన్ని కూల్చి లేదా వారిచేతనే తమకు వీలైన మార్పులతో అందించే రాజ్యాంగాన్ని ఏర్పరిచారు.

ఫ్రెంచి విప్లవం అందించిన 'రొమాంటిసిజం'

సంప్రదాయాల్ని కాదని మానవ జీవితాన్ని వేలువ పునాది గా ఏర్పర్చింది. ఈ రొమాంటిసిజం ప్రభావం ఐరోపా సాహిత్యం మీద విరివిగా పడింది.

ఫ్రాన్సులో 1830 జూలై విప్లవం రావడానికి ప్రధాన కారణం 10 వ ఛార్లెస్ నిరంకుశ నియంతృత్వ రాచరికం. ప్రజలు ఇది భరించలేక తిరుగుబాటు చేసి మూడు రోజులు పోరాడి రాజసైన్యాన్ని ఓడించారు. ఫ్రెంచి ప్రజలు ఛార్లెస్ మనుమణ్ణి కాదని 'లూయీ ఫిలిప్ప్'ని తమ రాజుగా ఎన్నుకున్నారు. దీంతో ఐరోపా రాజ్యాలలో అణచబడిన జాతీయ ఉదారవాదులకు జూలై విప్లవం స్ఫూర్తినిచ్చింది. ఫలితంగా ఈ విప్లవం బెల్జియం, ఇంగ్లాండు, స్పెయిన్, పోర్చుగల్, పోలాండ్, జర్మని, ఇటలీలలోకి వ్యాపించి ఐరోపాని కుదిపి వేసింది. కాని ఆస్ట్రియా అవిరళ ప్రయ సంవత్సరాలలో మెటర్నిక్ ఈ విప్లవాన్ని అణచివేశాడు.

లూయీ ఫిలిప్ మొదట్లో బాగానే ఉన్నా క్రమంగా ప్రజాభిమానం కోల్పోయాడు. కార్మికులు, రిపబ్లికన్లు అతన్ని వ్యతిరేకించారు. చివరికి ప్రజలు లూయీ, ప్రధాని గిజోట్ ల చర్యలు భరించలేక తిరుగుబాటు చేసి విజయం సాధించారు. ఫ్రాన్సు లో రెండవ రిపబ్లిక్ ప్రభుత్వం ఏర్పడింది. 1830 విప్లవం మాదిరి గానే ఈ 1848 ఫిబ్రవరి విప్లవం కూడా ఐరోపా అంతటా ప్రభావం చూపింది. ఆస్ట్రియా, బొహీమియా, హంగేరి, ఇటలీ, జర్మనీ లలో తిరుగుబాట్లు చెలరేగాయి. మెటర్నిక్ పతనమై ఆస్ట్రియా, ప్రష్యా లలో ఉదార సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇటలీ, జర్మనీ లలో జాతీయ భావం దృఢంగా నాటుకున్నది. బొహీమియా, హంగరీ లలో తిరుగుబాట్లు అణచబడినా విప్లవ భావాలు మాత్రం బాగా వ్యాపించాయి.

ఈ విధంగా "ఫ్రాన్సు తుమ్మిన ఐరోపాకి జలుబు పట్టును" అన్న మెటర్నిక్ మాటలు అక్షర సత్యాలు.

"Q" "Perhaps no legislative body in the history had been called upon to solve such knotty problems as those which confronted the National Convention at the beginning of its session"

Ans:

1792 - 95 మధ్యకాలం లో ఫ్రెంచ్ జాతీయ కన్వెన్షన్ ఎదుర్కొన్న సమస్యల్ని పేర్కొంటూ ప్రొ॥ HAYES

నేషనల్ కన్వెన్షన్ సమస్యలు పుం.పే. 40 B.A. Guide

"చరిత్రలో జాతీయ కన్వెన్షన్ దాని తొలి సమావేశాల కాలం లో ఎదుర్కొన్న క్లిష్ట సమస్యలు ఏవైనా ఇతర శాసనసభా అలాంటి వాటిని ఎదుర్కొని ఉండవు."

అని అన్నారు.

కన్వెన్షన్ ఎదుర్కొన్న అతిముఖ్యమైన అత్యంత సమస్య రాజు! చివరికి రాచరికాన్ని రద్దు చేసి రాజుని విచారించి వెంటనే మరణశిక్ష అమలు చేశారు.

రాజు మరణం ఫ్రాన్సు లో తిరుగుబాట్లు, అల్లరులు, ఘర్షణలకు దారితీసి శాంతి లేకుండా పోయింది. శాంతిని తిరిగి స్థాపించేందుకు గాను పలు చర్యలు తీసుకున్నారు.

1) కమిటీ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ

ఇది సర్వాధికారాలు కలిగి జాతీయ కన్వెన్షన్ మీద కూడా ఆజ్ఞలు జారీ చేయగలదు. ఇది అసలైన ప్ర.భు. అయింది.

2) ది లా ఆఫ్ సస్పెక్ట్స్

ఇది ఎవరినైనా రాచరికం కి మద్దతిస్తున్న వారిగా అనుమానించగలదు. ఈ నిందితుల్ని జైల్లో పెట్టడమో లేదా విప్లవ ట్రిబ్యునల్ ముందుంచడమో చేస్తారు.

3) విప్లవ ట్రిబ్యునల్

నిందితుల్ని వేగంగా విచారించేందుకు ఉద్దేశించిన అసాధారణ క్రిమినల్ కోర్టు

4) విప్లవ సేవలు

ఇప్పుడు శిక్ష లను గిలొటిన్ కి అమలు చేసేవారు. వీటి సహాయం తో అంతరంగిక కొంత భద్రతలు స్థాపించ బడ్డాయి.

ఫ్రాన్స్ లని విప్లవ ప్రభుత్వాన్ని కూల్చి రాచరికాన్ని తిరిగి స్థాపించాలనే కాంక్షతో ఆస్ట్రియా, ప్రష్యా, ఇంగ్లాండ్, హాలాండ్, స్పెయిన్, సార్డీనియా వంటివి ఫ్రాన్స్ పై దండెత్తాయి. ఫ్రెంచి విప్లవ సైన్యం వారిని తరిమి కొట్టి విప్లవాన్ని కాపాడింది.

జాతీయ కన్వెన్షన్ రాచరికాన్ని రద్దు చేసి ఏర్పడ్డ రాజకీయ శూన్యతని 'మొదటి ఫ్రెంచి రిపబ్లిక్' ఏర్పాటు ద్వారా తొలగించింది.

దేశవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న న్యాయస్థానాలు, తూనికలు కొలతలు, కరెన్సీ మొ॥ వాటికి బదులుగా ఏకరూపత గల చట్టాలు, ప్రమాణాలు, కరెన్సీ ప్రవేశపెట్టేందుకు కన్వెన్షన్ కృషి చేసింది. ఎమిగ్రేల ఆస్తుల్ని స్వాధీనం చేసుకుంది. విశాల ఎస్టేట్ల ను ముక్కలు గా చేసి చౌక గా రైతుల కి అమ్మి రైతు-యజమానుల్ని సృష్టించింది, ఈ ఎస్టేట్ల కు పరిహారం ఇవ్వలేదు. నిత్యావసర వస్తువులైన ఆహార ధాన్యాలు మొ॥ వాటి ధరలు ఫిక్సెడ్ గా నిర్ణయించబడ్డాయి. కొరత గా ఉన్న నిత్యావసర వస్తువుల్ని కన్వెన్షన్ రేషనింగ్ ద్వారా కాపాడింది.

కన్వెన్షన్ చర్యల్లో అతి శ్రేష్టమైనది రాజ్యాంగ రూపకల్పన. ఇది 1795 లో కన్వెన్షన్ పూర్తి కావించింది. రిపబ్లిక్ ఫ్యాబ్రిక్ కొనసాగించుతూనే ధనిక వర్గాల డామినేన్స్ ని కూడా కొనసాగించారు. నిరుపేదల కి ఓటు హక్కు లేదు. ప్రభుత్వ ఆఫీసుల కి అభ్యర్థుల కి కొంత సంపద అర్హత గా ఏర్పర్చారు.

"Q" Prof. Selvimini

"It was precisely b'se of the more favourable conditions prevailing in the social life of France that the revolutionary crisis broke out there rather than elsewhere in Europe."

Ans: ఫ్రాన్స్ లోనే విప్లవం ప్రజ్వరిల్లడానికి అక్కడి అనుకూల సాంఘిక వాతావరణమే కారణం.

1) ఫ్రాన్స్ లో మాదిరిగా మరే దేశం లోనూ సాధారణ, మత ప్రభువులు / గురువులు వారి ప్రాముఖ్యతలను పూర్తిగా వదిలేసి విలాసాల కోసం (వెర్సైల్స్ లాంటి) కేంద్ర అధికారం చుట్టూ గుమిగూడడం జరగలేదు. స్థానిక పరిపాలన ని నాబిలిటి నియంత్రణ నుంచి తొలగించడం దాన్ని paralyse చేసింది, అది రాజకీయ distress కి దారి తీసింది.

2) ఫ్రెంచి మధ్యతరగతి వర్గం వారు సాంఘికంగా అనేక ద్వితీయశ్రేణి వారుగా పరిగణించబడం ఒప్పుకోలేకపోయారు. వీరి వర్గ చైతన్యం సాంఘిక distress కి దారి తీసింది.

3) ఫ్రెంచి రైతులు వారి స్వేచ్ఛ, సమానత్వ భావాలు తెలిసినవారు. మరోవైపు అధిక పన్ను బాధలు తెచ్చిన / అనుభవిస్తున్నారు. క్రమంగా ఫ్యూడల్ నిరంకుశత్వాన్ని ఎదిరించేందుకు సిద్ధపడ్డారు. క్రూర పన్నుల విధానాన్ని గర్హించారు. మధ్యతరగతి నాయకులు ఈ రైతుల్ని చేరదీసి విప్లవం ప్రజ్వరిల్లే వాతావరణాన్ని అందించారు. యూరోప్ లోని ఇతర దేశాల రైతులు ఫ్యూడలిజం, సెర్ఫడం ల చేత మరీ తీవ్రంగా అణచివేయబడ్డారు, వారు స్వేచ్ఛ, సమానత్వం వంటి ఆదర్శాల్ని అర్థం చేసుకోగలిగినంతగా ఎదగని అమాయక స్థితిలోనే ఉన్నారు.

4) దేశపు మొత్తం రాజకీయ పరిపాలనా జీవితానికి కేంద్రం కాగలిగిన శక్తివంతమైన రాజధాని నగరం ఫ్రాన్స్ కి మాత్రమే ఉంది. అందువల్ల విప్లవ శక్తుల పారిస్ పై నియంత్రణ సాధించగానే మొత్తం దేశం వారికి దాసోహమన్నది.

5) ఫ్రాన్స్ లో ప్రావిన్సుల్లోని విప్లవ సంక్షోభం రాజధాని పై దాదాపుగా అదే తీవ్ర ప్రభావాన్ని చూపేది. ఫ్రాన్స్ లో అతి ప్రముఖమైన నగరం పారిస్ అంటారు. పరిపాలన లో కేంద్రీకరణ; అద్భుతమైన కమ్యూనికేషన్ సదుపాయాలు (పారిస్ కి దేశం లోని ఇతర ప్రాంతాలకి మధ్య నెలకొన్న) దీనికి కారణం.

ఇతర దేశాల్లో అధికార కేంద్రీకరణ ప్రాథమిక స్థాయిలోనే ఉండడమో లేదా అసలు లేకపోవడమో జరిగింది. ప్రావిన్షియల్ జీవితం దాదాపుగా అటానమస్ గానే ఉండేది. అందువల్ల ఒక ప్రాంతం లో తలెత్తిన ఆందోళనలు మొత్తం దేశం లో ప్రాంతాలని ధ్వంసం చేయాలని ఏమీ లేదు.

6) విప్లవం రావడానికి 2 సం॥ ముందు పంటలు విఫలమయ్యాయి. ఫలితం గా నిత్యావసర సరుకుల ధరలు 65% పెరిగాయి. ఇది రైతుల జీవితాన్ని దుర్భరం చేసింది. దాంతో వారు తమ ఆవాసాన్ని, ఆహారాన్ని వెదుక్కుంటూ పారిస్ చేరారు. వారి ఆశలు అడియాసలయ్యాయి. ఇది ప్రఖ్యాత 'పారిస్ మాబ్' ని సృష్టించింది. నిరుద్యోగులు, ఆకలిగొన్న, మట్టిగొట్టుకుపోయిన వారి గుంపులు – వారు "విప్లవ వాతావరణాన్ని" విజయవంతం గా సృష్టించారు -- ఇది అంతిమంగా విప్లవాన్ని సృష్టించింది. పారిస్ మాబ్ పారిస్ పై నియంత్రణ సాధించగానే మొత్తం దేశమంతా paralyse అయ్యింది.

రైతుల పై పన్నులు పెంచాలని నిర్ణయించిన రాజు అధికారాన్ని ప్రశ్నించారు. ఎస్టేట్- జనరల్ సమావేశపర్చాలని కోరారు. ఈ పరిస్థితుల్లో 16 మే 1789 లో ఎస్టేట్- జనరల్ సమావేశపర్చాడు. ఇది విప్లవ ఆరంభానికి సూచన, సంకేతం అయ్యింది.

quotation: "The French Revolution" ఫ్రా॥ సెల్వేమిని

ఫ్రాన్సు లోనే విప్లవం రావడానికి గల కారణాలు

1) ఫ్రెంచి ఫ్యూడలిజం
2) జ్ఞానోదయమైన మధ్యతరగతి వర్గం
3) ఆర్థిక విపత్తు
4) అనుకూలమైన విప్లవ వాతావరణం

చూడు. గోపాల రెడ్డి మెటీరియల్ p. 175

Q. "The French Revolution was the source and origin of all the present communist, anarchist, and socialist conceptions."

Ans: ప్రిన్స్ క్రోపోట్కిన్ తన "ది గ్రేట్ ఫ్రెంచ్ రివల్యూషన్" గ్రంథం లో ఫ్రెంచి విప్లవ ఫలితాల్ని చర్చిస్తూ అది ఏ సోషలిజానికి బీజాల్ని నాటిందని చెబుతారు

"ప్రస్తుతపు అన్ని కమ్యూనిస్టు, అరాచక, సామ్యవాద భావాలకి ఫ్రెంచి విప్లవమే మూలం, పుట్టుక"

అని అన్నారు.

ఫ్రెంచి విప్లవం కమ్యూనిజం కి తన వారసత్వాన్ని విడిచి వెళ్లింది. రాబస్పియర్ కేవలం మిగులుగా ఉన్న ఆహారపదార్థాలు మాత్రమే వర్తక సరుకు కాగలదని అన్నాడు. అందరికీ అవసరమైనది అందరికీ చెందాలి కాబట్టి ఉన్న జీవితావసర సరుకుల విషయం లో రేషనింగ్[1] ప్రవేశ పెట్టారు. అందరికీ జీవించడానికి కావాల్సిన ఆహార[2] హక్కుని గుర్తించడం, దాని ఉత్పత్తికి కావాల్సిన భూమి పై[3] హక్కు గుర్తించడం చేశారు. ఒక వ్యక్తి, అతని కుటుంబం కలిసి సాగు చేయగల భూమి కంటే ఆ కుటుంబం ఎక్కువ భూమి[4] ని కలిగి ఉండడాన్ని కాదా నిషేధించారు. వర్తకం, పరిశ్రమల్ని[5] సమాజపరం/

anarchist: ఆస్ట్రియా తో యుద్ధం రాజరిక ఆస్తిని భస్మం చేసింది. సెప్టెంబరు వధలు విప్లవ కారణాల్ని విషయాల్ని నగుబాటు చేసాయి. పాత వ్యవస్థ పై పోరాటం ఇప్పుడు అరాచకం గా దిగజారింది. ఫ్రాన్సు మరొక సారి యొక్క దారుణ ఫలితాల్ని చూడాల్సి వచ్చింది.

మరొక సంస్కరణ ని అరాచకం గా, శిక్ష ని త్రైసెన్న గా భాష్యం చెప్పుకొంది. ఫ్రెంచి విప్లవానికి మచ్చ తెచ్చిన తీవ్ర చట్టంతరీకరణ (...)

కమ్యూనిస్టు వైన చేయడానికి యత్నించడం మొ॥ వన్నీ నేడు మనం కమ్యూనిజం గా అవలంబిస్తున్న కార్యక్రమాల కి మూలాల్ని కలిగిస్తాయి అనేవి కలిగి ఉన్నాయి. అలాంటి కమ్యూనిస్టు కార్యక్రమాల్లోంటికి ఇవి పీఠిక వంటివి — అని ప్రొ. మాటిన్ అభిప్రాయపడ్డారు.

ఫ్రెంచి విప్లవం ఫ్యూడలిజాన్ని[6] రద్దు చేసి సాంఘిక సమానత్వాన్ని గుర్తించింది.

మార్క్సు మతం మత్తుమందు[7] వంటిది అన్నాడు. ఐరోపా లో మొదటిసారి గా మతాన్ని రాజ్యం నుంచి వేరు చేసింది ఫ్రెంచి విప్లవమే. 'మతం విశ్వాసం కాదు హేతువు, థియాలజీ కాదు ఫిలాసఫీ అన్నది అన్ని సాంఘిక, రాజకీయ చర్యలకి మార్గదర్శకమైంది'. తర్వాతి కాలంలో కమ్యూనిజం కూడా మత వ్యవస్థని పూర్తి గా నిరసించింది.

ఫ్రాన్సు లో విప్లవ ప్రభుత్వం చర్చి[8] ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడం తో 'ఆస్తుల పవిత్రత' భావం బలహీనపడింది. ఫలితంగా సామ్యవాదం కేవలం ఊహాత్మక సిద్ధాంతం స్థాయి నించి రాజకీయ కార్యక్రమం స్థాయి కి ఎదిగింది.

ఎమిగ్రేల ఆస్తుల[9] ప్రభుత్వపరమై (జాతీయ కన్వెన్షన్ కాలం లో) వాటిని దిగువ వర్గాల ప్రజలకు ఉ వినియోగించారు. పెద్ద పెద్ద భూస్వాముల ఎస్టేట్లను చిన్న చిన్న భాగాలుగా విభజించి సులభ వాయిదా పద్ధతిలో అమ్మకానికి పెట్టారు. ఇంతకు ముందులా కాక స్వాధీనం చేసుకున్న ఎస్టేట్ల కు పరిహారాన్ని ఇవ్వలేదు!

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి నిర్బంధ రుణ సేకరణ చేశారు. పెద్ద ఆస్తులపై[10] పన్నులుగా వీటిని భావించొచ్చు. ధరలు పెరగకుండా ఎన్నో చర్యలు చేశారు. ప్రతి వస్తువుకి గరిష్ట ధరను నిర్ణయించడం, ధాన్యం లాంటి అత్యవసర వస్తువుల ధరలను నిర్ణయించడమే గాక జీతాల పైన కూడా నియంత్రణను విధించి వినిమయ ధరలు

[illegible] (Religiousness), [illegible]

పెరగకుండా జాగ్రత్త పడ్డారు. అందరూ సమానమేనన్న సిద్ధాంతాలకు పరిపూర్ణతను కల్పిస్తూ ప్రజలందరూ పౌరులేనని ప్రకటించారు.

ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వ నియంత్రణ అన్నది ఫ్రెంచి విప్లవం లో కల్పించిన ఒక సోషలిస్ట్ సామ్యవాద/ సోషలిస్టు లక్షణం.

అందుకే "French Revolution laid the egg of socialism which was later hatched by Karl Marx" అంటారు.

Q. In Congress of Vienna 'there was little that was permanent and much that was temporary'.

Ans: యూ.పే. 193 గోపాల్ రెడ్డి మెటీరియల్

Q. "The issue at Vienna, then, was not Reform against reaction"

Ans: "వియన్నా కాంగ్రెస్ లో తిరోగమనవాద శక్తుల & వ్యతిరేకంగా సంస్కరణలు వివాదం జరగలేదు."

వియన్నా ఒప్పందం ఉదారవాదుల ఆశల్ని వమ్ము చేసింది. న్యాయబద్ధత (legitimacy) పేరుతో విప్లవ రాజ్యాల్లో తిరోగమనవాద పాలకులను పునరుద్ధరించారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఆ తీవ్ర ఆకాంక్షలకు భిన్నంగా ... స్పెయిన్, నేపుల్స్ లలో వలె మళ్ళీ ముఖ్యంగా ... మళ్ళీ నిలిపారు.

రియాక్షనరీ, కన్సర్వేటివ్ శక్తులు మూర్తీభవించిన మెటర్నిక్ యూరోప్ ని పోలీసింగ్ చేయ సంకల్పించాడు. అతని ప్రకారం ప్రజాస్వామ్యం "పగటి కాంతి ని కటిక చీకటి గా మార్చగలదు." అతడు ఫ్రెంచి విప్లవాన్ని "తగ్గించాల్సిన వ్యాధి, ఆర్పాల్సిన అగ్నిపర్వతం, వేడి ఇనుము తో కాల్చాల్సిన పుండు, అది పళ్లు తెరిచిన హైడ్రా.. సాంఘిక క్రమాన్ని మింగి వేయడానికి నోరు తెరిచిన హైడ్రా."

అయితే వియన్నా కాంగ్రెస్ అరిస్టోక్రాటిక్ కాంగ్రెస్, వీరికి ఫ్రెంచి విప్లవం అందించిన జాతీయతా, ప్రజాస్వామ్యం భావాల పై ఏవగింపు. వీరు యూరోప్ ని తమ సొంత ఆస్తి లాగా ఇష్టానుసారంగా పంచుకోవడం, విభజించి అమ్మడం చేశారు.

వియన్నా కాంగ్రెస్ లాంటి ప్రగతి నిరోధక శక్తులు (రియాక్షనరీ శక్తులు) జాతీయతా ని విస్మరించారు. ఉదాహరణకి పోలాండ్ ని రష్యా క్రింద ఉంచి పోలిష్ జాతీయోద్యమాన్ని దెబ్బ తీశారు. ఫలితంగా 19 వ శతాబ్దం అంతా పోలిష్ ప్రజలు తమ స్వాతంత్ర్యం కోసం[2] పోరాటం చేస్తూ నానాకష్టాలు పడాల్సివచ్చింది. జర్మనీ కాన్ఫెడరేషన్ పై ఆస్ట్రియన్ డామినేషన్ ఏర్పాటు చేసి ఐక్య జర్మనీ కల ని కల్ల చేశారు. లొంబార్డీ[3], వెనీషియాల్ని ఆస్ట్రియా లో కలపడం, మధ్య ఇటలీ రాష్ట్రాల్లో పోప్ నియంత్రణ, సిసిలీ నేపుల్స్ లలో బోర్బన్ల పాలన ఏర్పడడం తో ఇటలీ జాతీయతా ని వియన్నా కాంగ్రెస్ కాలరాసి నట్టయ్యింది.

వీరు కి వియన్నా కాంగ్రెస్ న్యాయబద్ధత (legitimacy) మీద ఆధారపడినప్పటికీ ఆచరణ లో వియన్నా నేతలు దాన్ని బహిరంగంగానే ఉల్లంఘించారు. ఇటలీ రిపబ్లిక్ కి ఈ వెనిటియా మీద స్వతంత్ర్యాన్ని ఆమోదించక పోవడం తీవ్రంగా విమర్శింపబడింది. చాలా కాలాల నుంచి జెనోవా, వెనిస్ లు రెండూ సుదీర్ఘమైన మరియు వైభవోపేతమైన స్వాతంత్ర్య చరిత్ర కలిగినవి. కాని గట్టి చప్పుడు కాకుండా ఈ రెండింటి స్వాతంత్ర్యాన్ని హరించారు. ఫ్రాన్స్ కి వ్యతిరేకంగా ఉత్తర ఇటలీ ప్రయోజనాల కారణం వల్ల ఇలా చేశారు. వెనిస్ ఆస్ట్రియా ఆధిపత్యం క్రింది కి, జెనోవా సార్డీనియా క్రింది కి వచ్చాయి.

పాత ప్రభుత్వాన్ని అప్పుడున్న వాళ్ళని కాపాడ్డం వియన్నా లక్ష్యం గా చెప్పబడినా ఆచరణ లో మాత్రం పెద్ద రాజ్యాల లాభం కోసం చిన్న చిన్న రాజ్యాల్ని క్రమంగా బలి చేశారు.

వియన్నా నేతలకు ప్రజాభిప్రాయం పట్ల గౌరవం, విలువ లేవు. అందుకే ప్రజాభీష్టానికి విరుద్ధంగా స్వీడన్, నార్వే కలిపి యూనియన్ ఏర్పరిచారు. హాలాండ్ - బెల్జియం యూనియన్ కూడా ప్రజాభీష్టానికి వ్యతిరేకమే. ఫలితంగా ఈ యూనియన్లు త్వరలోనే విప్లవ బాట ద్వారా విడిపోయాయి. 1815 తర్వాత యూరప్ చరిత్ర ప్రధానంగా ఈ వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడం గానే సాగింది.

Q. "The Napoleonic code was at once a summary and a correction of the Revolution" Comment 135

Leo Ger Show

Ans: నెపోలియనిక్ కోడ్ ప్రధానం గా జాతీయతా స్వభావం గలది. విప్లవపు సాంఘిక విజయాల్ని అది పొందుపర్చుకొంది, కాని పాక్షికం గా అది ఫ్రాన్స్ ప్రాచీన సంప్రదాయాలు, మానవ స్వభావం లోని అధికార భావనలని కూడా కలిగి ఉంది, విప్లవ నాయకులు భారీ పదజాలానికి తావిచ్చిన లౌకిక అనిర్దిష్టపు ప్రతిపాదనలు మొ॥ వాటిని సరిదిద్దేందుకు ఇలా పాక్షికం గా వెనక్కి వెళ్లడం జరిగింది. అందుకే లీ గెర్ షా

"నెపోలియనిక్ కోడ్ ఏక కాలం లో విప్లవ సారాంశాన్ని విప్లవాన్ని సరిదిద్దే అంశాల్ని కలిగి ఉంది."

అని అన్నారు.

ఫ్రాన్స్ చిరకాలం గా ఎదురు చూస్తున్న న్యాయసూత్రాల్లో ఏకరూపతని అందించింది. సివిల్ చట్టాన్ని మతం నుంచి వేరు చేసి రాజ్యాన్ని లౌకికం గా మలిచింది. విప్లవ సూత్రమైన సమానత్వాన్ని చట్టబద్ధం చేసింది — వారసత్వ నాబిలిటీ తిరిగి ఏర్పాటు చేయబడ లేదు. భూమి, వారసత్వ హక్కుల సమానత్వం విషయాల్లో ఇది విప్లవ సూత్రాల్ని అనుసరించింది. పెద్దకొడుకు ప్రత్యేక భావనని కాదని వారసులందరికీ ఆస్తిలో సమాన వాటా ని కల్పించింది.

బోనపార్టే యొక్క అధికార దృక్పథం చాలా స్పష్టంగా కన్పిస్తుంది, కచ్చితంగా కుటుంబ జీవిత విధానాన్ని కాపాడే విషయం లో. రాజ్య నియంత్రణ భావన ని కుటుంబం లో ప్రవేశ పెట్టి తండ్రికి తిరుగులేని అధికారం

అందించాడు.

నెపోలియానిక్ కోడ్ లో (స్త్రీ) స్థాయిని స్పష్టంగా దిగజార్చారు. భార్యని భర్త అధికారానికి లోబర్చడం, వారి ఉమ్మడి ఆస్తిని నియంత్రించే అధికారం ఆమెకివ్వక పోవడం, ఆమె తన పేరు మీద ఆస్తి కలిగి ఉండాలంటే భర్త నించి రాతపూర్వక అంగీకారం పొందడం అవసరమని మొ॥ నియంత్రణలో ఆంక్షలెన్నో ఉన్నాయి. భార్యాభర్తల పరస్పర అంగీకారం తో విడాకుల హక్కు ఇవ్వబడింది, అయితే అది కుటుంబ పెద్దల కి/ని కాపాడేలా/లోబడేలా చట్టాలు చేసున్నారు.

విప్లవ శాసనాలతో పోలిస్తే ఇది ప్రగతి నిరోధక మైనది (రియాక్షనరీ) గానూ, పాత కాలపు శాసనాలతో పోలిస్తే విప్లవాత్మక మైనది గానూ కన్పిస్తుంది. కోడ్ చట్టాల స్పష్టత కలిగి ఉంది. విప్లవ శాసనాల్ని వ్యవస్థీకరించబడాలని, నియంత్రించబడాలని వెల్లడయ్యే మానవ, న్యాయ సంప్రదాయాల్ని అద్భుతంగా ఆపాదించింది. దాని లోపాల్ని పరిగణించినా ఇంకా ఈ కోడ్ సమకాలీన యూరోప్ లోని మరే ఇతర సివిల్ కోడ్ కన్నా మెరుగైనదే!

విప్లవ ఫలితాలైన సాంఘిక సమానత, మత సహనం, సేర్ఫ్ బానిసత్వ విముక్తి, భూస్వామ్యాధికారాల రద్దు ఈ కోడ్ లో చట్టబద్ధం చేయబడ్డాయి. పౌరులందరికీ ఒకే శిక్షా స్మృతి ఇవ్వడం ద్వారా చట్టం ముందు అలా అందరూ సమానమేనని చాటింది. నేషనల్ కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ చిత్రహింస, ఉరి శిక్ష లను రద్దు చేసింది. కాని నెపోలియన్ కోడ్ లో మరణశిక్ష, పోలీసులు చిత్రహింసని కావాల్సినప్పుడు వాడడం అనుమతించబడ్డాయి. పౌరుడు కనీసం సిద్ధాంత రీత్యా అయినా ఇష్టారీతి అరెస్టులు, జైలు నిర్బంధాల నించి చట్టబద్ధంగా రక్షించబడ్డాడు. పాత కాలం కంటే విచారణ పద్ధతి చాలా మెరుగైన జ్యూరీ విధానం కూడా ప్రవేశపెట్టబడినా నేరస్థులందరికీ పబ్లిక్ ట్రయల్,

(సంస్థలతో కూడిన) జ్యూరీ సముదాయం తప్పనిసరిగా ఏమీ కల్పించబడలేదు.

"Q" "If monarchical misrule ignited French Revolution lofty ideas both inspired and sustained it." Comment.

Ans: ఫ్రెంచి రాజు నిరంకుశ. మనుపటి లూయిస్ XIV వంటి రాజులు ఆడంబర సింహాసనం, కాలబల సైన్యం ఆధారంగా ఆడంబరం లో ఇతడు విఫలమయ్యాడు. క్రమంగా ఫ్రెంచి రాజరికం 8 కేంద్రీకృతంగా ఉన్న అరిస్టోక్రసీ తో అధికార ప్రభుత్వం సంబంధాలని కలిగి ఉంది. అది (1) అన్ని ప్రాతినిధ్య సంస్థలని నాశనం చేయడమో లేదా తీవ్రంగా నియంత్రించడమో చేసింది. ఎస్టేట్స్-జనరల్ (2) ఆచరణలో ఎత్తివేయబడింది. (3) ప్రావిన్షియల్ ఎస్టేట్స్ నాశనం చేయబడ్డాయి. (4) మున్సిపల్ సంస్థలు అన్నీ ప్రభుత్వ నియంత్రణ క్రిందికి తేబడ్డాయి. (5) ప్రొటెస్టాంటిజం, (6) ... జాన్సెనిజం అణచివేయబడ్డాయి. (7) రాజరికం విధానాల రూపకల్పనకి సాధనంగా మారిపోయింది. రాజరికం విధానాల ... శ్రద్ధ, జాగ్రత్త అలాంటి దేశభక్తి గాని ఏ సాధనాలు ... గాని చూపలేదు. సంపూర్ణంగా ... రాజు తన పరిధిని (realm) వ్యక్తిగత, సొంత ఆస్తుల (possessions) (8) ఎస్టేట్ గా భావించాడు. ... ప్రజాధనాన్ని (9) దుర్వినియోగం చేశాడు. ఇవన్నీ ఫ్రెంచి ప్రజల్ని రాజుకి రాజరికానికి వ్యతిరేకంగా ప్రేరేపించాయి.

18 వ శతాబ్దం నాటి మేధావుల కొత్త, భావ ... రాజరికం పట్ల అభిప్రాయాలని

ప్రవేశించటము దాక రాజరికపు మద్దతుదారుల వత్తిడి దాన్ని బలపరిచేలా చేయగలిగాయి. నాటి కాల్పనిక రచనలు ప్రజల లో ఫ్రాన్స పునరుజ్జీవనాన్ని గురించిన ఆశల్ని నమ్మకాన్ని నింపాయి. నియంతృత్వ రాజరికం పై వారి విమర్శలు, కొత్త తరం కొత్త యుగం ఆదర్శవం పై వారు వెలిబుచ్చిన ఆశలు ఫ్రాన్స్ లో విప్లవ జ్వాలల్ని అరిపోకుండా రక్షించాయి.

Q4 "The French Revolution was as much a war of ideas as of bayonets"

Ans: ఫ్రెంచి విప్లవం ఎంతగా ఆయుధాల యుద్ధమో అంతగా ఆలోచనల యుద్ధం కూడా. ప్రభుత్వం యొక్క కొత్త సూత్రాల్ని, సాంఘిక వ్యవస్థ కి చెందిన కొత్త ఆలోచనల్ని, మానవ హక్కుల కి చెందిన కొత్త సిద్ధాంతాలను సుదూరంగా వ్యాప్తి చేసింది, ఫలితంగా యూరోప్ లో పాదుకొని ఉన్న పాత సంప్రదాయాలకి వ్యవస్థలకి సవాలు విసిరింది. పాత వ్యవస్థ అధికారం, వర్గ ప్రివిలేజిలు, సంపూర్ణ(absolute) పాలన మొ॥ వాటితో నిండింది. వీటి పై ఫ్రాన్స్ నించి కొత్త ఆలోచనలు ప్రవహించి అప్పటికే క్షయకరంగా చెంది శిథిలమైన ఈ వ్యవస్థల్ని ఊడ్చి వేసేసాయి. ఇది కొత్త భావాలు వ్యవస్థలు ఉదయించేందుకు బాటలు పర్చింది. సైన్యాల దండయాత్రని నిరోధించవచ్చు, కాని ఆలోచనల దండయాత్రని నిరోధించ శక్యం కానిది. అందువల్ల ఫ్రెంచి విప్లవం అందించిన ఆలోచనల ప్రవాహం మొత్తం యూరోప్ ని చుట్టివేసి నాటున్న సాంఘిక, రాజకీయ వ్యవస్థలకి షాక్ ఇచ్చింది.

వాస్తవమేమిటంటే యూరోప్ లోని పాత క్రమం దాని ఉపయోగానికి మించి ఇంకా జీవించి ఉంది. అది ఆ కాలానికి అప్పటికే కాలం చెల్లినదైపోయింది. ఆ పాత వ్యవస్థ కేవలం అనవసరమైంది గా కాక ఇంకా చెప్పాలంటే మోసగించేది గా ఉంది. అందువల్ల కొత్త ఆలోచనలు ఉదయించగానే ఆ గందరగోళం మధ్య అది కూలిపోయింది. సుదీర్ఘ కాలం నుంచి ప్రివిలేజిలు, సంప్రదాయాలు, అధికార అణచివేతల మధ్య బతుకుతున్న ప్రజల్ని సమానత్వం, జాతీయత, ప్రజాస్వామ్యం వంటి నూతన భావాలు తీవ్రంగా ప్రభావితం చేయగల బలమైన శక్తి కలిగి ఉన్నవే!

"Q4 "The Revolution was precipitated by the economic factor and the train which had been laid by philosophy was fired by finance."

"Q" "fiscal causes lay at the root of the revolution"

Ans: ఫ్రెంచి విప్లవం సంభవించేలా ముందుకు తోసిన ప్రధాన అంశం ఆర్థిక విపత్తే.

ఫ్రెంచి ప్రభుత్వానికి క్రెడిట్ లేదు. ట్రెజరీ ఖాళీ అయ్యింది. దాన్ని పన్నుల ద్వారా నింపే అవకాశం లేదు. ఎందుకంటే మినహాయింపులు అనుభవిస్తున్న ప్రాధికార వర్గాలు చెల్లించేందుకు సిద్ధంగా లేవు. మధ్యతరగతివారు, పేదలు ఇప్పటికే తలకి మించిన పన్నుల భారం మోస్తున్నందున వారూ చెల్లించలేరు. ఆర్థిక దివాళాని ఎదుర్కోవాలంటే ప్రభుత్వ వ్యవస్థ లో మార్పు అవసరం. ఈ మార్పు విపత్తు ను తీవ్రతరం చేసింది.

Read అంబేద్కర్ p. 13 & 21

జాతీయ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉంది. లూయీ XIV యుద్ధాలు భారీ రుణాలకి దారి తీశాయి. అతని వారసుడు 15 వ లూయీ అవినీతి, రాజాస్థాన ఆడంబరాల వల్ల రుణాలు మరింత పెరిగాయి. ఆస్థాన నర్తకి గాక తన అభిమానం సంపాదించిన వారందరికీ ధనం, పెన్షన్లు, ఇతర వసతులు ఉచితంగా స్వేచ్ఛగా ఇచ్చేవాడు. ఇవన్నీ క్రమంగా ఫ్రాన్స్ ని ఆర్థిక దివాళా వైపు నడిపాయి.

ఈ పరిస్థితుల్లో 16 వ లూయీ రాజయ్యాడు. ప్రభుత్వం మనగలగాలి అంటే ద్రవ్య వ్యవస్థ లో తీవ్రమైన మార్పులు చాలా అవసరం. ప్రివిలేజ్డ్ వర్గాలు అనుభవిస్తున్న మినహాయింపుల్ని రద్దు చేయడం, కస్టమ్స్ అడ్డంకుల్ని తొలగించడం చాలా అవసరం. టర్గాట్, నెకర్ మంత్రులిద్దరూ ఏరి

తర్వాత వీరు పలు సంస్కరణలు సూచించారు, కాని ప్రాధాన్య
వర్గాలు వారి వారి విశేషహక్కుల్ని వదులుకోవడానికి సిద్ధంగా
లేరు కాబట్టి వీరి సంస్కరణలు ఆచరణలోనికి రాలేదు. ఫ్రాన్స్
ఆర్థిక వ్యవస్థకి చివరి దెబ్బ ఫ్రాన్స్ తిరుగుబాటు చేసిన
అమెరికా వలసలకి మద్దతు ప్రకటించి ఇంగ్లాండు తో యుద్ధానికి
దిగడంతో వచ్చింది. అప్పటికే తీవ్రంగా పబ్లిక్ రుణాలు చేసిన
మరింత పెరిగి చివరికి రాజు ఎస్టేట్ జనరల్ ను సమావేశపర్చ
తప్పలేదు. కాని ఈ అప్పులు విప్లవం రాక లో
సమానం ఎందుకంటే నియంతృత్వం సంపూర్ణాధికారం
తనను తాను తనకి తాను ఓటమిచ్చుకోవడం లా విఫల
మైనందున.

Q. "The flow of ideas which directed France towards the Revolution was composed of two streams — one English and the other American".

Ans: ఫ్రెంచి విప్లవానికి దారితీసిన మేధోపరమైన పూర్వాధారాలు చాలా వరకు ఇంగ్లీషు ప్రేరణ నుంచి వచ్చినవే. జాన్ లాక్ రచనలు, 1688 ఇంగ్లీష్ విప్లవం ఫ్రాన్సులోని పాత వ్యవస్థ ని నిందించడం లో ప్రధానంగా ప్రభావం చూపాయి. ఇంగ్లాండు లోని పార్లమెంటరీ ప్రభుత్వం వాల్టేర్ అప్పటి ఫ్రాన్స్ లో ఉన్న సంపూర్ణాధికారవాదం (absolutism) ప్రతినిధులు మొ|| వారిని తీవ్రంగా విమర్శించడానికి ప్రేరణ ఇచ్చింది. మాంటెస్క్యూ కూడా ఇంగ్లాండు ప్రభుత్వాన్ని పలువిధాలుగా కొనియాడదగినదిగా చెప్పి దానిచే ప్రభావితుడు అయ్యాడు.

రెండవ ప్రభావ ప్రవాహం అమెరికన విప్లవం అందించింది. ఫ్రెంచి సేనలు అమెరికాలో 'స్వేచ్ఛ' కారణం కోసం పోరాడారు. వారక్కడ రూసో సిద్ధాంతం ఆచరణలో పెట్టబడటం చూశారు. అందువల్ల లఫాయెట్ వంటి ఫ్రెంచి సేనానులు రిపబ్లిక్ స్ఫూర్తి, ప్రజాస్వామ్య భావన నింపుకుని ఫ్రాన్స్ లో అడుగు పెట్టారు. ఆచరణ లో ఒక ఉదాహరణ చూసిన నుంచి ఉత్సాహం, ప్రేరణల ఫలితం గా వారు తమని శతాబ్దాల సంకెళ్లలో బంధించిన ప్రాచీన ఫ్రెంచి వ్యవస్థని కూల్చడం లో ముందున్నారు. ప్రభుత్వ ఆశయం "స్వేచ్ఛ" కావాలని వారు ప్రకటించారు.

Q4 "The republic in France in 1792 was the result of two factors – the Prussian invasion and Parisian Jacobinism."

Ans: ఫ్రెంచి ప్రజలు సంప్రదాయంగా రాచరికానికి అలవాటుపడ్డవారు, ఫ్రెంచి విప్లవం ఆరంభంలో రిపబ్లిక్ ఉద్యమం కాదు. విప్లవ లక్ష్యం బోర్బన్ రాచరికం కాదు, అన్ని రూపాల్లో అగుపించే దోపిడీకి కారణమైన ప్రత్యేక హక్కులను అంతమొందించడమే దాని లక్ష్యం. అయితే పరిస్థితులు మొదట రాచరికాన్ని నిందించడానికి తర్వాత దాన్ని అంతం చేయడానికి దారి తీశాయి. యూరోప్ ని విప్లవానికి వ్యతిరేకంగా ప్రేరేపించేందుకు గాను ఎమిగ్రెలు చేసిన కుట్రలు రాజు మీద అనుమానపడేలా చేశాయి. ఎందుకంటే సాధారణంగా వారి ప్రవర్తన రాజు చర్యలవల్లే ప్రేరేపితమయ్యిందని భావించారు. రాజు పారిపోవడానికి ప్రయత్నించడంలో ఈ అనుమానం బలపడింది. అలాగే విదేశీ యుద్ధ బెదిరింపు దీన్ని మరింత బలపరిచింది.

రాజు సహాయం కోసం సరిహద్దుల వెలుపలికి చూస్తున్నాడని విప్లవవాదులు సరిగానే అంచనా వేశారు. డ్యూక్ ఆఫ్ బ్రన్స్‌విక్ మానిఫెస్టో వారి అనుమానాన్ని స్థిరపరిచింది, అది రాజుని విప్లవ శత్రువుగా నిర్ధారించింది. దాంతో తీవ్ర తిరుగుబాటు చెలరేగింది. ట్యూలరీస్ ముట్టడించబడింది. రాజు నిర్బంధించబడ్డాడు.

యుద్ధం, మొదట్లో జరిగిన ఓటమి పరిస్థితుల్ని మరింత దిగజార్చాయి. విప్లవానికి తలెత్తిన భయంకర

విప్లవాన్ని ప్రజలు గుర్తించారు. విదేశీ మంత్రిని మూలకారకుడైన రాజుని పదవీచ్యుతుణ్ణి చేయాలని సైనాధిపతి వర్గ్నియాడ్ జాకోబిన్లు తెలిపారు. వీరి ఒత్తిడి కారణం గానే కొత్తగా ఎన్నికైన కన్వెన్షన్ రాచరికాన్ని రద్దు చేసి రిపబ్లిక్ స్థాపించింది. విదేశీ యుద్ధం అందుకే ఫ్రాన్సులో రాచరికం కూలిపోవడానికి తక్షణ కారణం అని చెప్పవచ్చు. అందుకే

“ 1792 ఫ్రాన్సు లోని రిపబ్లిక్ రెండు కారణాల ఫలితం — ప్రష్యన్ ఆక్రమణ యత్నం, పారిస్ జాకోబినిజం.”

16 వ లూయీ బలహీనతలు ~~అతని~~ ~~తెలివితక్కువలు~~ విధానాలు కూడా రాచరికం ~~అంతం~~ కావడానికి దోహదం చేశాయి.

(Q) "The French Revolution attacked privileges and not property."

Ans: ఫ్రెంచి సమాజపు మౌలికాధారం ప్రత్యేకాధికారం (privilege)గా ఫ్రెంచి విప్లవ కాలం లో ఉండేది. ఫ్రెంచి ప్రజాజీవనం లో అత్యధిక మంది అసంతృప్తికి అది మూలకారణం. అందువల్ల జాతీయ అసెంబ్లీ వాటిని 1789 లోనే ఆగస్టులోనే అంతం చేయ నిశ్చయించినప్పుడు ఆశ్చర్యం అనిపించదు. (×) 4 రోజు జాతీయ అసెంబ్లీ పెట్టడం, ఫ్యూడల్ జ్యూరిస్ డిక్షన్, మానోరియల (manorial rents) అద్దెలు, tithes, game laws, ప్రభుత్వ ఆఫీసుల అమ్మకం, అసమాన పన్నుల వ్యవస్థ, మున్సిపల్-ప్రావిన్షియల్ హక్కులు ఇలా వీటన్నిటినీ రద్దు చేస్తూ దాదాపు 30 కి పైగా డిక్రీలు చేసింది.

ఈ ఆగస్టు డిక్రీలు tithe ని పూర్తిగా రద్దు చేయడం వాస్తవమే అయినా అవి ఫ్యూడల్ హక్కుల్ని పూర్తిగా రద్దు చేయలేదు! పరిహారం చెల్లించాల్సిన అవసరం లేకుండా రద్దు చేయగల ఫ్యూడల్ హక్కులకి - ధనరూపం లో పరిహారం చెల్లించాల్సి వచ్చే ఫ్యూడల్ హక్కులకి మధ్య భేదా గుర్తించడం జరిగింది. మొదటి రకానికి చెందినవిగా వేట, చేపల వేట హక్కులు మొ॥వి. రెండవ రకానికి చెందినవిగా వాస్తవ హక్కులైన land rents ని చెప్పవచ్చు!

అసెంబ్లీ ప్రైవేటు ఆస్తి పవిత్రత ని బాగా విశ్వసించడమే ఇందుకు కారణం. ఈ విషయం మానవ హక్కుల ప్రకటన లో విదితమౌతుంది -

"ప్రైవేటు ఆస్తి పవిత్రమైన, ఉల్లంఘించలేని హక్కు

చట్టపరంగా ఏర్పర్చబడ్డ ప్రజా అవసరం తప్పనిసరిగా దాన్ని డిమాండు చేస్తే తప్పించి అదీనూ ముందస్తుగా తగినంత పరిహారం చెల్లించి అప్పుడు మాత్రమే దాన్ని ఒకరి నుంచి తీసుకోవడానికి వీలవుతుంది."

అయితే 1793 జూలై లో జాతీయ కన్వెన్షన్ యజమానులకి ఏ విధమైన నష్టపరిహారం చెల్లించకుండానే అన్ని ఫ్యూడల్ హక్కుల్ని పూర్తిగా రద్దు చేసేందుకు గాను ఓటు వేసింది.

ఈ విధంగా మొదట్లో దాడికి గురి స్వాధికారాలే అయినా తర్వాత ప్రైవేటు ఆస్తి కూడా దాడికి గురయ్యింది.

(+) ఇలాంటి విప్లవ కాలంలో ఎందరో భూస్వాములు హత్య కావింపబడ్డారు.. పెద్ద ఎత్తున విధ్వంసం జరిగింది. లఫాయెట్ బంధువు ఒకరు వేలాడుతున్న చర్చిలు రైతుల బాధల తీరని వారు ఉన్నత వర్గాల ఆస్తులపై దాడి చేశారంటే దానికి కారణం నిరంకుశ వ్యవస్థలోని అన్యాయాలు, అవమానాలు, స్వాధికారాలు మాత్రమేనని, కానీ మొత్తంగా ఆ అసమానతల్ని తొలగించటం ~~ఆస్తుల ఆక్రమణ~~ ఉద్దేశించబడలేదు.

August Days గురించి రాయాలి!

అంబేద్కర్ p. 37

Q. "Corporate State" was Mussolini's answer to the socio-political problems of his country. Elucidate.

Ans: ౨౦ వ శతాబ్ది లోని దశకాలలో ఐరోపాలో తలెత్తిన సంక్షోభ స్థితి వర్గ పోరాటం. నాటి ఇటలీ ముస్సోలిని కూడా తీవ్ర నిరుద్యోగుల సమస్యలో కార్మిక సంఘాల సమ్మెలు లాకౌట్లు & ప్రత్యక్షమైనవి. ఇటలీ లో కార్మిక వర్గాలు, పెట్టుబడిదారుల మధ్య వర్గ పోరు వంటి తలెత్తిన వ్యవస్థలు పరిష్కరించడానికి ప్రత్యేకంగా కనిపించిన ఫాసిజం నేత ముస్సోలిని సిండికేట్ వ్యవస్థలలో యజమానులు, కార్మికులు సమాన భాగస్వాములు చేసి నూతన రాజకీయ - ఆర్థిక సిద్ధాంతం ద్వారా "కార్పొరేట్ రాజ్యం" అనబడు ఒక కొత్తదానిని నిర్మించాడు.

1926 చట్టం

దీని ద్వారా ఫాసిస్టేతర ట్రేడ్ యూనియన్లను రద్దు చేశాడు. సమ్మెలు, లాకౌట్లు నిషేధించాడు. ఇంకా 13 సిండికేట్లు ని చట్టబద్ధంగా గుర్తించాడు.

కార్పొరేట్ రాజ్య వ్యవస్థ రెండు దశల్లో వృద్ధి చెందింది.

1) 1926-30 సిండికేట్ల దశ
2) 1930 తర్వాత కార్పొరేషన్ల దశ

సిండికేట్లు

- ఆర్థికపరంగా ఒకే విధమైన ఆసక్తులు కల వ్యక్తులు వ్యక్తిగతంగా ఏర్పాటు చేసే యూనియన్లే సిండికేట్లు.
- ఒకే రకం పరిశ్రమలోని యాజమాన్యాలందరూ కలిసి ఆయా సిండికేట్లు గా ఏర్పడతారు.

  ఉదా: వస్త్ర యాజమానుల సిండికేటు

  ఉక్కు " "

ఒకే రకం పరిశ్రమకు చెందిన కార్మికులు తమ తమ సిండికేట్లు ఏర్పరుచుకుంటారు.

- యాజమానుల, కార్మికుల సిండికేట్లు ఎప్పుడూ వేరువేరుగానే ఉంటాయి గాని యాజ, కార్మి కలిసి ఏర్పడే సిండికేటు ఉండదు.
- ఈ సిండికేట్లు చట్టపరమైన గుర్తింపు పొందాల్సి ఉంటుంది.
- సిండికేటు లోని సభ్యుల ఆర్థిక ప్రయోజనాల, సాంఘిక హక్కుల్ని ~~అధికారులతో~~ చేయడం, వారు మూలత కైలకు విద్యా ఉపయోగాల్ని మరియు తమ నిర్వహించేట్లు చూడడం వాటి ముఖ్యోద్దేశం.
- సిండికేట్ల మీద ప్రభుత్వ నియంత్రణ బాగా ఉండేది, కావాలంటే ప్రభుత్వం వాటి గుర్తింపును రద్దు చేయవచ్చు.
- లేబర్ కోర్టులలో ఈ వివాదాలలో తమ సభ్యుల ప్రయోజనాలను కాపాడడం సిండికేట్ల విధి. తమ పరిధిలో ఇవి సామూహిక ఒప్పంద చట్టాలను చేయడం వాటి బాధ్యత! ఇవి సాధారణంగా పనిగంటలు, వేతనాలు, సంవత్సరంలో జీతంతో కూడిన సెలవులు, క్రమశిక్షణా నిబంధనలు, అప్రెంటిస్ ట్రైనింగ్ మెంటల్ మొ॥ వాటికి చెందినవి.

ఈ సిండికేట్లలో 6 యజమానులకి 6 కార్మికులకి
సమాన ప్రాతినిధ్యం ఉంది. శ్రామిక తగాదాలు పరిష్కరించుటకు
ఈ 13 సిండికేట్లు కాకుండా ఇటలీలో ప్రత్యేక ట్రిబ్యునల్స్
ఏర్పాటు చేయబడ్డాయి.

1927 శ్రామిక శాసనము (Charter of Labour)

ఈ చార్టర్ ప్రైవేటు వ్యాపారాలను వ్యక్తిత్వానికి
సాధనంగా ప్రైవేటు ఆస్తికి రక్షణ కల్పించబడింది. అయితే
యజమానులు లేదా కార్మికులు వారానికి 6 రో. మించి
రోజుకి 8 గం. మించి పని చేయరాదు. కార్మికులు
అనారోగ్యం లో ~~నిరుద్యోగం~~ మెటర్నిటీ లో పనిచేయకుండా వారికి
రక్షణ లభించారు. వీరి అనారోగ్య, ప్రమాదాలు, వృద్ధాప్యం,
మొ|| యజమానులు లేదా సమానంగా చెల్లించాలి.
ఉద్యోగ భద్రత కల్పించబడింది.

1928 ఎలక్టోరల్ చట్టం

ఇది 13 సిండికేట్లను రాజకీయ మార్పులు కల్పించింది.
సిండికేట్లు పార్లమెంటు సభ్యులుగా కొందర్ని నామినేట్ చేస్తాయి.
ఈ జాబితాని అవసరమైతే ఫాసిస్ట్ గ్రాండ్ కౌన్సిల్ సవరించి
సాధారణ ఎన్నికల్లో ప్రజల ముందుంచబడింది. ఇది పద్ధతికి
ఎన్నిక కాదు. ప్రజలు కేవలం అవును అని కాదు అని
చెప్పే అధికారం ఉంటుంది మాత్రమే! ఈ విధంగా
ముస్సోలిని పాలన ఫాసిజం గా పిలువబడే ఆధునిక ప్రజాస్వామ్య
వ్యవస్థ కి బదులుగా నియంతృత్వ పాలన స్థాపించారు

గల వారికి రాజకీయ వ్యవస్థ ~~ఆధారంగా~~ ఏర్పడిన
ఇది భౌతిక శాస్త్రం మీద గాక వృత్తిపర
శాస్త్రం మీద ఆధారపడింది.

1930 లో కేవలం 13 సిండికేట్లు సమాఖ్యలు
గా చేయబడి కార్పొరేషన్లుగా గుర్తించబడి "ఫాసిస్టు
కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీ" క్రింద నమోదు
చేయబడినాయి.

కార్పొరేషన్లు

రెండవది ఉద్యోగుల, యజమానుల ప్రతినిధులతో కూడిన
వృత్తుల ప్రాతిపదికగా ఏర్పడిన ఈ కార్పొరేషన్లు
ఉన్నత ప్రాతినిధ్యం గల ఈ సమాఖ్యలుగా
ఏర్పాటు చేయబడింది. ఈ రకమైన
సమాఖ్యలకు అవకాశం కల్పించబడింది.
పరిశ్రమలకు సంబంధించిన యజమానుల ప్రతినిధులు,
కార్మిక ప్రతినిధులు సమాన సంఖ్యలో ఒక్కొక్క కార్పొరేషన్ లో
సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు ముగ్గురు సాంకేతిక
నిపుణులు, ఫాసిస్టు పార్టీ సభ్యులుగా ఉంటారు. ఒక్కొక్క
కార్పొరేషన్ గవర్నమెంట్ చే నియమించబడిన అధ్యక్షుని
అధ్యక్షతన పని చేస్తుంది. 1934 నాటికి
ఆర్థిక రంగాలను కలుపుతూ 22 కార్పొరేషన్లు
ఏర్పడినాయి.

ప్రైవేటు యాజమాన్యాలు కేవలం లాభాల కోసం మాత్రమే కాకుండా రోగుల సంక్షేమం కూడా దృష్టి పెట్టినట్లు కనిపించే కార్పొరేట్ సంస్కృతి.

యాజమాన్యాలు, రోగులకు మధ్య వారధి పెద్ద పెద్ద బోర్డులు కూడా ఏర్పాటు చేస్తారు. రోగుల

- రోగుల అభిప్రాయాలు ప్రతిబింబించడం
- రోగుల పని పరిష్కరించి
- ఎంక్వయిరీ బూత్‌లు ప్రత్యేకించడం
- విద్యార్థి శిక్షణ
- పత్రికలకు సంబంధించిన సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం

ఈ కార్పొరేట్లు చేస్తాయి.

ఈ కార్పొరేట్లపై "నేషనల్ కౌన్సిల్ ఆఫ్ కార్పొరేషన్స్" ఉంటుంది. ఇది ఇటీవల "గ్రాండ్ ఎకనామిక్ కౌన్సిల్" గా మారింది. అన్ని ప్రైవేట్ వైద్య విధానాలు పరిశీలన, వైద్య రంగాలకు చెందిన వేరు వేరు శాఖల మధ్య అవలంబించిన విధానాలు పరిశీలించడం దీని విధి. ఆ, సంస్థల పై విధి & సలహాలిస్తుంది.

ప్రాంతీయ కార్పొరేషన్ల సమస్యలపై కూడా గ్రాండ్ కౌన్సిల్ ను సంప్రదించవలసి ఉంటుంది.

ఈ కార్పొరేషన్లు దేశ ఆర్థిక రంగం యొక్క అభి-
వృద్ధికి నిరంతరం స్ఫూర్తినివ్వడం ఎంతో అవసరం!

ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ ఫైనాన్స్
ఆర్థిక కార్పొరేషన్లను దెబ్బతీస్తుంది. ఇలాంటి ఆధారంగా
ప్రాంతీయ ఏ సిద్ధాంతానికి విలువ ఉండదు.

ఈ విధంగా ముస్సోలినీ ఆలోచనలు-నిర్ణయాలు
ప్రజా విప్లవాలను అణచివేసి ఆర్థిక సమానవాదాల
సామాజిక ఆర్థిక వర్గాలను తన కార్పొరేట్ రాజ్యం ద్వారా
భాగస్వాములను చేశాడు.. ఇలాంటి సంస్థల ఏర్పాటు ద్వారా
ప్రజల చేశాడు.

ముస్సోలినీ పాలన లోని దశలంలో ప్రజల
గవర్నమెంట్ ఉంది. పరిశ్రమల రంగం ప్రోత్సహించింది.
1930 నాటికి ఇనుము స్టీలు ఉత్పత్తి రెట్టింపయ్యింది, కృత్రిమ
సిల్క్ ఉత్పత్తి పదిరెట్లయ్యింది. 1937 నాటికి విద్యుచ్ఛక్తి
ఉత్పత్తి రెట్టింపయ్యింది.

రహదారి నిర్మాణాలు/రైల్వేలు కొత్త ప్రణాళికలు, ప్రజా
పనుల ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించడం, విద్యా రంగం పెంచడం కూడా
జరిగాయి.

ముస్సోలినీ ఈ విధంగా కార్పొరేట్ రాజ్యం
ద్వారా ఇటలీ సామాజిక-రాజకీయ సమస్యల పరిష్కారానికి
ఆర్థికాభివృద్ధి ని సాధించాడని చెప్పవచ్చు!

Q: Political changes in East Europe (1989-92)

Ans:

1968లో "ప్రేగ్ స్ప్రింగ్" ఉద్యమ మరియు ప్రభుత్వాలు 1970 దశకంలో మార్పు లేకుండా అణచివేశాయి. స్వేచ్ఛా భావనలు, జాతీయవాద భావాలు 1980 దశకంలో చివరలో నాటకీయంగా ఒక్కసారిగా ప్రజలు వ్యక్తపరిచారు.

దారి చూపిన పోలాండ్:

పోలాండ్లో తీవ్రమైన సామ్యవాదంలో "సాలిడారిటీ" ఉద్యమం తీవ్రమయింది. వృద్ధాప్యంలో ఉన్న బ్రెజ్నేవ్ తర్వాత క్రెమ్లిన్ లో నాయకులు మారుతూ ఉండడంతో శక్తి కోల్పోయింది. కాగా ఆఫ్ఘనిస్తాన్లో ముజాహిదీన్ల చేతిలో ఎదురుదెబ్బలు తిన్న సోవియట్ ఆర్మీ దెబ్బతినడంతో అటువంటి అవకాశాన్ని అధికారాన్ని కోల్పోయింది. పైగా ఆఫ్ఘనిస్తాన్లో సైన్యాన్ని కేంద్రీకరించడంవల్ల పోలెండ్లో సైన్యాన్ని ప్రభావవంతంగా మోహరించలేకపోయింది. అయితే పోలెండ్ నాయకుడైన "జారుజెల్స్కీ" సాలిడారిటీని నిషేధించి, వేలాదిమంది కార్యకర్తలను అరెస్టు చేయడంతో, ప్రజలు హింసాత్మక ఘోర చర్యలను ప్రతిఘటించసాగారు. 1983లో మార్షల్ లాను ఎత్తివేసి, సాలిడారిటీ నాయకులను విడుదల చేశారు.

పోలెండ్లో ఆర్థిక సమస్యలు జటిలమవుతున్నప్పటికీ, జారుజెల్స్కీ 1988లో చేపట్టిన సంస్కరణలవల్ల, వేలాది ప్రజలు సమ్మెలు చేశారు. సబ్సిడీలకు కోత పడింది. ఆహారధాన్యాల ధరలు పెరిగాయి. నిషేధంలో ఉన్నప్పటికీ సాలిడారిటీ ఉద్యమంలో దేశం అంతటా వేగంగా ప్రజలు

నిర్వహించబడ్డాయి. ~~ఆర్థిక సంక్షోభం నుండి~~ అయితే ప్రస్తుత
మార్పులో ఒక గొప్ప చిన్న కమ్యూనిస్ట్ దేశాల అంతరంగిక
సమస్యలపట్ల మెరుగైన ఉండటంలో జారుజెల్స్కీ
అసాధారణంగా ప్రయత్నించాడు. ఆర్థిక సంక్షోభం నుండి
బయటపడటానికి ప్రతిపక్ష సహకారం తప్పనిసరి
సాలిడారిటీతో చర్చలు జరిపాడు. ఫలితంగా 1989లో
పోలెండ్ రాజ్యాంగం సవరణలతో మార్చబడింది. దీనిలో
రాజ్యాంగంలో దిగువ సభ, సెనేట్ ఎగువ సభలుగా.
రెండు సభలు కలిసి ~~[illegible]~~ ప్రెసిడెంట్ ఎన్నికను చేస్తాయి.
సాలిడారిటీ రాజకీయ పార్టీగా గుర్తించబడింది.

1989లో జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టులకు రిజర్వు చేసిన
స్థానాలు మినహా మిగిలిన స్థానాలు అన్నింటిని సాలిడారిటీ
గెలుచుకుంది. అయితే జనరల్ జారుజెల్స్కీ ప్రెసిడెంట్
కావడంవల్ల, ప్రభుత్వంలో కమ్యూనిస్టులకు
ఆధిక్యంగా ఉండటంలో కమ్యూనిస్టేతర వ్యక్తిని ప్రధాన మంత్రిగా
చేశారు.

1990లో 1989 రాజ్యాంగ మార్పుతో కమ్యూనిస్టుల
చట్టసభ సీట్లలో రిజర్వేషన్లను తొలగించారు.
ఈ సారి జరిగిన ఎన్నికల్లో సామ్యవాదం తప్పుకోవలసి రావడంతో
జారుజెల్స్కీ అధికారం నుంచి తప్పుకోక తప్పలేదు. చివరిగా
పోలెండ్‌కు ఎన్నికైన లెచ్ వలేసా అధ్యక్షుడైనాడు.

<u>హంగేరి</u>:

హంగేరిలో ~~...~~ మాస్కో అనుకూల్యులలో పాలన
సాగించిన జానోస్ కాదర్, 1986లో ఈ కమ్యూనిస్టు పార్టీలో

సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. ఆ దశలో దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నది. కదర్ దీని నుంచి దేశాన్ని గట్టెక్కించలేకపోయాడు. దేశంలోని పరిస్థితులు యు.ఎస్.ఎస్.ఆర్.చే రుద్దబడిన కాలం చెల్లిన మార్క్సు సామగ్రిలో నడుస్తున్నాయి. కమ్యూనిస్టు పార్టీలో ఒక వర్గం కదర్ ను పదవినుండి తొలగించి కారోలీ గ్రోజ్ ను ఆ పదవిని చేపట్టవలసినదిగా కోరగా, ఇతరులు అంగీకరించలేదు. అయితే యంగ్ వర్గం స్టాలిన్ పద్ధతి (గట్టి నియంత్రణ)ని అనుసరించవలసినదని కోరుకున్నది. గోర్బచెవ్, స్టాలిన్ వంటి వారు కాదు కదా!

1988లో హంగరీ కమ్యూనిస్టు పార్టీలో ఒక కుదుపు వచ్చి పాలిట్‌బ్యూరో నుండి కదర్ తో పాటు అనుచరులు స్థానం కోల్పోయారు. ప్రగతి భావాలు గల నాయకులు ప్రముఖ స్థానం పొందారు. అదే సమయంలో దేశంలో రెండు పెద్ద ప్రతిపక్ష పార్టీలు వచ్చాయి. వాటిలో డెమొక్రాటిక్ ఫోరమ్ ఒకటి. ప్రగతి భావాలు గల కమ్యూనిస్టులు ప్రతిపక్షాలతో కలిసి స్వేచ్ఛా ఎన్నికలు జరపాలని నిర్ణయించారు. కమ్యూనిస్టు పార్టీ పేరును హంగరీ సోషలిస్టు పార్టీగా మార్చుకొని పోటీ చేసింది కాని, కమ్యూనిస్టులతో విసిగి వేసారిన ప్రజలు డెమొక్రాటిక్ ఫోరమ్ కు పట్టం కట్టారు. దీనితో హంగరీ కమ్యూనిస్టు ఐక్యం ను శాశ్వతంగా వదిలించుకొంది.

జర్మనీ ఏకీకరణం (ఐక్యమైన జర్మనీ): రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పశ్చిమదేశాలు 1944లో ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ (పశ్చిమ జర్మనీ)ని (ప్రజాస్వామ్య దేశంగా) ఏర్పాటు చేశాయి. 1949లో స్టాలిన్ జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ)ని ఏర్పాటు చేశాడు. ఈ విధంగా జర్మనీ రెండుగా పూర్తి భిన్నంగా విభజింపబడింది. అయితే జర్మనీలు మాత్రం ఐక్యతను కోరుతున్నారు. తూర్పు జర్మనీలో కమ్యూనిస్టు పాలన ప్రజా కంటకంగా తయారైంది. నాయకులు అవినీతి పరులై "స్టాసి" (Stassi) అనే గూఢచార పోలీస్ చేత ప్రజలను భయపెట్టేవారు. పశ్చిమ జర్మనీలో పోల్చినట్లుగా తూర్పు జర్మనీ ఆర్థికరంగం వెనుకబడి ఉండేది. ఎంతో హానికర నిర్బంధాలలో ని తూర్పు జర్మనీ ప్రజలు. ఆర్థిక సంస్కరణలు విఫలమయింది. తూర్పు జర్మనీ నుండి తప్పించుకువచ్చిన ప్రజలను పశ్చిమ జర్మనీ స్వాగతించింది.

అయితే 1989లో USSR విచ్ఛిన్నమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడంతో, తన ఆధీన రాజ్యాలను సైనిక సహాయం, పెట్టుబడులను గోర్బచెవ్ ఆపివేశాడు. అలాగే పశ్చిమ జర్మనీ సంపన్నదేశం కావడంతో ఆర్థిక సహాయం పొంది అందరికి ప్రశాంతంగా జర్మనీ ఏకీకరణను అంగీకరించాడు. ఈ వార్త తెలిసిన జర్మన్ ప్రజల ఆనందానికి అవధులు లేవు. వేలాదిమంది జర్మన్లు తూర్పు జర్మనీ నుండి పశ్చిమ జర్మనీకి వలస వచ్చారు. తూర్పు జర్మనీ ప్రొటెస్టెంట్ చర్చి కమ్యూనిస్టు పాలన

అంతానికి పిలుపునిచ్చింది. దేశం అంతటా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. తూర్పు జర్మనీ నాయకుడైన హోనెకర్ ప్రజలను అణచివేయాలని చూసాడు కానీ, పార్టీ అతనిని తొలగించి, అతని స్థానంలో ఉదార భావాలు గల ఎగాన్ క్రెంజ్ అను నాయకుణ్ణి చేసింది. ప్రజలు నవంబర్ 1989 లో బెర్లిన్ గోడ తెరిచారు. స్వేచ్ఛ ఎన్నికలు ప్రకటించారు. పశ్చిమ జర్మనీ నుండి రాజకీయ పార్టీలు తూర్పు జర్మనీ వెళ్లి, ప్రజలను ఏకీకరణ వెంటనే జరగాలని డిమాండ్ చేయాలని చెప్పాయి. జర్మనీ అధికారికంగా 1990 అక్టోబర్ 3 అర్థరాత్రిన ఏకీకరణం అయింది.

చెకొస్లొవేకియా:

15-8-06 అతివాదపు తనాలని ప్రభుత్వాలు ఎంత కఠినమైన అణచివేత చర్యలకు పాల్పడినప్పటికి, 1970 దశకం అంతా చెకొస్లొవేకియా ప్రజల అసంతృప్తిం సడలలేదు. 1980 దశకంలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు చెక్ ను USSR పెరెస్త్రొయికా దారుణ పరిణామాలకు దారితీసింది. దేశం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయింది. 1969 నుండి అధికారంలో కొనసాగుతున్న "గుస్తావ్ హుసాక్" ఆర్థిక సమస్యలను పరిష్కరించలేక 1987 లో రాజీనామా చేశాడు. అతని తర్వాత ప్రెసిడెంట్ అయిన "మైలోస్ జేక్" సమర్థుడు కాడు. ప్రముఖ నాటక రచయిత "వక్లావ్ హావెల్" చెక్ ప్రజలలో 1968 నాటి స్ఫూర్తి నింపాడు. అతడు "చెక్ చార్టర్ 77" అనే పార్టీని స్థాపించాడు. అది వెల్వెట్ విప్లవానికి దారితీసి అన్ని ప్రజల మద్దతును పొందగల్గింది. 1989 లో వరుస

సమ్మెలు చేయబడ్డాయి. ఈ సారి చెక్ కమ్యూనిస్టు ప్రభుత్వానికి మాస్కో మద్దతు లేకపోవడంతో అది తప్పుకొంది. జేక్స్ రాజీనామా చేయగా, హావెల్ ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ అయ్యాడు (1989 డిసెంబర్).

<u>రుమేనియా</u>:

1965 నుంచి రుమేనియాను, ~~పాలించిన~~ నికోలె చౌసెస్కూ సెక్యూరిటేట్ (Securitate) అనే రహస్య పోలీస్ వ్యవస్థ సాయంతో క్రూర నియంతగా పాలించాడు. ~~1989లో~~ రుమేనియా ప్రభుత్వం మార్పు పవనాలను ఎదుర్కొనగలదని 1989లో భావించాడు. అయితే ప్రజాగ్రహం ఒక్కసారిగా పెల్లుబికింది. 1989 డిసెంబర్‌లో టిమిసోరా అనే చోట ఒక మైనారిటీ వారిపై సెక్యూరిటేట్ చేసిన దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రదర్శన జరుగుతుండగా, వారిపై సైనికులు జరిపిన కాల్పులలో అనేకమంది ప్రజలు మరణించారు. దేశం మొత్తం ఈ సంఘటనతో ఉలిక్కిపడి ఉడికిపోయినది. క్రిస్మస్ పండుగనాడు (1989) పెద్ద ప్రజాసమూహం ముందు చౌసెస్కూ దంపతులను ట్రిబ్యునల్ నిర్బంధంగా విచారించి కొద్దిసేపటి విచారణ తర్వాత కాల్చి చంపారు.

రుమేనియాలో ప్రజాస్వామ్యం వచ్చిందికాని పోలెండ్ సాలిడారిటీ వంటి ఒక సంస్థ గానీ ట్రేడ్ యూనియన్ గానీ ఆర్గనైజ్ కాలేకపోయారు. వారికి ప్రజాస్వామ్యంలో అనుభవం లేదు. కమ్యూనిస్టులు దీనిని అవకాశంగా తీసుకొని నేషనల్ సాల్వేషన్ ఫ్రంట్ పేరుతో మళ్లీ అధికారంలోకి వచ్చారు. కాని చివరికి 1996లో క్రిస్టియన్ డెమొక్రాట్ అయిన ఎమిల్ కాన్‌స్టాంటినెస్కూ ఎన్నికల్లో నెగ్గి మొట్టమొదటి కమ్యూనిస్టేతర సంస్కరణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

బల్గేరియా:

బల్గేరియాను 1954 నుంచి పాలిస్తూవచ్చిన స్టాలినవాది టోడర్ జివకోవ్, 1980 దశకంలో ఆ దేశ ఆర్థికవ్యవస్థ బలహీనపడినా ఎటువంటి సంస్కరణలు చేపట్టలేదు. ఈ శకంలో గోర్బచెవ్ సంస్కరణలు బాగా పెడచెవిని పెట్టాడు. పొరుగున ఉన్న దేశాల్లో జరుగుతున్న నాయకులకు జరిగిన పరాభవాలు తమకు జరుగుతాయేమోనని భయంతో పొలిట్‌బ్యూరో ఆఫ్ బల్గేరియన్ కమ్యూనిస్టు పార్టీ జివకోవ్ ను తొలగించింది, పార్టీ పేరును బల్గేరియన్ సోషలిస్టు పార్టీగా మార్చారు.

అల్బేనియా: 1945 నుండి అల్బేనియా కమ్యూనిస్టు రిపబ్లిక్. USSR తో ప్రమేయం ఏమీ లేకుండాను దేశంలో కమ్యూనిస్టు నాయకులు అనుకూలంగా ఎన్నికలను నిర్వహించారు. కాని 40 సంవత్సరాలపాటు ఎన్వర్ హోక్ష (HOXHA) నాయకత్వంలో సంబంధాలు లేకుండా దేశం బాగా వెనుకబడింది. అతని తరువాత అధికారానికి వచ్చిన రమీజ్ ఆలియా తను ప్రజాస్వామ్య అయినా ఆయన విధానాల్లో ప్రజలకు ప్రభావం లేదు 1991లో వేలాది మంది యువ అల్బేనియన్లు దేశం నుంచి పారిపోయి ఇటలీలో ప్రవేశించారు. దేశంలో కమ్యూనిస్టు పాలన అంతర్జాతీయంగా విమర్శలు లేనప్పుడు 1992లో స్వేచ్ఛా ఎన్నికలను మొట్టమొదటిసారిగా నిర్వహించారు. సాలి బెరిషా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన మొదటి కమ్యూనిస్టేతర నాయకుడయ్యాడు.

రుమేనియా:

Arab World - Egypt

→ ఈజిప్టు రెవెన్యూ, ఖర్చులపై ద్వంద్వ నియంత్రణ < బ్రి / ఫ్రెంచ్

1879 ఖేదివ్ ఇస్మాయిల్ తిరుగుబాటు బ్రి,ఫ్రెం మీద...

బ్రి,ఫ్రా సుల్తాన్ అబ్దుల్ హమీద్ II తో మాట్లాడి..

ఇస్మాయిల్ తీసేసి ఆ. కొడుకు తౌఫిక్

→ ద్వ.ని. పునరుద్ధరించారు.. కానీ

ఆర్మీ లో హరీఫ్ పాషా } కలిసి అల్ వతన్
ప్రభుత్వం లో అరబి పాషా } అనే జాతీయ పార్టీ ఏర్పాటు

యూరోపి నియంత్రణ పై తి.బా.

→ కానీ హరీఫ్, అరబి ల మధ్య సఖ్యత దెబ్బతిని

... దాన్ని బ్రి,ఫ్రా తమకు అనుకూలంగా మార్చుకోవడం..

వైకల్యం లో అరించడం.. యూరో in ఈజి కి ప్రాణాంతకంగా..

→ పరిస్థితి చక్కదిద్దేందుకు లోలుత బ్రి కృషి కాని

చివరికి బ్రిటన్ అరాబి ని ఓడించింది.. బ్రి ఈజి ఆక్రమణ

నిరవధికంగా కొనసాగాలని..

→ బ్రి సమస్యలు 1) ఈజి లో దాని ప్రత్యేక స్థితి కి ఏదో ఒక గుర్తింపు సంపాదించడం

2) ఈజి అధికారిక పాలనాధిపతి అయిన ఖేదివ్ ప్రభుత్వం తో తన సంబంధాన్ని నిర్వచించడం.

→ బ్రి ఈజి ఆక్రమణ కాలమంతా ఖేదివ్ ప్రభుత్వం కొనసాగింది

అయితే ఈజి మంత్రులందరూ వారి బ్రిటిష్ సలహాదారులకే ఎక్కువ శక్తి ఉంటుంది!

→ తౌఫిక్ మరణం .. ఆది కొడుకు అబ్బాస్ హిల్మీ II

లో కొత్త శకం ఆరి ఆక..

→ ముస్తఫా కమాల్ తన పత్రిక 'అల్-లివా' ద్వారా ఈజి దేశభక్తి ↑

.. సూడాన్ పునరాక్రమణ పిలుపు ఈజి దేశభక్తి ↑ కాని సూడాన్ ని కెలిబూంక

సూడాన్ పాలనా బాధ్యతల్లో బ్రి, ఈజి పంచుకున్నా సూడాన్ ఆక్షే possession

అయిపోవడం ఈజి బాధ ని ↑.

→ ముస్తఫా 'అరాబీ సంఘటన' లో అఖిల ఇస్లాం పిలుపివ్వడం బ్రి, మితవాదు

నచ్చలేదు. + వాళ్ళే ఆక్షే అనుమానం మారడం మొదలు పెట్టడం లో

కొత్త జాతీయులు రాజకీ పార్టీ ↑ కాని ఇవి చాలా బలహీనమైనవి.

→ 1913 లో ఆర్గానిక్ లా కొత్త మరింత శక్తి మంతమైన

శాసన సభ సృష్టించింది.. యుద్ధానంతర కాలంలో జాతీ నాయక

మంచి పట్టుగా శిబిరం లో..

→ 1914 బ్రి ఈజి ని తన ప్రొటెక్టరేట్ గా.. ఈజి అవమానం..

WW I కాలంలో పెద్ద విదేశీ ఈజి గడ్డపై ఉండడం.. ఈజి లో

జాతీ ↑

→ WW I తర్వాత ఈజి లో మార్షల్ లా విధిం.. జగ్లుల్

Zaghlul అనే జాతీ నేత సంప్రదాయాలు విఫలమయ్యాక

ఇక్కడ లోటిల ప్రొటెక్ట్ రద్దు + మార్ష. లా. వల్ల వెయ్యిటిదే బ్రి లా

ఏ ఒప్పందం పై సంతకం చేసేది లేదని తెగేసి చెప్పాడు.

→ 1922 ఫిబ్రవరి 28 న బ్రి ఏకపక్షంగా ఈజి ప్రొటెక్ట్ రద్దు చేసి

దాన్ని స్వతంత్ర సార్వభౌమ రాజ్యంగా గుర్తించింది! ఐతే బ్రి

రాచ రక్షణాకే, రక్షణ, విదేశీ ప్రయోజ, మైనారిటీల ప్రయోజ, సూడాన్ విష

తనకే అట్టిపెట్టుకుంది! 1923 నూతన రాజ్యాంగం --

జాతీయవాదులు (వఫ్డ్)

ఇప్పుడు రాజకీయాలు రాజు △ రెసిడెన్సీ

మూడు స్తంభాలాట గా

ఫుయద్

→ రాజు Fuad తన స్థానాన్ని అధికారాన్ని రక్షించుకోవడంలో సందర్భాన్ని బట్టి జాతీయవాదులతోనో బ్రి వారితోనో చేతులు కలుపుతాడు. Wafd జాతీయవాదులు సైతం తమ అధికారం పొందేందుకు నిల్పుకోవడానికి బ్రి తోనో రాజు తోనో చేతులు కలప సిద్ధపడ్డారు. ఇక బ్రి ప్రత్యేక ఆసక్తి సామ్రాజ్య / ఇంపీరియల్ ప్రయోజనాలను కాపాడుకోవడమే! 1923 నుంచి WW II వచ్చే వరకూ ఈజి లో రాజకీయాలు ఈ మూడు శక్తుల మధ్య జరిగిన దాగుడుమూతల ఆటే!

→ ముస్సోలినీ అబిసీనియాపై దాడి నేపథ్యంలో ఈజి కి దాని సూయజ్ నుంచి కాపాడే బాధ్యతని బ్రిటన్ కి 1936 ఒప్పందం ద్వారా లభించింది.

→ WW II ముగిసేనాటికి ఈజి అస్థిరంగా.. జాతీయవాదులు (1) బ్రి దళాలు ఈజి ఖాళీ చేయాలని (2) సూడాన్ పై బ్రి నియంత్రణ అంతమవ్వాలని కోరారు. రెండో కోర్కెని (2) దాన్ని బ్రి తిరస్కరించింది. ఈజి లోపల & బయటా ఉద్యమం పెరిగింది.

→ 1950 లో ప్రధాని వఫ్ద్ అన్-నహ్హాస్ 1936 ఒప్పందాన్ని Condominium ఒప్పందాన్ని రద్దు చేశాడు. వెను వెంటనే బ్రి వ్యతిరేక ప్రదర్శ.. కెనాల్ జోన్ లో బ్రి సైనిక గెరిల్లా దాడులు బ్రి సైనిక చర్య మొదలైంది..

→ ఈజి సైన్యాధికారుల బృందం RCC రివల్యూషనరీ కమాండ్ కౌన్సిల్ నగ్విబ్ 1952 సెప్టెం లో చివరి సివిలియన్ ప్రధాని నుంచి Naguib అధికారాన్ని హస్తగతం.. 1952 Dec లో 1923 రాజ్యాంగం రద్దు.. లిబరేషన్ ర్యాలీ నేత నాజర్.. 1953 ఈజి రిపబ్లిక్ గా ప్రకటించబడింది

→ Naguib Vs. Nasser
↓
గృహ నిర్బంధంలో

1956 జనవరి కొత్త రాజ్యాంగం ప్రకటించి.. ప్రెసిడెన్షియల్ విధానం..
నాజర్ ప్రెసిడెంట్‌గా ఎన్నికై.. ఆ లో కొత్త బ్రిటన్ తో ఒప్పందం~
రెండో ఆంగ్లో-ఈజి ఒప్పందం.. 1936 ఒప్పందం రద్దు &
కెనాల్ జోన్ నుంచి బ్రి వైదొలగింది..
June 1955 లో చివరి బ్రి దళాలు ఈజి విడిచి వెళ్ళిపోయాయి.

వియత్నాం - సామ్రాజ్యవాద విముక్తి పోరాటం

మొదటి నెపోలియన్ పాలనాకాలం లో ఆగ్నేయాసియా పై ఫ్రెంచ్ అధికార స్థాపన కి ప్రయత్నాలు జరిగాయి. ఇండో చైనాలోని క్రైస్తవులకి హింస నుండి రక్షణ కల్పించాలనే సాకుతో ఫ్రెంచ్ వాళ్ళు వియత్నాం లో దిగి 1860 లో సైగాన్ ఆక్రమించి 1885 నాటి కి మొత్తం వియత్నాం తర్వాత కంబోడియా, లావోస్ లనీ కలిపి తమ వలసలు గా చేశారు. ఈ వి, లా, కంబోడియాలు 'ఫ్రెం. ఇం. చై.' గా వ్యవహారంలోకి వచ్చాయి.

మార్క్సిస్టు పద్ధతి లేని ఆర్థిక దోపిడీ, ఇలాంటి యువకుల్ని బలిపశువులుగా మొదటి ప్రపంచ యుద్ధ రంగాలకి తరలించడం ఇండో-చైనా ప్రజల్లో ఫ్రెంచ్ పాలన పట్ల ద్వేషాన్ని కలిగించింది. 1920 ల నుండి వియత్నాంలో జాతీయవాద భావాలు బలపడినాయి.

హోచిమిన్ (అసలు పేరు ఎన్‌గుయెన్ అయ్ క్వాక్) అనే గొప్ప జాతీయనాయకుడు 1925 లో 'రివల్యూషనరీ లీగ్ ఆఫ్ ద యూత్ ఆఫ్ వియత్నాం' స్థాపించాడు. 1927 లో 'వియత్నాం నేషనలిస్ట్ పార్టీ' ఏర్పడింది. 1930 లో హోచిమిన్

1. వియత్నాం 'కమ్యూనిస్టు పార్టీ' ఏర్పాటు.

వియత్నాం 'కమ్యూనిస్ట్ పార్టీ' నాయకత్వాన ప్రారంభంలో తీవ్ర ఆందోళనలు సాగాయి. 1930, 1931 లో వీరు చేసిన విప్లవ ప్రయత్నం ఫ్రెంచ్ వలస ప్రభుత్వం అణచివేయడం జరిగింది. హోచిమిన్ మాస్కోకు పారిపోయాడు. అక్కడ 1941 వరకు ఉన్నాడు.

ఆపై జైలులో ఉన్న వియత్నాం పోరాటయోధులపై రెండో ప్రపంచ యుద్ధ ప్రభావం చూపింది. కమ్యూనిస్టులు జాతీయవాదులు కలిసి మొత్తంగా జపాన్ దాడి ఎదుర్కొనడానికి 'వియత్ మిన్' అనే ఐక్య సంఘటన ఏర్పాటు.

1941 లో జపాన్ తన విస్తరణవాదం లో భాగంగా ఇండోచైనా ఆక్రమించింది. ఫ్రెంచ్ ఇండోచైనా ని స్వాధీనం చేసింది. తన ఆధిపత్యం, ఫ్రాన్స్ పై జర్మనీ విజయం ఫ్రెంచ్ ప్రభుత్వం విచీ ప్రభుత్వం ఇండోచైనా లో పాలన నడిపేందుకు అనుమతించింది. వియత్ మిన్ మాత్రం జపాన్ ఫ్రెంచ్ రెంటిని తరిమికొట్టి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని పిలుపునిచ్చింది.

ఇక్కడ వియత్మిన్ జపాన్ తో ప్రత్యక్ష
యుద్ధానికి పూనుకోలేదు. విచిత్రంగా జపాన్
ఫ్రెంచ్ శక్తి కి లొంగని సహాయకారిగా భావన.
WW II లో జపాన్ ఓటమి పై చెందుతుంది అది
జరిగిన వెంటనే, అధికారాన్ని తమ వశం చేసు
కోవాలని నిర్ణయించారు. వీరి ఆశలు ఫలించాయి.
1945 August 15 న జపాన్ తన ఓటమి
అంగీకరించింది, లొంగిపోయింది. వెంటనే వియత్మిన్
దళాలు తమ ఆక్రమణాలు ఉధృతంగా చేపట్టాయి.
ఆగష్టు చివరికి వియత్మిన్ సేనలు రెండు ముఖ్య
రాజధాని నగరాలైన హనోయ్, సైగాన్ ల స్వాధీనమైనాయి.
కొచిన్-చైనా లకి బాధ్యులు అయినారు. టాంకిన్,
అన్నాం, కొచిన్-చైనా ప్రాంతాలను కలిపి "వియత్నాం
రిపబ్లిక్" గా హోచిమిన్ ప్రకటించాడు: ఫ్రెంచ్
వలసల అనాం మాజీ చక్రవర్తి ఐన బావో డై
రిపబ్లిక్ స్వాధీనం ద్వారా సుప్రీం కౌన్సిలర్ పదవి
చేపట్టడం వియత్నమీస్ ఉద్యమానికి మరింత
బలాన్ని చేకూర్చింది.

WW II యుద్ధానంతరం 1945 జూలై
లో జరిగిన పోట్స్‌డాం ఒప్పందం వియత్నాంను

16° అక్షాంశం వద్ద ఉత్తర, దక్షిణాలుగా విభజించారు.
అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్లు అంగీకరించారు.
ఈ విభజన కేవలం జపాన్ యుద్ధ ఖైదీల్ని నిరాయుధుల్ని
చేయడానికే గాని శాశ్వతంగా విభజించడానికి
కాదు. చైనీస్ కమ్యూనిస్టు సేనలు ఉత్తర వియత్నాం
లో బ్రిటిష్ సేనలు దక్షిణ వియత్నాం లో ప్రవేశించారు.
తర్వాత బ్రిటిష్ జనరల్ గ్రేసీ జపాన్ సేనల్ని
నిరాయుధీకరించి ఆ ఆయుధాల్ని తిరిగి ఫ్రెంచి
సైనికులకి ఇచ్చాడు. ఫ్రాన్స్ బ్రిటన్ల నుంచి
ఆయుధాల్ని తిరిగి పొంది వియత్నాం ని తన గుప్పిట్లోకి
తీసుకోవాలని ప్రయత్నించింది. వియత్నాం ప్రజలు
ఈ చర్యని తీవ్రంగా ప్రతిఘటించారు. హైఫాంగ్ లో
ఫ్రెంచి సైన్యాలు ప్రవేశించడానికి ముందే భారీ నిరసన
ప్రదర్శనలు జరిగాయి. సంఘర్షణల్లో వందలు ఫ్రెంచివారు
మరణించారు. 1945 అక్టోబరులో ఫ్రాన్స్, వియత్నామీస్
అధికారుల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.
కాని ఫ్రెంచి అహంకారం ప్రదర్శించడం చేత ఈ
ఒప్పందం సరిగా అమలు కాలేదు. మార్చిలోని
9 ఏండ్ల యుద్ధానికి అందించలేదు (అడిగినా
గాని!).

దశలో వియత్నాం ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చలు జరిపారు. 1946 మార్చిలో వారు పరస్పర ప్రాతిపదికలో కుదిరిన ఫ్రెంచి ప్రభుత్వం ఒప్పందానికి వచ్చింది. ఇండో చైనా ఫ్రెంచి ఫెడరల్ వ్యవస్థలో వియత్నాం ప్రభుత్వాన్ని స్వేచ్ఛాయుత రాజ్యంగా గుర్తించింది. దాని దక్షిణ వియత్నాంలో తన తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఒప్పందాలు ఉన్నా విల్లాతాం ప్రజలు తిరుగుబాటు చేశారు. ఫ్రెంచి సైన్యాలకు వియత్నాం ప్రజలకు మధ్య విమోచన యుద్ధం ప్రారంభమైంది. వియత్నాం హో చి మిన్ నాయకత్వంలో వియత్నాం స్వేచ్ఛ ప్రకటన చేశాడు.

1946 నవంబరులో హైఫాంగ్ ను వదలి పొమ్మని వియత్నాం ను ఫ్రెంచివారు ఆదేశించారు. వియత్నాం దీనిని తిరస్కరించగా ఫ్రెంచివారు జరిపిన బాంబుదాడుల్లో 6 వేల మంది వియత్నాం పౌరులు మరణించారు.

1946 డిసెంబరు 19 న వియత్నాం ఫ్రెంచి వారితో ప్రత్యక్ష యుద్ధం మొదలు పెట్టాడు. వియత్నాం - ఫ్రెంచి సైన్యాల మధ్య పోరాటంలో

పోరు 8 సం॥ జరిగింది. వియత్‌మిన్ ని
సమర్థంగా ఎదుర్కోలేక ఫ్రెంచి సేనలు ఓడిపోయాయి.
చివరకు బావోడాయ్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు.
1949 లో చైనా కమ్యూనిస్టుల విజయానంతరం చైనా
కమ్యూనిస్టు ప్రభుత్వం వియత్‌మిన్ కు సైనిక సహాయం
అందించింది.

కొరియాలో ప్రపంచవ్యాప్త కమ్యూనిస్టు వ్యతిరేక
వైఖరి అవలంబించిన అమెరికా, చైనా ల ప్రాబల్యంగా ఫ్రెంచ్
అనుకూల వైఖరి చూపించింది. అందువల్ల ఫ్రాన్స్
అమెరికా ఆయుధాలు, ఆర్థిక వనరులు భారీగా
సరఫరా చేసింది. ఫ్రెంచివారు వియత్‌మిన్
స్థావరాలపై బాంబుల వర్షం కురిపించారు. అయినా
వి. మి. ని నిర్మూలించలేకపోయారు. చివరకు 1954
1954 మే లో వియత్నాంలో చివరి బలమైన ఫ్రెంచ్ దుర్గమైన
"దియన్ బియన్ ఫు" వద్ద ఫ్రెంచివారిని వియత్‌మిన్
చుట్టుముట్టి 16,000 మంది ఫ్రెంచిసైనికుల్ని
బందీలుగా పట్టుకొంది. దీంతో ఫ్రాన్సు ఇండో-చైనా
నుంచి వైదొలగాలని నిర్ణయించింది.
వియత్నాం స్వాతంత్ర్య పోరాటం ముగిసింది.

ఈ సందర్భంగా జెనీవా ఒప్పందం 1954 జూలై కుదిరింది.

i) లావోస్, కాంబోడియాల్ని స్వతంత్ర, న్యూట్రల్ రాజ్యాలుగా గుర్తించి వాటిలో ఎన్నికలు జరపాలి.

ii) 17° ఉ. అక్షాంశం మధ్యగా వియత్నాం ఉ, ద గా విభజించబడింది. హనోయ్ నుండి ఫ్రెంచ్ సేనలు సైగాన్ నుండి వియత్‌మిన్ సైన్యాలు ఉపసంహరించుకోవాలి.

iii) తాత్కాలికంగా ఉ.వి. లో హోచిమిన్ ప్రభుత్వం ద.వి. లో గోదిన్ డియం ప్రభుత్వాన్ని గుర్తించారు.

iv) 1956 లో (2 సం॥ ల్లో) సాధారణ ఎన్నికలు జరిపి ఐక్య వియత్నాం ప్రభుత్వం ఏర్పడాలి.

ఫలితాలు

i) ఫ్రెంచ్ సామ్రాజ్య వాదానికి వియత్నాం చరమగీతం పాడింది.

ii) వియత్నాం ఉ, ద గా విభజించబడితే ఐక్య వియత్నాం కోసం 2 దశాబ్దాలు పోరాడాల్సి రావడం బాధాకరం

ప్రాముఖ్యత

1) అమెరికా సై, ఆర్థిక బలాలున్నా ఫ్రెంచ్ ఓడటం విశేషం!

2) వెలుపలి ఆసియా .. ఆసియా రాజ్య సంఖ్య, ప్రాధాన్య ↑ ✓

1954 లో ఫ్రాన్స్ వియత్నాం నుంచి నిష్క్రమించడం తో ఆగ్నేయాసియాలో కమ్యూనిజాన్ని అడ్డుకునేందుకు దక్షిణ వియత్నాం ను ఒక అవరోధంగా అమెరికా తలచింది.

జెనీవా ఒప్పందం ప్రకారం ఎన్నికలు జరిగితే హోచిమిన గెలుపు ఖాయమని ~~అమెరికా~~ భావించారు. ~~అందువల్ల~~ ద.వి. నేత డియం ఎన్నికల్ని బహిష్కరించాడు. పైగా ఉ.వి. మాదిరిగా భూ సంస్కరణలు ప్రవేశ పెట్టకపోగా కఠిన పెద్ద బౌద్ధ భిక్షువుల్ని కాథలిక్ డియం ప్రభుత్వం క్రూరంగా అణిచడం, వేధించడం చేయసాగింది. ఈ ప్రభుత్వ దమన కాండ కి వ్యతిరేకంగా ద.వి. లో 'వియత్ కాంగ్' నాయకత్వం గెరిల్లా పోరాటం జరిపింది.

వియత్ కాంగ్ కి వియత్నామ్, చైనా, రష్యాల మద్దతు ద.వి. ప్రభుత్వానికి అమెరికా సంపూర్ణ సహకారం లభించాయి. చివరికది అమెరికా - ఉత్తర వియత్నాం ల మధ్య భీకర పోరు గా కొనసాగి అగ్రరాజ్యం అమెరికా ఓటమి తో ముగిసింది. 1976 లో వియత్నాం సమైక్యమై "వియత్నాం సామ్యవాద రిపబ్లిక్" గా అవతరించింది.

"The new line of regional contrasts lay not between Russia and Europe but between eastern and western Europe"

1929-30 నాటి ప్రపంచ ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లో పెట్టుబడిదారీ దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొని సతమతమవుతుంటే అప్పుడు సోషలిస్టు రష్యా తన ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానాల ద్వారా చక్కని ప్రగతి సాధిస్తు ప్రపంచాన్ని ఆకర్షించింది. అప్పుడు పరిస్థితుల్లో ప్రాంతీయ వైరుధ్యాలు రాజకీయంగా (సోషలిస్టు రష్యా - ప్రజాస్వామ్య లేదా ఫాసిస్టు యూరోప్) ఆర్థికంగా (సామ్యవాద రష్యా - పెట్టుబడిదారీ యూరోప్) రష్యా మరియు యూరోప్‌ల మధ్య ఉండేవి. కాని రెండవ ప్రపంచయుద్ధానంతరం ఈ వైరుధ్యాలు రష్యా-యూరోప్‌ల మధ్యగాక తూర్పు - పశ్చిమ యూరోప్‌ల మధ్య చోటుచేసుకున్నాయి.

1948 ప్రారంభంలో జర్మనీలోని మూడు పశ్చిమ జోన్లని విలీనం చేసి ఒకే ఆర్థిక యూనిట్‌గా చేశారు. మార్షల్ సాయం వల్ల ఈ భూభాగం బాగా అభివృద్ధి సాధించింది. ఇదే రష్యన్ జోన్ మాత్రం తూర్పున పేదరికంలో మగ్గుతుంది. పశ్చిమ జెర్మనీ పురోభివృద్ధి చెంది ఉండడం రష్యన్ తూర్పు జెర్మనీ పేదరికంలో మగ్గుతుండ రెండింటికీ స్పష్టమైన తేడా ఉండడం కూడా రష్యన్లకు ఇబ్బందికరంగా మారింది.

పశ్చిమ జర్మనీలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంటే తూర్పు జర్మనీలో ప్రజాభిమానం గల మిలిటెంట్ నాయకులెందరో డెమొక్రాట్లు అయిన నాయకులు కమ్యూనిస్టు నియంతల చేత నిర్దాక్షిణ్యంగా చంపివేయబడ్డారు. కమ్యూనిస్టు నియంతృత్వంలో తూర్పు జర్మనీ ప్రజలు రాజకీయ స్వేచ్ఛ కి నోచుకోలేకపోయారు.

పశ్చిమ జర్మనీ దేశాల్లో ఆర్థికంగా కూడా స్వేచ్ఛా వాతావరణం వెలసి ఉంది. కానీ తూర్పు జర్మనీ దేశాలు ఆర్థికంగా కూడా చాలా కష్టాలు ఎదుర్కొన్నాయి. దీనికి ఈ యు.ఎస్.ఆర్. తన వత్తిడిలో అధిక భాగాన్ని కమ్యూనిస్టు బ్లాక్ ఖర్చు చేయాలి.

vol. 4 page : 97

"The decolonization led to the break-up of Empires."

